వాసిలి
గత వారం ఇక్కడ అక్కడ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 87, పేజీలు : 12 వెల : 6.50

**బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు**

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్**

5లో

# గ్రామీణులకు మరింత ఉపాధి



ప్రతిష్టాత్మక స్కోచ్ సంస్థ గోల్డు అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

## ఈ యేడాది ఉపాధి హామీ కింద అత్యధికంగా పని దినాలు

## ఆ పథకానికి రూ. 8,800 కోట్ల వ్యయం

## మహిళా స్వయంశక్తి సంఘాల ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** సుస్థిర ఆర్థిక ప్రగతిలక్ష్యంగా గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు.ఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాదికి 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 215.17లక్షల పని దినాలు కల్పించామన్నారు. పనిదినాల రూపంలో రూ.5280 కోట్లు ఉపాధి హామీ కింద ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆర్థిక సంవత్సరంలో రూ.8800 కోట్లు వ్యయం చేస్తామన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా,కాపు నేస్తం, ఇబిసి నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింతవిస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు,చేయూత కింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్లపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సిఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు.అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కుడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు.మహిళలు తయారు చేస్తున్నవస్తువులు, ఉత్పాదనలకు సంబంధించిమంచి మార్కెట్ వ్యవస్థ

≫2



# వివేకా లేఖ విషయాన్ని సిబిఐ ఎందుకు పట్టించుకోదు?

## పలు ప్రశ్నలు సంధించిన అవినాష్ రెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యజరిగిన రోజు రాసిన లేఖ విషయమై సిబిఐ అధికారులు ఎందుకు ఫోకస్ పెట్టడం లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సిబిఐ అధికారి రాంసింగ్ ఎవరిని కాపాడేందుకు ఇదంతా చేస్తున్నారని అన్నారు. వివేకా హత్య తరువాత ఎన్.శివప్రకాష్‌రెడ్డి తనకు ఫోన్ చేశారని, నేను పులివెందుల రింగ్‌రోడ్డు దగ్గర ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చిందన్నారు. వివేకా మరణించినట్లు ఆయనే నాకు తెలిపారన్నారు. లెటర్ దాచిపెట్టమని నేనే చెప్పానని సునీత పోలీసులకు ఎందుకు చెప్పలేదన్నారు. వివేకా చనిపోయారు, బ్లడ్ ఉందని మాత్రమే నేను సిబిఐకి చెప్పానన్నారు. సిబిఐ విచారణ తీరు ప్రజలకు తెలియాలన్నారు. వివేకా హత్యకేసుచుట్టూ ఎన్నో రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. చనిపోయిన వ్యక్తిగురించి మాట్లాడవద్దనే ఎన్నివిమర్శలు వచ్చినా తాను మౌనంగా ఉన్నానన్నారు. వివేకా కుటుంబానికి హత్య విషయం తెలిసినా చాలా సేపటివరకు మౌనంగా ఉన్నారని, హత్య విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా కుటుంబం మౌనంగా ఉండటం, పోలీసులకు చెప్పకపోవడం వెనుక అనుమానాలున్నాయని ఆయన అన్నారు. ఆ కోణంలో సిబిఐ అధికారులు ఎందుకుదర్యాప్తు చేయడంలేదని, తనను ఇరికించేందుకే సిబిఐ కుట్రపన్నినట్లు తెలుస్తోందన్నారు. ఈ కేసులోని అన్ని విషయాలు నిజాయతీగా నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

# త్వరలోనే పిఆర్సీ కమిటీ



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

## ఒపిఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తాం

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సిఎం సానుకూలం : మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని విద్యాశాఖా మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేసారు. పీఆర్సీపై కమిటీ ఏర్పాటుపై త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఓపీఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నాయకులతో ఇన్ ఫార్మల్ మీటింగ్ జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు,పెండింగ్ నిధులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. అన్ని అంశాలను నిర్దిష్ట కాల పరిధిలో పరిష్కరిస్తామని తెలిపామన్నారు. మే 1నుంచి వరుసగా ఆయా సమస్యలను పరిష్కరిస్తూ జీవోలు జారీఅవుతాయన్నారు.పీఆర్సీ కమిటీని ముఖ్య మంత్రి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఓపీఎస్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగులకు చెప్పామన్నారు.దీనిపై మరో సమావేశం నిర్వహిస్తామన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో సీఎం జగన్ సానుకూలరీతిలో ఉన్నారని సమావేశంలో వివరించామన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పామన్నారు.

మంత్రి మీడియా సమావేశానికి అనసరణగా జరిగిన మీడియా సమావేశంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘంతో ఉద్యోగుల బేటీచాలా ఫలవంతంగా జరిగింద న్నారు. మార్చి నెలల్లో హామీ ప్రకారం ఈ నెలాఖరులోగా ప్రభుత్వం రూ.మూడు వేల కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిసా_మని చెప్పారన్నారు.అమరావతి జెఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలపై చట్టబద్దంగా జీవో వెల్లడి జరిగిన తరువాతన తమ ఆందోళన ముగిస్తామని స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

## సబ్‌రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల్లో సోదాలు

## భారీగా నగదు, పత్రాలు స్వాధీనం

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్టంలో సబ్‌రిజిస్ట్రార్ (ఎస్‌ఆర్వో), తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాలపై వరుసగా రెండవరోజైన గురువారం అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. వీలువైన పత్రాలను,దస్త్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. దాడుల్లో మొత_ంఆ రూ.19,28,000 అనధికార నగదుస్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో పట్టుబడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఎసీబీ రాష్టంలో వివిధ ఎస్‌ఆర్వో, ఎమ్మార్వో కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తుంది. ఎసిబి నెంబరు 14400లకు. ఎసిబి యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల తీవ్రతను బట్టి డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయా కార్యాలయాలపై బుధవారం దాడులకు ఆదేశించారు.
నేడు కుడా ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఇప్పటికి దాడుల్లో గుంటూరు జిల్లా

≫2






## ఎ1 నిందితుడు గంగిరెడ్డి

# బెయిల్ రద్దు

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఏ1 ముద్దాయిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి గతంలో పోలీసులు మూడునెలల్లోగా ఛార్జిషీటు పోలీసులు వేయకపోవడంతో పులివెందుల కోర్టు ప్రీ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. గురువారం తెలంగాణహైకోర్టు గంగిరెడ్డికి జూన్ 30వేతదీ వరకు బెయిల్‌ను రద్దు

≫2

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ వెల్లడించింది.పరీక్షలు జరిగే తేదిలను విద్యాశాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్ట్ ఇంటర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించడానిక మే 3వ తేదిని చివరి తేదిగా నిర్ణయించారు. మే

≫2

# రాష్ట్ర సాంకేతిక వృద్ధి దేశానికే ఆదర్శం

## సంస్కరణలు, పన్ను తగ్గింపులు ఎపి ప్రత్యేకం: మంత్రి బుగ్గన



**సచివాలయం. ఏప్రిల్ 27. ప్రభాతవార్త:** పన్నుల విధింపులో అధికారుల తప్పిదాలు (హ్యూమన్ ఇంటర్ఫేస్) ప్రభావం లేకుండా ఎపి అభివృద్ధి చేసిన టూల్ యావత్ దేశానికి ఆదర్శమని ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. వాణిజ్య పన్నుల శాఖపై మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక ఉత్పత్తులపై జీఎస్టీ కౌన్సిల్ ద్వారా వ్యాపారలకు అనువైన ఎన్నో సంస్కరణలు, వెసులుబాట్లు తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాజమండ్రిలో ఆర్థిక మంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ట్రేడ్ అడ్వైజరీ కమిటీలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ పన్నులకు సంబంధించి భారతదేశ వ్యాప్తంగా ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందుల పరిష్కారంలో ఎపి ముందంజలో ఉందని స్పష్టం చేశారు.

ట్రెజరీ అడ్వైజరీ కమిటీ నిర్వహణ, మానవ తప్పిదాలపై స్పందన, పన్ను విధింపులు, వసూళ్లపై అధికారులకు సరైన శిక్షణ లేకపోవడం వలన వాణిజ్య పన్నులశాఖ అధికారులకు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వీటిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వాణిజ్య వేత్తలకు స్నేహ పూర్వక వాతావరణాన్ని ఏర్పరిచిందన్నారు.

చింతపండు, మామిడి పండు, గుజ్జు, ఎక్స్‌ట్రా న్యూట్రల్ అల్కహాల్ సహా అనేక స్థానిక ఉత్తత్తులపై పన్ను మిహాయింపులు, సంస్కరణలు, పన్ను తగ్గింపులు, సవరణలు, ఫిట్‌మెంట్‌లు సాధించుకున్న రాష్టం ఆంధ్రప్రదేశ్ అని చెప్పటానికి గర్వపడుతున్నామన్నారు. ఢీల్లీలో ఇటీవల పన్నుల విధానం, సంస్కరణలపై ఎపి ఇచ్చిన ప్రజంటేషన్ చూసి అన్ని రాష్ట్రాల కన్న ఆంధ్రప్రదేశ్

≫2



గురువారం మథురలో జరిగిన ఎన్నికల ప్రచారంలో
యుపి సిఎం ఆదిత్యనాథ్, మేటి నటి హేమమాలిని తదితరులు

# గ్రామీణులకు మరింత ఉపాధి

≫ ఉండాలన్నారు.దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు.45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు.హిందుస్తాన్ యూనీలీవరు, ఐటిసి లిమిటెడ్, రిలయెన్స్,అజియో, జివికె,మహేంద్ర, కాలాగుడి, ఇర్మా, నైనా పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్,ఇ-మిర్చ, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, అనియన సోలార్ డ్రయ్యర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్‌ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30లక్షల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలవరీ, ఆన్‌లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుంచి 25 శాతం మార్జిన్ ఉండేటట్లు ఏర్పాటు చేసామని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్‌లో 200 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందన్నారు. ట్రెండ్స్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్నారు.ఈ విధంగా మహిళలు స్వయంశక్తి సంఘాల ద్వారా ఆర్థికంగా మంచి ఫలితాలను పరస్పర సహకారంతో సాధించడానికి వీలుగా చర్యలు తీసుకున్నామన్నారు, మహిళలు సృజనాత్మక రంగాల్లో చేసే ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుందన్నారు.గ్రామాల్లో అంతర్జాల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళా స్వయం సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ రోడ్లపై పూర్తి దృష్టిపెట్టాలన్నారు. రోడ్డు వేస్తే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలన్నారు.వేసిన మరుసటి సంవత్సరమే మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.ఆ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి పి.బసంత్ కుమార్, సెర్ప్ సిఇఒ ఏఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా స్త్రీనిధి కార్యక్రమంలో భాగంగా ఎపిలో పొదుపు సంఘాలను ప్రోత్సహించడం, వాటి ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించడం వంటి అంశాల్లో స్కోచ్ సంస్థ ద్వారా గోల్డ్ అవార్డును అందుకున్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.పొదుపు సంఘాలను ప్రయోజనకరంగా నిర్వహింప చేస్తున్నందుకు స్కోచ్ ఈ అవార్డును ప్రభుత్వానికి అందజేసింది. అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు.



గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన
కజకిస్థాన్ రక్షణమంత్రి కల్నల్ జనరల్ రుస్లాన్ జాక్సిలికోవ్

## కృష్ణారెడ్డి కోసం సిబిఐ అధికారులు

# పులివెందుల రాక

## ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలో కృష్ణారెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అధికారులు రోజురోజుకు దూకుడు పెంచుతున్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డిని ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు పులివెందులకు సుమారు గురువారం ఉదయం 10.00గంటల సమయంలో కృష్ణారెడ్డి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే కృష్ణారెడ్డి విషయం తెలుసుకుని ఇంటిలో లేకుండా, తాను పనిచేసే కళాశాలలో కూడా లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటిలో ఉంచి, తాను ఉపయోగించే వాహనాలకు కూడా ఇంటివద్దనే పెట్టి బయటకు పనిమీద వెళ్లినట్లు కుటుంబ సభ్యులు విచారణకు వచ్చిన సిబిఐ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. మార్చి 15న హత్య జరిగిన సమయంలో ఏ సమయానికి ఇంటిలో నుండి వెళ్లాడు, ఆ తరువాత ఇంటిలో ఏమైనా హత్య గురించి చెప్పాడా అంటూ కుటుంబ సభ్యులను ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. పది గంటల నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు కృష్ణారెడ్డి ఇంటిలోనే సిబిఐ అధికారులు మకాం వేశారు. సిబిఐ అధికారులు ఇంటిలో ఉన్న కృష్ణారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు రాజేష్‌రెడ్డిలను ప్రశ్నించారు. కృష్ణారెడ్డి విచారణకు సహకరించాలని, వెంటనే మా ముందుకు రావాలని చెప్పండి అంటూ కుటుంబ సభ్యులకు సిబిఐ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది.

అయితే కృష్ణారెడ్డి సిబిఐ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలిసి ఇంటి నుండి, కళాశాలనుండి కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది. కృష్ణారెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయడానికి వచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కృష్ణారెడ్డి అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపి సిబిఐ అధికారులు కడపకు బయలుదేరి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ సిబిఐ అధికారులు పులివెందులలో ప్రతి రోజు ఈ హత్యాసంఘటన విషయంలో పలువురికి నోటీసులు జారీ చేస్తున్నారు. రోజు రోజుకు ఈ కేసు విషయంలో ఉత్కంఠత రేపుతోంది. సీఐడి అడిషనల్ ఎస్పీ ముఖేష్‌శర్మ, సిబిఐ మహిళా డీఎస్పీ, ఎస్సై, తదితరులు విచారణలో పాల్గొన్నారు.

## తెలంగాణలో దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారంరోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలు, అకాలవర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టంవాటిల్లింది. ఇందులో ప్రధానంగా 3.5 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రూపొందించింది. దాదాపుఆరురోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, పెద్ద ఎత్తున వడగండ్ల వానలు పడుతున్నాయి. దీంతో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, పెసర, జొన్న, కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లింది.

# దేశానికే ఆదర్శం

≫ పనితీరు ముందుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మెచ్చుకున్నారన్నారు. డిపార్టుమెంట్‌కు డీలర్‌కు మధ్య మంచి సంబందాలుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పన్నుల అమలు విషయంలో డీలర్ ఫ్రెండ్లీగా ఉండాలనేదే సిఎం జగన్ మార్గనిర్దేశం చేసినట్లు మంత్రి బుగ్గన తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ గిరిజా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ ఎనలిటిక్స్ సిస్టం ఎపిలో ఏర్పాటైందన్నారు. ఐటీ టూల్స్ సహకారంతో అధిక పన్నులు, మినహాయింపులు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ. 100 కోట్లకు పైగా పన్నులు కట్టే వారి కోసం ప్రత్యేకంగా జాయింట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ డిప్యూటీ కమిషనర్, ప్రధాన కమిషనరేట్‌లో ఇద్దరు జాయింట్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిరంతరం సహకారం అందించే వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఆదాయం ఆధారంగా అధికారుల నియామయం, 6 సర్క్యూట్‌లు, 3 డివిజన్‌లు, 3 జోన్‌ల వారిగా అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించి ఆడిటింగ్, ఇన్‌పెక్షన్‌ల విషయంలో వెసులుబాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు కమిషనర్ గిరిజాశంకర్ తెలిపారు.

రాజమండ్రిలో కమర్షియల్ టాక్స్ శాశ్విత భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రిని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల సేకరణ చూపిస్తే తగు చర్యలు తీసుకుంటామని మంత్రిబుగ్గన సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇంచార్జి మంత్రి బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ వంగా గీత, రూడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంక్రటావు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మూడు జిల్లాల వాణిజ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలే టిడిపికి వెన్నెముక

## పెట్టుబడులు తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మారుస్తాం

## ఉపాధి కల్పించి వలసలు నివారిస్తాం

## సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తాం: లోకేష్



గురువారం మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

**మంత్రాలయం,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసిలే టిడిపికి వెన్నెముక లాంటివారని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం మండల పరిధి లోని మాధవరం గ్రామంనుండి చెట్నహళ్ళి మీదుగా మంత్రాలయం వరకు పాదయాత్ర సాగింది. మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో బిసిలకు కార్పొరేషన్‌ల ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు.వాల్మీకులు,రజకులు,మత్స్యకారులు, కురుబలు, ఈడిగలు తదితర బిసి కులాలకు రాజకీయంగా,ఆర్థికంగా ఆదుకున్న ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు.వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే బిల్లును అసెంబ్లీలో పాస్‌చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం 22 మంది ఎంపిలున్నా ఈ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయించలేదని చెప్పారు.బిటి నాయుడికి రెండుసార్లు ఎంపి టికెట్ ఇస్తే ఒక్కసారి కూడా ఎంపిగా గెలిపించలేదని వెల్లడించారు.వాల్మీకులందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.బిసి కులాలు అందరికీ దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయించి రాయితీ ఋణాలు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఆదరణ పథకాన్ని ప్రారంభించి ఆదుకుంటామన్నారు.అంతకుము oదు మాధవరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకవచ్చారు. రైతులు సాగుచేసిన టమోట, చెరకు, మిరప పంటలను పరిశీలించారు. టమోటా పంట సాగుకు ఎకరానికి రూ.70,000 ఖర్చు అయితే కేవలం రూ.10,000 రాబడి వచ్చినట్లు మహిళా రైతు సిద్దలింగమ్మ తెలిపారు.గతేడాది ఎండు ఎకరాలలో మిరప ప oట సాగుచేస్తే రూ.2.5 లక్షలు పెట్టుబడి ఖర్చు అయినట్లు వెల్లడించారు.అయితే వాగువచ్చి పంటమొత్తం కొట్టుకొని పోతే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని చెప్పారు.టమోటా రైతులను ఆదుకోవడానికి మార్కెటింగ్ నిల్వ సౌకర్యం కల్పించి టమోటా రైతులను ఆదుకుంటామన్నారు.పంట పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెలుతుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.బడిలో పలకా బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన చేతులు మట్టిపనులకు పోతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.మాధవరం మీదుగా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే వలసలు వెళ్లి తిరిగివస్తున్న కుటుంబాలు ఎదురయ్యాయి. వలస వెళ్లిన కుటుంబాలతో మాట్లాడారు.అధికారంలోకిరాగానే స్థానికంగా ఉపాధికల్పించి వలసలు నివారిస్తామని పేర్కొన్నారు.

# పరీక్షల షెడ్యూల్ విడుదల

≫24న సెకండ్ లాంగ్వేజ్,25న ఇంగ్లీష్,26న మ్యాథ్స్-ఏ,బోటనీ,సివిక్స్,27న మ్యాథ్స్-బీ, జువాలజీ, హిస్టరీ,29న ఫిజిక్స్,ఎకనామిక్స్,30న కెమిస్ట్రీ,కామర్స్,సోషయాలజీ, ఫైన్‌ఆర్ట్స్,మ్యూజిక్,31న పబ్లిక్ అడిమ్రనిస్ట్రేషన్, బ్రిడ్జికోర్సు,బైపీసీ విద్యార్థులకు మ్యాథ్స్,లాజిక్ పేపరుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. జూన్1న మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్లుకు పరీక్షలు జరుగుతాయి.ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేసారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని వారికి విద్యాసంవత్సరం వృధా కాకుండా వెంటనే సప్లిమెంటరీని నిర్వహిస్తుంది.ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సెకండ్ ఇంటర్ విద్యార్థులు డిగ్రీ తత్సమానకోర్సుల్లో చేరడానికి,ప్రవేశ పరీక్షలు రాయడానికి వీలు చిక్కుతుంది.ఇక వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటింగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిగా నిర్ణయించారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

≫ మేడికొండూర తహసీల్దార్ గుజ్జర్లపూడి కరుణకుమార్ ఏసీబీకి పట్టుబడ్డారు.ఆయన కారులో తగిన ఆధారాలు లేకుండా 1.04లక్షలు దొరికాయి.వీటికి సంబంధించిన వివరాలు కరుణకుమార్ చెప్పలేక పోవడంతో ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసింది.విజయనగరం జిల్లా తెర్లాం మండలం హౌసింగ్ ఏఈ మత్సవెంకటేశ్వరరావుపైన ఏసీబీ కేసు నమోదు చేసింది.జగనన్న ఇల్లుకు సంబంధించి బిల్లు చెల్లించేందుకు మత్సవెంకటేశ్వరరావు కాలమరాజు పేట గ్రామానికి చెందిన ఇప్పలి రామకృష్ణ దగ్గర రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.కడప జిల్లా బద్వేలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంప ఏసీబీ నిర్వహించిన దాడుల్లో రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న ఉమామహేశ్వరయ్య,ఓబులయ్య, దిలీప్ అనధికారికంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.వారి నుంచి పలు పత్రాలు,నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుంచి రూ.5లక్షలను స్వాధీనం చేసుకున్నారు.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రూ.50వేలు స్వాధీనం చేసుకున్నారు.అనంతపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్ ఆలీ మేనల్లుడు, డ్రైవరుగా పనిచేస్తున్న ఇస్మాయిల్ నుంచి లెక్కల్లో లేని రూ.2.27లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.తునిలో ఎస్‌ఆర్వోలో దస్తావేజు లేఖరి దగ్గర లెక్కకురాని రూ.20వేలుతో పాటు మరో రూ.20వేలు స్వాధీనం చేసుకున్నారు. జలమూర్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్,జూనియర్,సీనియర్ అసిస్టెంట్లు దగ్గర రూ.27500లు స్వాధీనం చేసుకున్నారు.కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్‌ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్‌ఆర్వో, అనంతపుకం రూరల్ ఎస్‌ఆర్వో,విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్‌ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్‌ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్‌ఆర్వో,నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్‌ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహించింది. 30మ oదికిపైగా అధికారులు బృందాలుగా ఏర్పడి ఈ దాడులను నిర్వహించారు.ఈ దాడుల్లో పట్టుబడిన వారిపై పీసీ యాక్ట్ సెక్షన్ 7 కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

# బెయిల్ రద్దు

≫చేస్తున్నట్లు, అలాగే మే 6వతేదీలోగా సిబిఐ కోర్టులో లొంగిపోవాలని తీర్పునిచ్చింది. గంగిరెడ్డి ఒకవేళ సిబిఐ ముందు లొంగిపోకపోతే అరెస్టు చేసుకోవచ్చునని సిబిఐ తెలిపింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సిబిఐ తరపున న్యాయవాదులు గంగిరెడ్డి బయట ఉంటే కేసులో ప్రమేయమున్న, సాక్షులను ప్రలోభ పెడుతున్నారని కావున వెంటనే బెయిల్ రద్దు చేయాలని కేసు చివరి దశకు చేరుకుందని వాదించడంతో సిబిఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు గంగిరెడ్డి బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**28-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
అష్టమి మ.02-45; పుష్యమి ఉ.09-00
వర్జ్యం రా.11-11 ల 12-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు శుభ యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కన్య:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు అధికం. భోజన సౌఖ్యం.

**ధనుస్సు:** సామాన్యంగా బాగుంటుంది. శారీరక శ్రమ అధికం.

**మకరం:** మానసిక అలసటకు లోనవుతారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. చర్చలు వాయిదా.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:27/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 264681
2nd Prize Rs.7000/- 12130
3rd Prize Rs.3500/-
01656 01780 26871 28233 38278
47126 50215 50261 59773 86443
4th Prize Rs.200/-
0176 0352 3505 6729 7192 7656 7761
7972 8034 8290
5th Prize Rs.100/-
1413 2966 3521 3803 6572 6625 6642
6872 9378 9851
6th Prize Rs.50/-
0006 1476 3082 4354 6282 7921 9077
0315 1488 3133 4372 6372 8007 9167
0326 1507 3456 4390 6377 8029 9440
0447 1521 3533 4533 6464 8209 9460
0583 1567 3675 4563 6568 8255 9480
0649 1591 3767 5152 6643 8337 9586
0788 1613 3895 5445 6722 8683 9648
0790 1688 3979 5672 6839 8735 9715
0812 2046 3996 5726 6907 8752 9813
0828 2073 4040 5739 6996 8785 9929
0845 2174 4079 5870 7047 8844
0871 2416 4122 5877 7167 8901
1030 2688 4136 5958 7351 8905
1235 2706 4148 6047 7497 8909
1417 3067 4323 6099 7868 9043

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 128624
2nd Prize Rs.7000/- 94457
3rd Prize Rs.3500/-
01870 08700 20451 26451 32582
34410 50672 55230 58610 93929
4th Prize Rs.200/-
1201 2080 3666 4858 5160 5832 6002
7525 8047 8656
5th Prize Rs.100/-
0931 1548 2500 2833 3228 3942 6333
7011 7465 7855
6th Prize Rs.50/-
0140 0981 2246 4195 5982 7364 9194
0192 1065 2441 4274 6088 7466 9249
0206 1069 2630 4376 6130 7535 9362
0240 1073 2777 4693 6357 7559 9407
0377 1158 3205 4697 6429 7628 9494
0397 1207 3218 4712 6531 7697 9634
0411 1457 3283 4733 6787 7702 9648
0472 1552 3304 4757 7151 7775 9719
0493 1840 3370 4912 7187 7794 9727
0525 1901 3591 5207 7208 7864 9865
0807 1956 3623 5293 7224 8104
0819 1974 3625 5457 7252 8524
0884 2140 3851 5467 7275 8577
0903 2179 3856 5666 7288 8951
0979 2207 3863 5889 7332 8957

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:27/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 842859
2nd Prize Rs.7000/- 11814
3rd Prize Rs.3500/-
09374 09564 24590 41602 58568
70317 71525 80950 90405 93555
4th Prize Rs.200/-
0021 0501 1315 2645 3841 3976 5888
6692 8637 9764
5th Prize Rs.100/-
1349 2295 2913 4648 5410 7092 7188
7820 8564 8733
6th Prize Rs.50/-
0111 1400 3120 4158 6007 7120 8950
0133 1490 3187 4168 6086 7181 8954
0307 1501 3329 4192 6097 7206 9016
0364 1639 3359 4267 6098 7306 9168
0422 1819 3468 4700 6153 7343 9192
0544 1908 3486 4968 6193 7566 9334
0556 1936 3731 5342 6216 7602 9394
0580 1985 3741 5365 6530 7891 9525
0728 2320 3784 5604 6658 7929 9579
0813 2469 3913 5633 6668 7931 9956
0889 2577 3947 5659 6765 8080
1100 2753 3959 5692 6831 8105
1149 2847 4073 5732 6950 8377
1210 2938 4123 5891 7108 8805
1306 2997 4136 5919 7113 8841

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 157198
2nd Prize Rs.7000/- 86503
3rd Prize Rs.3500/-
15482 27590 34582 58775 59888
61069 73805 79785 80348 86355
4th Prize Rs.200/-
1053 1083 2179 2570 3427 4089 4192
6575 6861 6946
5th Prize Rs.100/-
0581 1386 4306 4368 5155 7176 7656
7993 8809 8810
6th Prize Rs.50/-
0224 1572 3436 4720 6704 8108 9240
0230 1574 3543 4942 6785 8340 9261
0244 1605 3777 5083 6859 8561 9388
0275 1623 3797 5196 7213 8571 9445
0284 1671 3926 5248 7271 8622 9565
0511 1878 3981 5265 7292 8688 9616
0515 1965 4202 5310 7319 8741 9657
0544 2193 4203 5517 7347 8771 9716
0797 2204 4251 5609 7524 8772 9721
1256 2404 4257 5712 7539 8777 9846
1285 2408 4324 5871 7631 8847
1288 2473 4386 5992 7649 8938
1336 3177 4552 6028 7676 9004
1400 3197 4644 6635 7717 9212
1416 3369 4697 6679 7867 9215

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:27/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 318245
2nd Prize Rs.7000/- 97187
3rd Prize Rs.3500/-
19106 34347 40154 61126 62970
65884 67998 83359 89533 94431
4th Prize Rs.200/-
0066 1489 3387 4384 4613 5935 6559
7090 8000 8500
5th Prize Rs.100/-
0578 0602 0821 0881 1685 1805 2243
2717 6001 9869
6th Prize Rs.50/-
0144 1361 2659 4048 5532 7025 8701
0245 1491 2663 4316 5621 7080 8924
0276 1496 2788 4356 5922 7120 8939
0304 1607 2795 4469 5936 7408 9094
0361 1621 2999 4495 5951 7726 9097
0362 1787 3059 4586 6187 7918 9188
0366 1854 3190 4696 6313 8020 9414
0457 1858 3245 4765 6322 8044 9434
0565 1864 3333 5007 6438 8082 9696
0611 1950 3380 5024 6587 8477 9749
0804 2067 3557 5111 6637 8538
0951 2185 3573 5136 6644 8614
1088 2425 3586 5263 6685 8631
1222 2463 3726 5316 6879 8667
1263 2590 3926 5444 6977 8677

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 622573
2nd Prize Rs.7000/- 19265
3rd Prize Rs.3500/-
03516 12975 14974 15557 35506
37278 56356 69884 89584 97269
4th Prize Rs.200/-
1695 1713 2292 2531 3503 5049 5936
6050 7107 7386
5th Prize Rs.100/-
1405 2450 2574 3144 3725 4854 6439
6902 9220 9908
6th Prize Rs.50/-
0046 1398 3377 4392 5455 6655 8736
0051 1454 3425 4417 5493 6735 8796
0224 1559 3443 4475 5538 6916 8806
0403 1589 3468 4645 5597 6929 8902
0614 1678 3571 4659 5657 7084 9157
0672 1958 3593 4667 5777 7143 9448
0734 2266 3823 4673 5778 7229 9499
0814 2334 3873 4701 5791 7469 9870
0835 2463 3935 4871 5828 7557 9968
0944 2525 4025 4977 5919 7924 9971
1031 2662 4101 5010 5932 7991
1137 2804 4116 5186 6097 8141
1188 2809 4132 5232 6239 8541
1278 2961 4238 5296 6542 8682
1313 3306 4257 5328 6543 8686

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:27/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 521543
2nd Prize Rs.7000/- 20487
3rd Prize Rs.3500/-
02144 26001 36108 36303 44774
58295 76233 93603 93651 98046
4th Prize Rs.200/-
0059 0664 1283 1559 2156 4801 7024
7118 7457 9722
5th Prize Rs.100/-
1519 1653 1668 3158 3424 3847 4007
4793 5161 6202
6th Prize Rs.50/-
0388 1901 3189 4331 5760 7257 8309
0444 2002 3204 4493 6181 7262 8713
0516 2056 3223 4497 6213 7537 9064
0740 2201 3240 4521 6236 7585 9254
1006 2526 3401 4624 6394 7610 9398
1016 2752 3489 4696 6439 7613 9696
1055 2770 3551 4732 6467 7709 9719
1230 2883 3555 4799 6502 7743 9877
1509 2970 3615 4918 6544 7872 9966
1646 3011 3846 4950 6640 7995 9969
1650 3035 4080 4991 6668 8018
1811 3059 4137 5099 6741 8036
1820 3079 4145 5295 6777 8045
1827 3109 4247 5543 6824 8178
1835 3113 4293 5620 6979 8247

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 844278
2nd Prize Rs.7000/- 41593
3rd Prize Rs.3500/-
06301 09333 27209 31551 38650
45273 45977 56079 57837 88142
4th Prize Rs.200/-
0254 0795 1539 2016 3219 3538 4407
5579 7371 7735
5th Prize Rs.100/-
0812 1577 3225 4574 5110 5213 5377
5790 6481 9112
6th Prize Rs.50/-
0041 1681 3684 5204 6416 7525 8995
0100 1903 3702 5216 6515 7577 9017
0620 1908 3710 5293 6564 7698 9107
0628 1960 3876 5353 6588 7886 9413
0699 2566 3997 5360 6624 7891 9605
0899 2603 4135 5539 6704 7922 9667
0967 2722 4163 5612 6785 7946 9683
1063 2742 4487 5686 6892 7952 9945
1127 2851 4592 5821 7069 8053 9989
1234 3186 4877 5951 7156 8305 9991
1283 3223 4967 5982 7252 8507
1328 3243 5049 5993 7393 8787
1341 3374 5156 6037 7420 8859
1470 3453 5167 6308 7462 8873
1597 3621 5179 6343 7521 8881

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:27/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 228326
2nd Prize Rs.7000/- 48702
3rd Prize Rs.3500/-
27735 31922 32381 35543 45028
53272 55359 78962 83104 86308
4th Prize Rs.200/-
0844 1805 2231 3496 4574 6820 7165
8804 9165 9967
5th Prize Rs.100/-
2337 3226 3252 4969 5299 6388 9074
9140 9327 9519
6th Prize Rs.50/-
0091 2069 3587 4622 6428 7836 9190
0187 2454 3592 4712 6525 7854 9214
0208 2779 3835 4755 7002 7912 9273
0382 3034 3860 4797 7208 8162 9583
0655 3078 3869 4856 7213 8226 9629
0681 3103 4041 5343 7219 8231 9765
0838 3125 4097 5409 7243 8263 9805
0943 3130 4128 5613 7383 8540 9923
0980 3145 4165 5693 7475 8626 9925
1010 3147 4200 5744 7480 8790 9987
1064 3286 4201 5752 7503 8996
1105 3341 4218 5792 7579 9089
1423 3419 4277 6191 7604 9120
1519 3436 4399 6201 7707 9169
1679 3542 4433 6368 7784 9187

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 146187
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
13048 14265 26881 37498 53660
80512 80818 86413 90244 93119
4th Prize Rs.200/-
0057 3120 3965 4141 7680 8856 9132
9230 9641 9897
5th Prize Rs.100/-
0004 1397 4267 4697 5113 6021 6171
7478 8445 8742
6th Prize Rs.50/-
0151 1840 2913 4699 5945 7407 8817
0211 1909 3036 4701 5960 7503 8845
0212 2027 3293 4725 5993 7629 8891
0272 2199 3367 4889 6087 7707 8939
0368 2240 3467 4996 6116 7740 8940
0445 2406 3500 5034 6259 7765 9168
0501 2446 3658 5044 6326 7804 9586
0554 2653 3729 5175 6370 7842 9610
0687 2714 3816 5365 6845 7869 9617
0935 2727 3938 5515 6847 8003 9760
0969 2759 4027 5554 6849 8187
1241 2806 4182 5658 6984 8462
1410 2821 4386 5724 7061 8498
1439 2883 4412 5730 7182 8565
1760 2897 4637 5788 7225 8683

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:27/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 913343
2nd Prize Rs.7000/- 92120
3rd Prize Rs.3500/-
13968 24149 24834 35648 46512
57345 57875 79154 81247 92412
4th Prize Rs.200/-
0065 1173 1269 3705 4392 6124 7644
7861 7992 8233
5th Prize Rs.100/-
2815 3154 3656 4009 4440 6322 7758
8096 8419 8712
6th Prize Rs.50/-
0142 1348 2556 4048 5196 7017 8685
0177 1587 2598 4416 5335 7227 8924
0294 1683 2768 4423 5375 7272 9159
0295 1696 2827 4579 5412 7350 9305
0648 1720 2881 4584 5701 7483 9368
0722 1828 2910 4646 5774 7597 9610
0728 1944 2932 4672 5855 7627 9627
0812 2042 3301 4685 6072 7940 9643
0888 2279 3467 4813 6110 8052 9688
0893 2361 3514 4874 6164 8291 9920
0968 2401 3597 5033 6256 8381
1138 2415 3623 5050 6388 8527
1208 2427 3748 5079 6603 8534
1330 2435 3808 5134 6606 8585
1347 2526 3862 5148 6812 8637

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 434956
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
12156 23756 34444 45889 56444
67420 78217 78631 89834 91819
4th Prize Rs.200/-
0058 2334 5173 5510 5696 6321 6349
7538 8866 9738
5th Prize Rs.100/-
0439 2568 2891 3260 4205 4218 4567
6799 7382 9414
6th Prize Rs.50/-
0193 1125 2262 3321 4685 5862 7717
0205 1154 2283 3327 4812 6017 7929
0468 1238 2307 3346 4970 6311 7967
0469 1488 2387 3408 5016 6331 8071
0496 1557 2421 3432 5055 6373 8106
0538 1585 2437 3566 5117 6388 8484
0605 1645 2537 3834 5252 6470 8518
0721 1665 2562 3946 5284 6661 8809
0785 1752 2578 4010 5383 6733 9386
0811 1765 2615 4071 5394 7097 9747
0874 1842 2743 4198 5522 7274
0931 1872 2884 4471 5576 7377
0941 1919 3093 4587 5666 7448
1074 1955 3176 4645 5845 7542
1101 2148 3194 4649 5856 7672

# సులభ్ కార్మికులకు డెడ్‌లైన్!

## ఓ వైపు భక్తుల తాకిడి...మరోవైపు పారిశుద్ధ్యం టెన్షన్

## విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామంటున్న టిటిడి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలపుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తు నోటీసు లేకుండా సమ్మెకు దిగడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారించింది. ఇప్పటికే 500మందికి పైగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికులను తిరుమలకు రప్పించి పారిశుధ్యం నిర్వహణ చేయిస్తోంది. ఇదే సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సులభ్ కార్మికులు తీసుకున్న నిర్ణయంపై టిటిడి యాజమాన్యంకూడా తీవ్రంగానే పరిగణిస్తోంది. దాదాపు పాతికేళ్లకుపైగా టిటిడి ఆరోగ్యవిభాగం, అన్న ప్రసాదం, అధికారుల కార్యాలయాల్లో సేవలందిస్తున్న 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మెకు దిగి ఐదురోజులు కావస్తోంది. అయితే ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదని, కాంట్రాక్టు కార్మికులు అందరూ విధులకు హాజరైతే, ఆ తరువాత సమస్యలను పరిష్కరిస్తామని తాజాగా గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఛైర్మన్ పిలుపుపై సులభ్ కార్మికుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది శుక్రవారం ఉదయం 10గంటలవరకు స్పష్టత రానివిషయం. కార్మికుల బెదిరింపులను ధార్మిక సంస్థ టిటిడి లెక్కచేయదనే విషయాన్ని గుర్తించాలన్నారు. తిరుమలలో పరిశుభ్రతపై, స్వచ్ఛతపై టిటిడి రాజీలేని ధోరణితో నిర్ణయాలు తీసుకునే దిశగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలు అందుకునేలా ఇప్పటికే ఓ నిర్ణయానికివచ్చారు. స్వచ్ఛందంగా తిరుమల పరిశుభ్రతకు ముందుకువచ్చి ప్రత్యామ్నాయంగా తమవంతు ఇతోధిక సేవలందించేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రపంచంలోనే తిరుమలపుణ్యక్షేత్రంలో ఉన్నంత స్వచ్ఛత,పరిశుభ్రత మరెక్కడా లేదనే విషయాన్ని స్వయంగా కేంద్ర బృందం కూడా పరిశీలనలో వెల్లడించింది. స్వచ్ఛతిరుమల అంశంపై అవార్డు కూడా దక్కింది. లక్షమందికిపైగా రోజువారీగా దేశవిదేశాల నుంచి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. విపరీతంగా భక్తుల తాకిడిఉన్నా ఎక్కడాకూడా పారిశుధ్యం నిర్వహణలో, సేవలందించడంలో వెనుకంజలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవిసెలవులు మొదలవడంతో భక్తులతాకిడి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. తిరుమలలో అన్ని విభాగాల్లో, కొండంతా పరిశుభ్రంగా ఉంచడంలో, బహిరంగ మరుగుదొడ్ల శుభ్రతలో సులభ్ కార్మికుల సేవలు కీలకం. ఇప్పుడు ఏకంగా 3వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యం నిర్వహణలో విఫలం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడంతో కొంతవరకు సమస్య లేదు. తిరుమల ముందులాగాకున్నా ఉన్నంతలో శుభ్రంగానే కనిపిస్తోంది. 24గంటలూ నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో పడినచెత్తపడినట్లు తొలగించేస్తున్నారు. తిరుమల పారిశుధ్యం విషయంలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ డి.హరిత, టిటిడి అధికారులు, ఉద్యోగులు,మీడియాతో ఇఒ ధర్మారెడ్డి సమాలోచనలుచేశారు. రానున్న 25 రోజుల వరకు తిరుమలలో పారిశుధ్యం సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధుల నిర్వహణకు శ్రమదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలకసంస్థ నుంచి కూడా పారిశుధ్యం సిబ్బందిని, పంచాయతీల సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సంచారం అధికంగా ఉండే సిఆర్ఒ, యాత్రికుల వసతి సముదాయాలు, ఆలయం పరిసరాలు, ఆస్థానమండపం, మాఢవీధులు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూ వితరణశాలల వద్ద అదనపు డిప్యూటేషన్ సిబ్బంది సేవలను విరివిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు.



భగీరథ మహర్షి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## భగీరథ మహర్షికి నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన నివాళిని అర్పించారు.తన మజిలీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికపై ఏర్పాటు చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలను వేసారు. పుష్పాలతో అంజలిఘటించారు.దివి నుంచి భువికి గంగమ్మను తీసుకుని వచ్చిన ఘనత భగీరథునిదన్నారు. ఆయన అందరికి ఆదర్శనీయుడన్నారు. దివి నుంచి గంగను భూమిపైకి తీసుకుని రావడానికి ఆయన కఠోర తపస్సు చేసారన్నారు. అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసారన్నారు. ఎవ్వరైన ఇది జరుగదు అన్నదానిని కార్యచరణకు తీసుకుని వస్తే వారిని భగీరథ ప్రయత్నం చేసాడన్నారు. మనం మంచి చేయాలనే లక్ష్యంతో, సంకల్పంతో చేసే ప్రతిపని సఫలమవుతుందన్నారు.మంచి కోసం పోరాటం చేయాల్సివస్తే మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేయాలన్నారు. భగీరథుడు తన సంకల్పసిద్ధి కోసం వెనుకంజవేయకుండా కఠోరమైన దీక్షను కొనసాగించారన్నారు.ఎట్టకేలకు ఆ పరమేశ్వరున్ని కటాక్షాన్ని పొంది గంగను భువికి తీసుకుని వచ్చారన్నారు.భారతీయ పౌరాణిక,ఇతిహాసాల్లో భగీరథుని పాత్ర అద్భుతంగా వర్ణించబడిందన్నారు. మహనీయులు, పురాణ పురుషులను స్మరించుకోవడం అత్యుత్తమం, అవశ్యకమన్నారు.భగీరథుని చరిత్ర స్పూర్తిదాయకమైందన్నారు. ఇకపై రాష్ట్రమంతటా భగీరథ మహర్షి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమాచార మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి,విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎపి సగర,ఉప్పర సంక్షేమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్సార్సీ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుధ్యం నిర్వహణకు వలంటీర్‌గా రండి

### టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ పారిశుధ్యకార్మికుల సమ్మెతో తిరుమలలో నివాస గృహాలుండే బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్ల ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు స్థానికులు, సిబ్బంది,వ్యాపారులు వాలంటీర్లుగా ముందుకు రావాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పిలుపునిచ్చారు. డివిజన్లుగా విభజించుకుని అన్ని ప్రాంతాల్లో, గృహాల ముందు, వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్తలారీకి అందించాలన్నారు. సులభ్ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం నిర్వహణ పర్యవేక్షిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం గురువారం మధ్యాహ్నం బాలాజీ నగర్‌వాసులతో సమావేశమయ్యారు. అందరూ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా పారిశుధ్యం నిర్వహించుకోవాలన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం మనపైవచ్చిందని, హాకర్లు, దుకాణాదారులు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యం పారిశుధ్యం నిర్వహణ చేసుకోవాలన్నారు.

## చదువుల రేడుకు షోడశాభిషేకాలు: భక్తుల సంబరాలు

### గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఇఒ వి కె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

## రూ.50కోట్ల వ్యయంతో కేన్సర్ రోగులకు

# లీనియర్ యాక్సిలరేటర్

### ఎన్‌బిఒఇఎంఎస్ ఇడి డాక్టర్ మిను బాజ్‌పాయ్



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం మొత్తం మీద వైద్యరంగంలో అమలవుతున్న కార్యక్ర మాల అమలును పర్యవేక్షించేందుకు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరింత కృషిచేస్తుందని, క్యాన్సర్ రోగులకోసం వినియోగించే లీనియర్ యాక్సిలరేటర్ 50కోట్ల రూపాయలు వ్యయం అవుతుందన్నారు. మనదేశంలో ఇలాంటివి కొన్ని వందల సంఖ్యలో అవసరమవుతాయని అన్నారు. ఇంతటి ఖరీదైన వైద్యపరికరాలను ఉత్పత్తి చేసేందుకు మన వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎస్వీసిహెచ్‌సికి చెందిన డాక్టర్ గణపతి, బర్డ్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్‌తో కలసి తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్,బర్డ్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ మాట్లాడుతూ తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్,బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు పాటిస్తున్నారని ప్రశంసించారు. టిటిడి ఆస్పత్రుల్లో నిరుపేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, గుండె శస్త్రచికిత్సలు, మోకీలు, తుంటిమార్పిడి, అత్యంత సంక్లిష్టమైన వెన్నుపూస ఆపరేషన్లు, గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేయడం హర్షణీయమన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్యసౌకర్యాలు, స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారన్నారు. దేశం నలుమూలలనుంచేగాక ఇతర దేశాలనుంచికూడా గుండెకు సంబంధించి బాధపడుతున్న చిన్నపిల్లలతో తల్లిదండ్రులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుండటం గొప్పవిషయమన్నారు.

## బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 27ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలలో పేదవారికి వైద్యసేవలందించేందుకు వీలుగా బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి గురువారం ఓ దాత 10లక్షల వెయ్యి రూపాయలు డిడిలను విరాళంగా అందించారు. ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు అందజేశారు.

## వరదరాజస్వామి ఆలయానికి మహర్దశ

### ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగాఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి హాజరయ్యారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పురాతన ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహర్దశ కల్పిస్తున్నారు. గత మార్చి 1న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత రాజుల కాలంలోనిర్మించిన ఆలయాలు శిధిలావస్థకు చేరుకోవటంతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఒకే ఒక వైష్ణవ దివ్యక్షేత్రమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో పలుమరమ్మత్తులు చేపట్టుటకు నిర్ణయించారు. అయితే దేవాదాయశాఖ స్థపతి సూచనలతో ఆలయ నిర్మాణం శిధిలమైందని గోడలు కాలం చెల్లాయని కాబట్టి కొత్త ఆలయం నిర్మించక తప్పదని సూచించారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఆలయాధికారులతో చర్చించిన తరువాత సుమారు రూ. 6కోట్లతో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీకాళహస్తి నడిబొడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు సుమూహూర్తంగా గురువారం నిర్ణయించారు.ఈ భూమి పూజా కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి హాజరయ్యారు. ఆలయఅర్చకులు శ్రీనివాస శర్మ, వేదపండితులు బాలసుబ్రమణ్యంల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు రూపొందించారు. మొదట ఉత్సవర్లకు ప్రత్యేంగా అలంకరించారు. ఎదురుగా హోమగుండంను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. హారతులిచ్చారు. తరువాత వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రత్యేకంగా ఆహ్వానించిన వేదపండితులు హోమాలు జరిపారు.తరువాత పూర్ణాహుతి అందించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ సృష్టిలో ప్రతి వస్తువుకు,ప్రతి జీవికి ఏదో ఒక దశలో నిర్వీర్య స్థితి ఉంటుందన్నారు. అలాగే వరదరాజస్వామి ఆలయానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడదేవస్థానం ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు శ్రీకాళహస్తీశ్వరుడు పాలకమండలి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించారని తాము ఎంతకాలం పదవి అనుభవించామన్నది ముఖ్యంకాదని తమ హయాంలో ధార్మిక సేవలు ఎంత వరకు అందించామన్నది ముఖ్యమన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో చారిత్రత్మక పురాణ ప్రసిద్ది చెందిన ఆలయాలున్నాయని వాటి బాగోగులను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

## దేశ భద్రత విషయంలో జోక్యం చేసుకోం!

### తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లపై ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత,పవిత్రత కాపాడే విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోలేమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల క్షేత్రం నోఫ్లయింగ్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి రెండురోజుల క్రిందట మూడు హెలికాప్టర్లు కొండపై ఎగరడంతో సర్వత్రా ఆందోళనకలిగింది. ఒక్కసారిగా మూడు హెలికాప్టర్లు శేషాచలంకొండలపై దేవదేవుని ఆలయానికి సమీపంలో చక్కర్లుకొట్టడం జరిగింది. ఈ విషయంపై గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మీడియాప్రతినిధులు వివరణ కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూల ధోరణితోనే స్పందించారు. తిరుమలలో రెండురోజుల క్రిందట సాయంత్రం మూడు హెలికాప్టర్లు ఎగరడంపై వివరణఇస్తూ ఆ హెలికాప్టర్లు (ఆర్మీ) మిలిటరీకి చెందినవని తేలిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన అంశంలో టిటిడి జోక్యంచేసుకోదని, పాలకమండలి కూడా దీనిపై స్పందించదన్నారు.

నోఫ్లయింగ్ జోన్ అమలులో ఉందని, తిరుమల గగన తలంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషేధం ఉందన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, దేశభద్రతకు సంబంధించి నేవీ,ఆర్మీ విభాగం వెళ్ళినపుడు స్పష్టత వస్తుందన్నారు. అంతేగానీ దీన్ని రాద్ధాంతంచేయడం, అపోహాలు సృష్టించడం మంచిదికాదన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య



బాలక తరుణ్ (ఫైల్)

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని అవమానభారంతో తనువే చాలించాలనుకున్నాడు ఓ విద్యార్థి. ఏకంగా రైలు బండికి ఎదురెల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం టెక్కలిలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన బాలక తరుణ్ (17) అనే విద్యార్థి టెక్కలిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఇంటర్‌ఫలితాలు వెలువడడంతో తరుణ్ అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఈ అవమాన భారం తట్టుకోలేక గురువారం టెక్కలిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికిగురై తరుణ్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్పష్టమవుతుంది. తల్లిదండ్రులు బాలక కృష్ణారావు, దమయంతి చెన్నైలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలిసిమెలిసి తిరిగే తరుణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవనం నిర్మాణం



ఏలూరులో నిర్మించిన సమీకృత ఆర్థిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

### ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అకౌంట్స్ సిహెచ్‌కె.మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్‌ఎస్ఎస్ సిఇఒ బి.సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎల్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటెక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కిటెక్చరల్ బోర్డు (ఏపిఎస్‌బి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్ధతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు.

గత కట్టడాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసిలపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్దతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఇంత సూక్ష్మంగా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోని ఆర్కిటెక్ విభాగ పరిశోధన ప్రమాణాల మేరకు భవనాలతో పాటు అందులోని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు ఉత్తమ సేమలు అందించేందుకు వీలుగా కూర్చునే కుర్చీల నుండి ప్రతి ఒక్క ఫర్నిచర్‌ను నాణ్యతా ప్రమాణాల మేరకే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో భవనాలు నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వం చేపట్టి అసంపూర్తిగా మిగిల్చిన భవనాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందులోనే ఏలూరులోని సమీకృత ఆర్థిక శాఖ భవన సముదాయమని ఆయన తెలుపుతూ సుమారు 26,500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనంలో వివిధ ఆర్థిక శాఖలకు సంబంధించిన విభాగాలుఇక్కడి నుండే పనిచేయబోతున్నాయని వివరించారు. ఏలూరులో గతంలో ఖజానా, ఆడిట్, బీమా, ఇలా వివిధ విభాగాలు వేర్వేరు చోట్ల నుంచి పనిచేసేవని ఇప్పుడు వాటన్నింటినీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఒకే భవనంలో సమీకృతంగా ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల ఆయా విభాగాలు మరింత బాగా సేవలందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు.

## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

### భోగాపురంలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**విజయనగరం (భోగాపురం), ఏప్రిల్27 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సందర్భంగా అధికారులంతా తమకుఅప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి కార్యక్రమానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరతరాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభాప్రాంగణానికి సమీపంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతిఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సీఎం కార్యక్రమం జరిగే ఎ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద, శంకుస్థాపన శిలాఫలకాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

## నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడమీదుగా నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు నిర్ణయం తీసుకు న్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.వయా విజయవాడ మీదుగా నర్సాపురం-బెంగళూరు మధ్య ఈ రైళ్లు ఆయా నిర్దిష్ట సమయాల్లో నడుస్తాయన్నారు. నర్సాపురం- బెంగళూరు ప్రత్యేక రైలు (07153) మే 5 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.50 గంటలకు నర్సాపురంలో బయలుదేరుతుందన్నారు. మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు బెంగళూరు చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07514) మే 6 నుంచి ప్రతి శనివారం ఉదయం 10.50 గంటలకు బెంగళూరులో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 6గంటలకు నర్సాపూర్ చేరుకుంటుందన్నారు.రెండు మార్గాల్లో ఈ రైలు పాలకొల్లు, వీరవాసరం, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పట్టాయి, బంగార్‌పేట్, కృష్ణార్జున పురంలో ఆగుతుందని తెలిపారు.

వార్త

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు.

-విలియం బ్లేక్

# జలవివాదాలు సృష్టించకండి!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం,ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనరాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి.కీలక పదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుగానో లేక కావాలనో పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహాకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలక విషయాల్లో ఎంతో దూరదృష్టితో ఆలోచించి అనేక స్థాయిల్లో చర్చించి సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యంగా నీటి వివాదాల విషయంలో అంతులేని జాప్యానికి అవకాశమిచ్చినా నిర్ణయాలు కొంతమేరకైనా సామరస్యంగా ఉండేలా చూసుకునేవారు.మిగతా విషయాలు ఎలావున్నా నీటి సమస్య పరిష్కరించడంలో కేంద్రపెద్దలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉంది. అందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. కావేరినది జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు మధ్య జరిగిన,జరుగుతున్న వివాదాలు ప్రజల మధ్య పెరిగిన విద్వేషాలాగ్ని రగులుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ విభేదాలు పొడచూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా పోలవరం డ్యామ్ ఎత్తు విషయంలోనో, ముంపు విషయంలోనో అభ్యంతరాల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలవరం ఏ ముహూర్తాన ప్రారంభించారోకానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. ఇప్పటికీ అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి ఎగువనున్న రాష్ట్రాలు ఎప్పటికప్పుడు దానికి మోకాలొడ్డేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో శ్రీరాంసాగర్ డ్యామ్ మధ్యలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మించిన మరాఠీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనే చెప్పొచ్చు. అప్పుడు ఎందరు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా నిర్మాణాన్ని ఆపలేకపోయారు. వాస్తవంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో చిన్న,పెద్ద కలిపి నాలుగు వందల నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల్లో బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులున్నారు. ఇన్నేళ్లుగా బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు సఫలంకాలేదని చెప్పక తప్పదు. ఇప్పుడు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథకూడా భూగర్భజలాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారనిపిస్తున్నది. దీనికితోడు ఆనాటి పాలకుల పక్షపాతం, అవగాహనరాహిత్యం కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది.ఇందులో ముఖ్యంగారాయలసీమ, తెలంగాణతోపాటు ఆంధ్రలోని కొన్ని ఎగువప్రాంతాలు కూడా ఉన్నాయి.ఇప్పటికీ కరవు,దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులు అయిన కృష్ణా,గోదావరి నదులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా, బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తంచిందించి పంటలను పండించేశ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి.నేటికీ యేటాలక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు కళ్లముందే సముద్రం పాలవుతున్నది. ఇంకొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం దాదాపు నాలుగుకోట్ల ఎకరాల సాగుభూమిలో సగానికి కూడా నీరు అందించలేకపోతున్నారు. ఇందులో చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్నిజిల్లాల్లో సాగుభూమిలో ఇరవై శాతానికే నీరు అందుతుంటే మరికొన్ని జిల్లాల్లో అరవై ఐదు శాతానికిపైగా నీరు అందిస్తున్నారు. దీనికితోడు ఒకనాడు వ్యవసాయరంగంలో అత్యంతప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వరదల్లో తెగిపోయిన ఈ చిన్ననీటి వనరులకు మరమ్మతులు లేక పూడ్చేవారు లేక మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్ల పట్టాలకోసమో ఆక్రమణలకుగురై వేలాది చిన్ననీటి వనరులు కన్పించకుండాపోయాయి. రాష్ట్ర చరిత్రను పరిశీలించినా చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాతవచ్చిన విజయనగరాధీశులు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠం వేశారు.వర్షపు నీరును వృధాగా పోనీయకుండా భౌగోళికంగా ఒక క్రమ పద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న నీటికుంటలను ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగుద్వారా నీటిని మరొక కుంటలోనికి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసుకొని చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. వర్షపునీటితోపాటు నదుల ద్వారా వస్తున్న నీటిని సముద్రంపాలు కాకుండా వినియోగంలోకి తెచ్చుకుంటే తెలుగురాష్ట్రాలను సస్యశ్యామలం చేయొచ్చు. నీటి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. అన్నిప్రాంతాలకు న్యాయంజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి నీటివివాదాన్ని ఎగదోయడం ఏమాత్రం న్యాయం కాదు. నీటి చిచ్చురగిలితే ఆ తర్వాత దాన్ని ఆపడం ఎవరితరం కాదు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

ఒక నిర్ణయం తీసుకొని అమలు జరపడం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితంపై నిమగ్నమవటమే నాయకుని లక్షణం.



విలియం జేమ్స్

## ప్రజావాక్కు



### అడ్డంకులు సబబు కాదు!

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత సభలకు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డంకులు సృష్టించడం, రాళ్లు రువ్వడం తగదు. 175 అసెంబ్లీ స్థానాలకు 175 గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నారు. అలాగే 25 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ఒక సర్వే రిపోర్టు వదిలారు. ఇంకా అడ్డంకులు సృష్టిస్తున్నారంటే ప్రజల మద్దతు లేక నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న అరాచకంగా భావించాలి. ఇవే పోకడలు కొనసాగితే మొత్తం సీన్ రివర్స్ అయ్యే ప్రమాదంఉంది.ఐపాక్ బృందం కూడా పరిస్థితి ఆందోళనకరంగాఉందన్న సంకేతాలు ఇవ్వడం అధినేతకు కునుకు లేకుండా చేస్తున్నాయన్న కథనాలు వింటున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓటమిపై సమీక్షించుకుంటామన్న పాలకపక్ష నేతలు రోడ్ల మీద చొక్కాలు విప్పి వీరంగం వేయడం విచిత్రంగా ఉంది. ఇలాంటి వెకిలి చేష్టలతో గ్రాఫ్ రోజు రోజుకీ పడిపోతున్నది. అదే వాస్తవం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జనాభా భారమా? బహుమానమా?

ఐక్యరాజ్యసమితి రిపోర్టు ప్రకారం ఈయేడాది జులై నాటికి భారత్ ప్రపంచ జనాభాలో ప్రథమస్థానం పొందనుంది. ఇంతవరకూ 148కోట్ల జనాభాతో మొదటిస్థానంలో ఉన్న చైనాను పక్కకునెట్టి తానే నెంబర్ వన్‌గా నిలవబోతుంది. గతంలో ఉన్న అంచనాల మేరకు మరికొన్నేళ్లలో సాధించవలసిన రికార్డుని ముందుగానే సాధిస్తుంది. కొన్ని శతాబ్దాలుగాచైనా కొనసాగిస్తున్న స్థానాన్ని మనదేశం ఆక్రమించబోతుంది.అయితే ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొనేలాప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరంఉంది. చైనా అమలు చేసిన విధానాల వలన వాళ్ల జనాభా పెరుగుదల మందగించింది. అధిక జనాబా అందిపుచ్చుకుంటే అద్భుత అవకాశం. జారవిడు చుకుంటే అంతులేని భారం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దళితబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలోని దళిత విద్యావంతులకు దళితబంధు పథకంలో ఉన్నత విద్యలను అభ్యసించేలా, నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులను, వికలాంగులకు ఈ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి. దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉపాధి అవకాశాలలో వయోపరిమితి దాటుతున్న నిరుద్యోగ దళిత విద్యావంతులను గుర్తించి ఉపాధి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కనుమరుగవుతున్న జీవజాలం

అభివృద్ధి పేరుతో మనిషి చేపడుతున్న వివిధ కార్యకలాపాల వల్ల భూమిపై ప్రతి సంవత్సరం 4.7 మిలియన్ హెక్టార్ల అడవులు కనుమరుగవుతున్నాయి.దీనివల్ల 10లక్షల రకాల జంతు, వృక్ష జాతులు అంతం అంచున నిలబడ్డాయి. 1970-2016 మధ్య 68శాతం క్షీరదాలు, చేపలు,పక్షులు, సరీసృపాలు, ఉభయచర జీవజాతులు క్షీణించాయి. మరోవైపు అటవీ జంతువుల వ్యాపారం పెరిగింది. ఆహారం, వ్యాపారం కోసం అడవి జంతువుల్ని వాడటం వల్ల కొన్ని రకాల వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సోకుతున్నాయి. మొక్కలు పెంచడం, కాలుష్యాన్నితగ్గించడం పర్యావరణాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యం.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మార్పు రావాలి

అపార్ట్‌మెంట్‌లో అన్ని వర్గాలవారు నివసిస్తూఉంటారు. కాబట్టి అపార్ట్‌మెంట్ మనది అనే భావన అందరిలో కలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈర్ష్యా,ద్వేషభావాలు వీడి సందర్భోచితంగా మాట్లాడుకోవాలి. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఏ విషయమైన అందరితోచర్చించి,నిర్ణయం తీసుకుంటే ఏ సమస్య రాదు. నెలనెలా మెయింటెనెన్స్ అమౌంట్ ఎంత వసూలు అయింది. ఎంత ఖర్చుచేసింది వివరంగా నోటీస్ బోర్డులో పొందుపరచడం ఉత్తమ లక్షణం. ప్రతినెల మీటింగ్ పెట్టి ఏమైనా సమస్యలుంటే అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలి. అంతే కాని ఎందుకు మీటింగ్ పెట్టాలి. నోటీస్ బోర్డులో వివరాలు ఎందుకు తెలపాలి. ఖర్చు అయిన వివరాలు అందరికీ ఎందుకు చెప్పాలి అని మూర్ఖంగా ప్రవర్తించకూడదు. అపార్ట్‌మెంట్ ఒకరిదికాదు. అందులో నివసించే వారందరికీ సమాన హక్కు ఉంటుందనే విషయం మర్చిపోకూడదు.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### బైజూస్‌తో కలిగిన ప్రయోజనం ఏమిటి?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు వెచ్చించి విద్యార్థులకు టాబ్‌లు ఇవ్వడం జరిగింది. బైజూస్ సంస్థ వారి పాఠ్యాంశాలకు ప్రభుత్వం ఎంత చెల్లించిందో తెలియదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆసంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని అర్థాంతరంగా రద్దు చేసుకుంది. విద్యార్థులకు ఇచ్చిన టాబ్‌లు సాంకేతిక సమస్యలతోఎందుకూ పనికిరాకుండాపోయాయి. మరి పెట్టిన ఖర్చు వలన విద్యార్థులకు ఏమైనా ప్రయోజనం కలిగిందా. లేదంటే ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచించారా? రాష్ట్ర విద్యా శాఖ అధికారులు వివరణ ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సప్తవ్యసన సంక్షోభాన్ని నివారించండి!

**పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్ల వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా,ఆనందంగా,ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం.**



మేకిరి దామోదర్

ఏ కాలంలోని మనిషి అయినా దుర్వ్యసనాలకులోనైతే జీవితంలో బాగుపడలేదు. మనిషి జీవన వేగంలో అధిక సంపాదన, పేరు ప్రతిష్టలు లాంటి అనర్థక స్వార్థపు పోటీలో పడిపోయాడు. అవి సాధించడంలో విఫలమై ఒత్తిళ్లకు లోనవుతున్నాడు. ఆ తరువాత వ్యసనాలకు బానిసవుతున్నాడు. అలా కృంగిన మనసును సాంత్వన పరచుకోలేక బలవన్మరణాలు, ఆత్మహత్యలు ఈ దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. ఇది చివరికి జాతీయ సంక్షోభానికి దారితీస్తుందా! అనిపిస్తుంది. ఇలా వ్యసనాల బారినపడిన వారు వాటి నుండి బయటపడాలని తపన పడుతుంటారు. కొత్తవారు ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుంటారు. ఏదో తెలియని కొత్త లోకంలో విహరించాలనో, క్షణిక సుఖాల కోసమో అందమైన భ్రమల వలయంలో రకరకాల అపోహాలలో కొందరు వ్యసనపరులవుతున్నారు.ఇందులో రాజు, పేదనే తేడా లేదు. వెలుగుతున్న సిగరెట్‌కు రెండో చివర ఒక మూర్ఖుడు ఉంటాడు. అన్న ఆంగ్ల సామెత ఈ సప్తవ్యసనాల అన్నింటికి వర్తిస్తుంది. ఆ సప్తవ్యసనాలు పరస్త్రీ వ్యామోహం. పూర్వం, వర్తమానం అనే తేడా లేకుండా కాలమేదైనా మనిషిని అధఃపాతాళానికి తొక్కేసే వ్యసనం ఇది. ఈ వ్యసనంలో నాడు కథల్లో రావణాసురుడు, దుర్యోధనుడు లాంటి వారు బలికాక తప్పలేదు. నేడు ఆధునిక కాలంలో కూడా పైశాచికంగా మృగాళ్ల ర్యాగింగ్ విష సంస్కృతి, ప్రేమల పేరుతో అమానవీయ ఘటనలు, వికృత చేష్టలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. పరస్త్రీ వ్యామోహంలో పడివిలువలు, నైతికత బంధాలు, సంబంధాలు కనుమరుగైపోతున్నాయి. దేశం,రాష్ట్రం పరువు తీస్తున్నారు. కాలం మారినా ఈ విషయంలో మార్పు రాకపోగా స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా చేస్తున్నారు. పబ్బులు, క్లబ్బుల పేరుతో విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఇలా రూపాంతరం చెందిన అనేక విధాలుగా స్త్రీని ఆట వస్తువుని చేసిన విష సంస్కృతి నానాటికీ దిగజారిపోతుంది.కాలం ఏదైనా ఈ సృష్టికి మూలమైన అమ్మను, అమ్మాయిలను కాపాడుకోవడం కోసం సమాజం యావత్తు అనాగరిక విధానాలకు, ఉన్మాద విషసంస్కృతికి చరమగీతం పాడాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది.ఇక మద్యపానం ఇది మామూలుగా ఉన్నప్పుడు మాటపెగలని, మాట్లాడని మనుషులు మద్యం కడుపులో పడగానే మహా వక్తలైపోతారు. సూక్తులు వల్లించే ప్రబోధకులుగా మారిపోతుంటారు. అంతేకాదండి ఎంతటి ఘనకార్యాన్నైనా నిర్వహించడానికి మత్తులో పూనుకుంటారు. నేడు జరుగుతున్న ఘోరాలకు, నేరాలకు, దుర్మార్గాలకు, వికృత చేష్టలకు మద్యమే కారణం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్లేవేళ పౌరుషాగ్ని రగిలించడానికి మద్యపానం సేవించేవారు.నాడు దానిని 'వీర పాణం- సురాపాణం' అనేవారు. ఆనాడు మదన కథనానికి సైతం మద్యపానం సేవించారట. నాటి మద్యపానం సేవించడం లాంటి మూఢవిశ్వాసాలు పోకపోగా, అవి రూపాంతరం చెంది అన్ని అరిష్టాలకు, దుర్మార్గాలకు కారణభూతమవుతున్నాయి. నేటి ప్రజా పాలనకు మద్య ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. జనం ఆరోగ్యం గాలికి వదిలేశారు. అనారోగ్య భారతాన్ని చూడబోతున్నాం. ఈ మద్యపానం మూలంగా సమాజం, భావితరం రోగగ్రస్తంగా మారబోతుందనే స్పృహని కోల్పోతున్న విధానాల నుండిమనం మరాల్సి ఉంది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సి ఉంది.ఇక కోపం గురించి అయితే కఠినంగా, పరుషంగా మాట్లాడే వారు పూర్వంలో చాలా తక్కువగా ఉండే వారు. అంటే వేళ్లమీద లెక్కపెట్టే వాళ్లే ఉండేవారు. నేడు వాళ్లు ఎక్కువైపోయారు. కోపం కొందరికి ముక్కుమీదనే ఉంటుంది. మనిషికి కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది. కోపం ఎందరో శత్రువులను తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది. కాబట్టి



తగిన కారణం ఉంటేనే కోపాన్ని ప్రదర్శించాలి. మొత్తంగా జాతి ప్రయోజనాలను ఆశించి కోపం కనపరచవచ్చు. ఆగ్రహం, కోపం ప్రదర్శించడానికి కొన్ని మెతకకోపపు పద్ధతులు గాంధీజీస్వాతంత్ర్య పోరాటంలో ప్రదర్శించారు. సత్యాగ్రహం, మౌనపోరాటం, నిరాహారదీక్ష, సహాయ నిరాకరణలాంటివి.ఇవి వ్యక్తులకు, సమాజానికి మేలు చేస్తాయి. కోపం వ్యక్తిగతం కాకూడదు. సమాజ హితానికి తోడ్పడాలి. వ్యక్తిగతమైతే మాత్రం కోపం శాపమే. శత్రువే ఎలా అంటే చీటికి మాటికి అనవసరంగా కోపాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివారిని చావాలని శాపనార్థాలు పెట్టడం లాంటిది. ఎవరిపైనైనా విసరడానికి ఎర్రగా కాలే నిప్పుకణికలను మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే. నేడు వ్యక్తుల నుండి రాజకీయ అధినేతలవరకు ఎంత కఠినంగా, ఎంత పరుషంగా మాట్లాడితే అంత పేరుప్రతిష్టలుగా భావించేవారు. ఇలాంటి వారు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు.ఇది చాలా ప్రమాదకర పరిణామని సమాజం గుర్తించి నడుచుకోవాలి. బాధ్యులు విలువల కోసం నైతికత కోసం సమాజంలో వ్యవహరించాల్సిన బాధ్యతలను విస్మరించరాదు. ఇక ధనం ఇది పూర్వం ధనాన్ని రాజులు వారి పాలన, ప్రాభవం, వ్యసనాలు, విలాసాలకోసం పన్నుల రూపంలో వసూలు చేసి కొందరు దుర్వినియోగపరిచేవారు.ఇంకొందరు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిన వారున్నారు. అందుకే ఓ సామెత జననానుడిలో ఉంది. 'రాజుల సొమ్ము రాళ్లపాలు' అని అంటారు. నేడు కూడా 'ధనం మూలం ఇదం జగత్' అంటారు. డబ్బుంటే ఏమైనా చేయగలం. ఏదైనా సాధించగలమనే దురాశ కాలాలు మారినా రెట్టింపు అవుతుంది తప్ప తగ్గడం లేదు. ధనాన్ని సంపాదించడం కోసం పాలకులు ఎన్నో అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ధనం మనిషి జీవించడానికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉంటే చాలదా! ఆ విజ్ఞత కొరవడింది. అంతేకాదు ధనం కోసం సమాజంలో ఘోరాలు, నేరాలు, హత్యలు, అరాచకాలకు ధనం,మద్యమే ప్రధాన కారణం అవుతున్నాయి. పాలకులు అధికార పీఠంకోసం అవినీతి అడ్డదారుల్లో ధనాన్ని పోగు చేసుకొని దాచుకొని ఎన్నికలవేళ ఓట్ల కోసం పప్పుబెల్లాల్లా ఫలహారంలా జనానికి పంచి అధికారాన్ని చేపడుతున్నారు. ధనవ్యామోహంలో పడిన వారెవరైనా చివరి దశలో నీ వెంట ధనం రాదు, మంచిని మాత్రమే పెంచుకోవాలనే స్పృహతో వ్యవహరించాల్సి ఉంది. ఇలా సప్త వ్యసనాలలో ఈ ప్రధానమైన నాలుగింటితోపాటు జూదం, వేల, దండన లాంటి వ్యసనాలకు కూడా పాలకులు, పాలితులు లోనవ్వకుండా ఉండే విధానాలు రావాలి. జూదం బారిన పడిన వారి ధర్మరాజు రాజ్యాన్ని కుటుంబాన్ని కోల్పోయి అరణ్యాల పాలైనారు. అలాగే నేటి సమాజంలో పేకాట, కారు రేసులు, గుర్రపు పందేల లాంటి మొదలగు వ్యసనాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి మూలంగా సమాజం ఎన్నో అవస్థల పాలవుతుంది. అలాగే వేట, పూర్వం రాజులు వేటకు వెళ్లి క్రూర మృగాల బారి నుండి ప్రజలను కాపాడేవారు. నాడు అది వినోద వ్యసనం. కానీ నేడు ఈ వేట వ్యసనంలో పడిన ఉన్నత వర్గాలవారు వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అలా జంతువులను వేటాడి ఆహారంగా జింక మాంసాన్ని, హోదా, గౌరవంకోసం పులి చర్మా లు, గోళ్లు, ఏనుగు దంతాల వగైరా చట్ట వ్యతిరేక చర్యల్లో శిక్షలు అనుభవించిన పెద్దలున్నారు.ఆధునిక కాలంలోనూ ఇంత అనాగరిక పద్ధతులు అవసరమా? దండన పూర్వం రాజులకు రాజులకు మధ్య సామ్రాజ్యకాంక్షతో యుద్ధాలు జరిగేవి. కఠిన దండనలు ఉండేవి. అమానవీయంగా దండనలు విధించేవారు. నేడు ఎవరి మీద అయిన ఏమైనా కక్ష ఉంటే దాన్ని తీర్చుకోవడానికి అనేక పద్ధతులు పాలకులు పాటిస్తున్నారు. పాలక మిత్ర, ప్రతిపక్షాలు, వైరిపక్షాలు అన్న విభజన రేఖలు గీసి దుర్మార్గపు విధానాలను అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా దేశాల మధ్య సామ్రాజ్య కాంక్ష పెరిగిపోతుంది. దేశీయంగా పాలకులు,ప్రతిపక్షాలు వైరిపక్షాలుమధ్య కక్షసాధింపు చర్యలకు రూపాంతరం చెందిన దండనలు, శిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్ల వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది.వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను,పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా,ఆనందంగా,ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం. ●

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరగాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వంపై కొత్తగా ఆర్థిక భారంపడని డిమాండ్లనైనా ఆమోదిస్తే మంచిది.ఒకటో తారీఖులోపు ఉద్యోగులకు జీతభత్యాలచెల్లింపు, పీఆర్సీ బకాయిలు,ప్రావిడెంట్ ఫండ్‌లోన్స్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయ సమ్మతమైన వాటిని అమలు చేయాలి.పీత కష్టాలు పీతవి, సీతకష్టాలు సీతవి అన్న సామెతలా ఎవరి ఆర్థిక ఇబ్బందులు వారికి ఉంటాయి. రాష్ట్ర విభజనవేళ అశాస్త్రీయ రీతిలో పెంచి, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రయోజనాలను అందించడంలో సాకులు వెతకడం భావ్యంకాదు. గత ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలను కూడా గౌరవించాలి.లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. ఇక పాత పెన్షన్‌స్కీమ్ వంటి క్లిష్టమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పరిష్కరించుకోవాలి. రాష్ట్ర విభజన పిమ్మట రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటాపోటీగా ఇతర రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలను అధికంగానే పెంచాయి. ఫలితంగా పెన్షన్ల భారం కూడా భారీగా పెరిగిపోతుంది. ఉదాహరణకు పాతికవేల రూపాయల చిరుద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత కూడా పెరుగుతున్న కరవు భత్యాలు, పీఆర్సీల వలన యాభైవేల రూపాయల పెన్షన్ పొందే వింత స్థితి వచ్చింది. సర్వీసులో ఉండి నిధులునిర్వహిస్తున్న కాలంలో తక్కువ జీతాలు,రిటైరైన పిమ్మట రెట్టింపు జీతాలు ఇవ్వడం సహేతకం కాదు. ఇక సాధ్యం కాకపోవచ్చు. వేతన ఒప్పందాల్లో పెరిగిపోతున్న పర్సంటేజ్ విధానంతోనే ఈస్థితివచ్చింది. గతంలో ఇతర రంగాల్లో వలెనే ప్రభుత్వ ఉద్యోగులకుకూడా జీతాలు సాదాసీదాగానే ఉండేవి.అప్పుడు సమాజంలో ఉన్నత, వ్యాపార వర్గాలు నాలుగైదు ఎకరాలున్న రైతు కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆసక్తి చూపేవారుకాదు.ఇక బంట్రోతు,పోలీసు వంటి ఉద్యోగాలకు పెద్దపోటీ ఉండేది కాదు. నేడు ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఆ ఉద్యోగాలకు ఎగబడే దుస్థితి వచ్చింది.ఆనాడు కొద్ది జీతాలతో బతుకులు వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపడానికి రిటైరైన పిమ్మటజీతంలో సగంపెన్షన్‌గా ఇచ్చేవారు. స్వాతంత్ర్యం సాధించిన పిమ్మట ప్రభుత్వాలు వేతన కమిటీల సిఫార్సులతో ఉద్యోగుల జీతం, కరవు భత్యం వంటివి తరచూ పెంచుతూ స్వామికార్యం, స్వకార్యం అన్నట్లు మంత్రుల, ప్రజాప్రతినిధుల జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు కూడా ఉదారంగా పెంచుకుపోతుంటే ప్రభుత్వంపై జీతాలు, పెన్షన్ల భారం, భారీగా పెరుగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర రంగాల్లో పదవీ విరమణ చేసి ఎటువంటి పెన్షన్ సౌకర్యాలు లేని వారు ఎందరో ఉన్నారు. ఇక అసంఘటిత రంగంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికుల వంటి వారికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్యపు పెన్షనే దిక్కు. ధరలు పెరిగినప్పుడల్లా వారికి కూడా జీవన వ్యయం పెరిగిపోతుంది కదా. ప్రభుత్వంపై భారంఅంటే మంత్రుల, అధికారుల సొంత సొమ్ము కాదు. పన్నుల రూపంలో మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, పన్నుల భారం ప్రజానీకం భరించలేని తారాస్థాయికి చేరాయి. అసలు ఇది ప్రభుత్వం,ఉద్యోగులు మాత్రమే కాదు, ప్రజలసమస్యలు కూడా. ఇటువంటి వాటిపై మన ప్రతిపక్షాలు సమగ్రంగా చర్చించుకోకుండా, సంఘటిత వర్గాల ఆందోళనలకి బేషరతు మద్దతు ఇస్తూ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రి మెడలో వంచామని భావిస్తుంటాయి గానీ సమస్య జటిలమై మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అదనపు భారాలతో వంగేది,కుంగేది, సామాన్య ప్రజానీకమే. నేడు దేశంలో ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరుగుతుంటే ఆర్థిక అసమానతలు, అశాంతి, పాశ్చాత్య విలాస సంస్కృతి పెరిగిపోతుంది. కనుక మొదట ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉంటూ తమ అదనపు ఆర్థికసౌకర్యాలను తగ్గించుకొని క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలపై మళ్లీ పన్నుల వడ్డింపు లేని విధంగా హేతుబద్ధంగా సమస్యను పరిష్కరించుకోవాలి. ●

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి యేటా ఏప్రిల్ 28న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్‌కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని గల్ఫ్ అమరుల దినోత్సవం (గల్ఫ్ మార్టియర్స్ డే)గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దులలో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లే వారు 95శాతం ఒంటిరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనంవలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. బతుకు తెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు వివిధ కారణాలతో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యవాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం,భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహికి జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడం లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్‌గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20నవంబర్ 2019లో లోక్‌సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా 15,022, యుఏఈ 9,473, కువైట్ 3,580, ఒమాన్ 3009, ఖతార్ 1,611, బహరేన్ 1,235 మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు



స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెబర్ 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాల్లో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతిచెందారు. సౌదీ అరేబియా 683, యుఎఈ 370, కువైట్ 195, ఒమాన్ 94, ఖతార్ 60, బహరేన్ 44, ఆరు గల్ఫ్‌దేశాలలో 1,446 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్‌లోనే 61శాతం సంభవించాయి. ఇదిలావుండగా గత మూడేళ్లలో నేపాల్ 27,ఫిలిప్పీన్స్ 153,మలేసియా 76,సింగపూర్ 55 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 మంది ప్రమాద పరిహార కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కువైట్ 142, ఒమాన్ 127, సౌదీ అరేబియా 85, ఖతార్ 41, యుఎఈ 24 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విదేశాల్లో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021లో లోక్‌సభకు తెలిపింది. సౌదీ అరేబియా 1,154, యుఎఈ 894, కువైట్ 668, ఒమాన్ 551, బహరేన్ 200, ఖతార్ 109, ఆరు అరబ్ గల్ఫ్‌దేశాలలో 3,576 మంది కొవిడ్‌తో చనిపోయారు. అన్నిదేశాల మొత్తం మరణాలతో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతిచెందారు.2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాలకాలంలో 125దేశాలలో మృతిచెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది.వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్ రికార్డుల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్‌దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1600 మంది తెలంగాణ వలసకార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలలతరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు.గల్ఫ్‌దేశాల ఆస్పత్రుల మార్చురీలలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జిఓ నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా అందింది.తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో సిఎం ప్రకటించిన విధంగా గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నారై పాలసీ ఏర్పాటు చేయాలని,ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ ప్రవాసీ మిత్ర అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ●

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాహశీల్దార్

ఆలమూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో గల పోలింగ్ కేంద్రాలను గురువారం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తాహశీల్దార్ ఐపీ శెట్టి పరిశీలించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో మండలంలో గల 62 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మార్పులు చేర్పులను పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు తాహశీల్దార్ తెలిపారు. తాహశీల్దార్ వెంట ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



రాజమండ్రిలో వాణిజ్య పన్నుల శాఖపై

# మంత్రి బుగ్గన సమీక్ష

రాజమహేంద్రవరం 27, ప్రభాతవార్త : జీఎస్టీపై అధికారులు, సిబ్బంది మరింత అవగాహన పెంచుకోవాలని ఆదేశించిన ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పలు వస్తువులపై విధిస్తున్న పన్నుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జిల్లాలో పన్ను వసూళ్ల తీరును ఆరా తీసిన మంత్రి కమర్షియల్ టాక్స్ శాశ్వత భవనాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని కోరిన అధికారులువాణిజ్య శాఖ కార్యాలయం కొరకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపితే తగు చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించిన మంత్రి బుగ్గన హాజరైన హెూం మంత్రి తానేటి వనిత, రాజమండ్రి ఇన్ ఛార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ. వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు.

## మాజీ సర్పంచ్ వెంకన్న పెద్దకార్యంలో పాల్గొని నివాళులు అర్పించిన నేతలు

7 లో..





పెండింగ్ లో వున్న భూ సేకరణ పనుల పురోగతిని వేగవంతం

# చెయ్యాలి

**జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్**

రాజమహేంద్రవరం ఏప్రిల్ 27, ప్రభాతవార్త బ్యూరో : జిల్లా లో భూ సేకరణ ప్రక్రియకు సంబందించి పెండింగ్ లో వున్న పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భూసేకరకు సంబంధించి పలు అంశాల పై రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ రవాణా శాఖకు సంబంధించి రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిధిలో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్, ఆటో టెస్టింగ్ సంబంధించి భూ సేకరణ చేపట్టాలని రెవిన్యూ అధికారులు ఆదేశించారు.

- మిగతా 7లో..

# గో సేవ చేస్తే విశేష పూజలు చేసినట్టే

- అమ్మకు మించిన దైవం లేదు
- కిమ్స్‌లో చాగంటి ప్రవచనాలు



అమలాపురం రూరల్, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త) యావత్ సృష్టిలో గో సేవకు మించిన సేవ మరొకటి లేదు. గోవుకు సేవ చేస్తే విశేష పూజలు చేసినట్టే.. అలాగే ఈ సృష్టిలో అమ్మకు మించిన దైవం కూడా మరొకటి లేదు. అమ్మకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తే ముల్లోకాల దేవుళ్ళను పూజించినట్టే అంటూ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు సభికులను ఎంతగా ఆకట్టుకున్నాయి. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. కిమ్స్ అధినేత చైతన్య రాజు కుటుంబ సభ్యులు చాగంటి కోటేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చాగంటి చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు సభికులను కట్టిపడేసాయి. నిత్యం గోవుకు సేవ చేస్తే అంతకు మించిన హెూమాలు, విశేష పూజలు మరొకటి లేవన్నారు. గోసంరక్షణ గొప్పతనాన్ని వివరించేందుకు వెంకటేశ్వర స్వామి కలియుగ దైవంగా అవతారమెత్తారని చాగంటి వివరించారు. గోవును పూజించాలంటూ ఎన్నో

- తరువాయి 7లో..

రోగులకు మానసిక,మనోధైర్యం ఇచ్చే నర్సుల పాత్ర

# నిర్వచనీయం

- ఎంపి వంగా గీత
- అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నర్సింగ్ కాన్ఫరెన్స్

కాకినాడ బ్యూరో ,ఏప్రిల్ 27,(ప్రభాతవార్త) : రోగులకు మానసిక,మనోధైర్యం ఇచ్చే నర్సుల పాత్ర నిర్వచనీయమనీ, వారిని అభినందించటం అందరి కర్తవ్యమనీ కాకినాడ పార్లెమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాధ్ పేర్కొన్నారు. కాకినాడ అపోలో హాస్పటల్ వారు రాష్ట్రంలోనే మొదటిసారి నర్సింగ్ కాన్ఫరెన్స్ స్థానిక డి కన్వన్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎంపి వంగా గీతా విశ్వనాథ్,పాల్గొన్నారు. డిఎంహెచ్ ఓ డాక్టర్ రమేష్, ఇండియన్ రేసుస్టేటన్ కౌన్సిల్ ఫెడరేషన్ ఛైర్మెన్ ఎస్.ఎస్ చక్కరరావు, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎన్‌ఎస్పిసియాలజీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ ఎస్ కామేశ్వరరావు,

- మిగతా 7లో..



భగీరథ మహర్షి పట్టుదల

# అందరికీ స్ఫూర్తిదాయకం

- భగీరథుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన
- జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత



రాజమహేంద్రవరం ఏప్రిల్ 27 ప్రభాత వార్త : సాధించాలనే పట్టుదల, నమ్మకం, తన కఠోర తపస్సుతో జీవకోటికి ప్రాణాధారమైన గంగను దివి నుంచి భువి తెచ్చిన భగీరథ మహర్షి మన అందరికీ స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత లు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని కలెక్టరు మాధవీలత, జాయింట్ కలెక్టరు తేజ్ భరత్ జిల్లా అధికారులతో కలసి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వ జీవకోటికి ప్రాణాధారమైన పవిత్ర గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన మహనీయులు అపర భగీరథుడు అన్నారు. భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహానుభావుడన్నారు.

- మిగతా 7లో..

కొవ్వాడ గ్రామంలో మూడు కోట్లతో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్,ఏప్రిల్27(ప్రభాతవార్త): రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో 3 కోట్ల నిధులు తో సిసి రోడ్లు, వాటర్ ట్యాంక్ డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ వంటి పలు అభివృద్ధి పనులకు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన , ప్రారంభోత్సవం

- తరువాయి 7లో..



జీవ నియంత్రణ పద్ధతులతో

# రూగోజ్ తెల్లదోమకు అడ్డుకట్ట



కాకినాడ ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో : జీవ నియంత్రణ పద్ధతులతో సమగ్ర సస్యరక్షణ ద్వారా కొబ్బరి, పామాయిల్ తోటల్లో రూగోజ్ తెల్లదోమను అరికట్టొచ్చని.. దీనివల్ల రైతుకు, పర్యావరణానికి మేలు జరుగుతుందని అంబాజీపేట ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. ఎన్‌బీవీ

- మిగతా 7లో..



## సోమిశెట్టి ఫౌండేషన్ సేవలు
# అభినందనీయం

**మామిడికుదురు.ఏప్రిల్27 ప్రభాతవార్త** : ప్రముఖ పారిశ్రామిక వేత్త సోమిశెట్టి ల్యాండ్ మార్క్ అధినేత సోమిశెట్టి ఆంజనేయులు, నాగలక్ష్మి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని నగరం గ్రామ సర్పంచ్ జాలెం రమణకుమారి పేర్కొన్నారు.నగరంలో జాతీయ రహదారి 216 ప్రక్కన ఉన్న లక్ష్మీ ఆంజనేయం మెడోస్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ గురువారం ప్రారంభించారు. ఈ చలివేంద్రం వద్ద ప్రతీ రోజూ చల్లని మజ్జిగను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో సోమిశెట్టి ఆంజనేయులు, సోమిశెట్టి శ్రీనివాస్,సోమిశెట్టి సూరిబాబు,రామిశెట్టి సత్యనారాయణ, ల్యాండ్ మార్క్ మేనేజర్ ఎల్.జనార్దన్, టి.డి.పి.గ్రామశాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు, ఎంపీటీసీ జాలెం అనూష కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో పీఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్
# ప్రారంభోత్సవం



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : దక్షిణ భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఫైన్ జ్యూవెలరీ బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెల్స్, మును పెన్నడూ చూడని అత్యుత్తమ శ్రేణి, అతిపెద్ద బ్రైడల్ డిజైనర్ డైమండ్, గోల్డ్, పోల్కి, ఆభరణాల కలెక్షన్ ను ప్రదర్శిస్తూ రాజమహేంద్రవరంలో తన కొత్త స్టోర్ను గురువారం ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలో పీఎంజే 28వ స్టోర్. బ్రాండ్ యొక్క విస్తరణ ప్రణాళికలలో భాగంగా ఏపీలో ఇది 15వ స్టోర్. ఈ స్టోర్ను పీఎంజే జ్యూవెల్స్ డిటుహెచ్ వర్టికల్ హెడ్ రామిరెడ్డి తో పాటు రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవి లత, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. వారికి అభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవం అంతా పీఎంజే నమ్మకమైన కస్టమర్లతో ఎలైట్ షోరూం అంతా కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో డిటు హెచ్ వెర్టికల్ హెడ్ పీఎంజే జ్యువెల్స్ రామిరెడ్డి, రాజమహేంద్రవరం స్టోర్ హెడ్ పీఎంజే జ్యువెల్స్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరుని
# గ్రామోత్సవం

**అమలాపురం,ఏప్రిల్27,ప్రభాతవార్త** : అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. మూడు రోజులపాటు జరుగుచున్న అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజు గురువారం సుదర్శన హెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం ఘనంగా జరిగాయి.కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు),ఎం.డి. కె.రవి కిరణ్ వర్మ,ఇ.డి కె.శశి కిరణ్ వర్మలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం వేంకటేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.పలువురు భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రవచన సార్వభౌమ బిరుదాంకితులు,బ్రహ్మశ్రీ డా.చాగంటి కోటేశ్వర రావు తమదైన శైలిలో దివ్య ఆధ్యాత్మిక ప్రవచనాలతో భక్తలను మంత్ర ముగ్ధులను చేశారు. తదుపరి ఆశీర్వచనము, పండిత సత్కారం కార్యక్రమములతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి.




# రైతు ఉత్పత్తుల సంఘాలు కీలకం



**అమలాపురం,ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా పంట ఉత్పత్తుల విక్రయాలతో పాటు వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకం కానున్నాయని జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జున రావు అన్నారు. అమలాపురం జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఇందులో భాగంగా రుగోస్ తెల్ల దోమ నివారణ చర్యలు, జీవ నియంత్రణ యాజమాన్య పద్ధతుల గురించి, ఫుడ్ ప్రోసెసింగ్ ద్వారా అవలంబించే పథకాలు,రాయితీల గురించి ఆయన వివరించారు.రైతులు ఆర్థిక సుస్థిరత చేకూర్చే దిశగా,వ్యవసాయాన్ని లాభదాయకం చేసేందుకు గాను ఎఫ్పీవోలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని,ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఆదాయ మార్గాలు చూపుతుందని వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు దేవాలయాల వద్ద కొబ్బరి కాయలు టెండర్లు వేయాలయని,దీనికి గాను ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు.రుగోస్ తెల్లదోమ నివారణకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు రైతులందరి చేత సంఘటితంగా యాజమాన్య చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వరరావు,జిల్లా పౌర సరఫరా అధికారి సుధా సాగర్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రాధాకృష్ణ, రైతు సంఘాల డైరెక్టర్లు సి ఇ ఒ లు,ఉద్యాన అధికారులు, ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## గోకవరం మండలంలో
# భారీగా అక్రమ మట్టి తరలింపు






**గోకవరం ఏప్రిల్ 27 (ప్రభాత వార్త )** : గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ శివారు నుండి గత పది రోజుల నుండి అక్రమంగా మట్టి త్రవ్వి లేఔట్లకు, ఇటుక బట్టీలకు తరలించి మట్టి మాఫియా సొమ్ములు వెనకేస్తున్నారు. ఈ తరలింపు వెనుక ఒక బడా నాయకుని అండదండలు ఉన్నట్లుగాపేరు చెప్పుకొని మట్టి దందా వ్యాపారం చేస్తున్నారు. దీనిపై ప్రశ్నించగాపర్మిషన్ లేకపోయినా పర్మిషన్ ఉన్నాయని, రెవెన్యూ పంచాయతీ సంబంధిత అధికారులు పర్మిషన్ ఇచ్చారని, బహిరంగంగాచిన్న అట్ట ముక్కపై పంచాయతీ స్టాంపు వేయించుకుని రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్నారు. గ్రామస్తులు అధికారులను ప్రశ్నించగా రోడ్లసైడ్ బెర్మ్ వేసేందుకు గ్రావెల్ పర్మిషన్ ఇచ్చామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. కానీ సైడ్ బెర్మ్ కి గ్రావెల్ తోలకుండా మట్టిని ఆ కారణంతో బట్టీల స్టాక్ పాయింట్లకు తరలిస్తున్నారన్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ, చోద్యం చూస్తున్నారు. అదే మాదిరిగామండలంలోని పలుగ్రామాలలో చీకటిదందా రాజ్యమేలుతోంది.మట్టి మాఫీను ప్రశ్నిస్తే బెదిరింపులకుగురిచేస్తున్నారని, అక్రమ కేసులతో భయబ్రాంతుల కుగురిచేస్తారనేభయం తోఎవరూవారిని ఆపేందుకు సాహసించడం లేదనిప్రజలమాటలలోతెలుస్తుంది.అలాగే ఏజెన్సీ ప్రాంతమైన సూరంపాలెం ప్రాజెక్ట్ నుండి పంటలకు వెళ్లే సాగునీటి కెనాల్ ను సైతం తవ్వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఫోన్ చేసినా నిర్లక్ష్య వైఖరిఅవలంభిస్తున్న రనితెలుపుతున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టిసారించి తగుచర్యలుతీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని పూర్తిచేసే దమ్ము
# ఈ ప్రభుత్వానికి ఉందా

**ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి టిడిపి నేతల సవాల్**



**కొత్తపేట ఏప్రిల్ 27(ప్రభాత వార్త)** : బ్రిటిష్ కాలం నాడు 18 వ శతాబ్దంలో 1898 లో నిర్మితమైన కొత్తపేట తహసిల్దార్ కార్యాలయం స్లాబ్ కూలిపోయి నాలుగేళ్లు కావస్తోంది.. 2018 చివరలో కూలిన స్లాబ్ పునర్నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం రూ. 15 లక్షలు నిధులు మంజూరు చేసింది..వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్లాబ్ పునర్ నిర్మాణం గురించి పట్టించుకోకపోవడంతో నిధులు మరిగిపోయాయి..స్లాబు పైకప్పును తొలగించి కలప తదిత వాటిని విక్రయించేసారు.. స్లాబ్ నిర్మాణాన్ని మరిచారు. కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధిలో ముందున్నామని పదేపదే ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గారు నియోజకవర్గ కేంద్రం కొత్తపేటలో తహసిల్దార్ కార్యాలయ స్లాబ్ ను పూర్తి చేయడం మీకు సాధ్యం కావడం లేదు..అభివృద్ధిని మాటల్లో చూపడం తప్ప చేతల్లో లేదన్నది వాస్తవం.. మండల పరిధిలో రెవిన్యూ, ట్రెజరీ పనులు నిమిత్తం వచ్చేవారికి రెవెన్యూ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో, నాలుగేళ్లుగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే సత్తా తెలుగుదేశం ప్రభుత్వానికే ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత చేసి చూపించి సత్తా నిరూపిస్తాం...ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను,. బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధర్నాల రామకృష్ణ ,బండారు సత్తిబాబు ముత్యాల బాబ్జి, గుబ్బల మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, అద్దంకి చంటిబాబు, పెనుమళ్ళ అన్నవరం, చోడపనిడి భాస్కరరావు,చోడపనిడి బాబు, ముద్రగడ సుబ్బారావు, కడలి పార్థసారథి, కముజు గోపి,బూసి విష్ణు, నిమ్మకాయల చిన్నయ్య నాయుడు,జోగి సత్తిబాబు, పప్పుల ఏసు,, అన్య%శీ% మునిష్, ములగలేటి బంగారం టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఇంటర్లో అత్యధిక
# మార్కులు సాధించిన 'భవ్య దత్త శ్రీ'

**ఆనందోత్సాహంలో కుటుంబ సభ్యులు**



**అంబాజీపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : సీనియర్ ఇంటర్ బైపీసీ గ్రూపులో 990 మార్కులు సాధించి మంచి ఫలితం సాధించిన జయను భవ్య దత్త శ్రీ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అంబాజీపేట మండలం గంగలకురు గ్రామానికి చెందిన జయను బుల్లియ్య నాయుడు,విజయలక్ష్మి ల కుమార్తె భవ్య దత్త శ్రీ అమలాపురంలోని ఆదిత్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణురాలైన భవ్య దత్తశ్రీ ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా భవ్యదత్త శ్రీ మాట్లాడుతూ ఎల్కేజీ నుండి 8వ తరగతి వరకు అంబాజీపేట గాయత్రి పబ్లిక్ స్కూల్లోనూ, 9,10 తరగతులను అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ విద్యనభ్యసించానని తెలిపింది. సీనియర్ ఇంటర్లో 990 మార్కులు సాధించానని తెలిపింది. కళాశాల అధ్యాపకుల గైడేన్స్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపింది. బీటెక్ చేసి ఇంజనీరింగ్ పూర్తి చేయడమే లక్ష్యమని, తన అన్న ఇప్పటికే బీటెక్ పూర్తి చేశాడని భవ్య దత్త శ్రీ తెలిపింది.




## పాఠశాలల స్థితిగతులు, మౌలిక వసతులను ప్రత్యేక యాప్‌లో
# నమోదు చేయాలి..

**ఎంఈఓ కనకదుర్గ**

**అంబాజీపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : పాఠశాలల స్థితిగతులు, మౌళిక వసతులు, మంచినీటి సదుపాయం,టాయిలెట్స్, వంటశాల,ప్రహారీ గోడ తదితర అంశాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని ఎంఈఓ జేవి కనకదుర్గ ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు.అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల సామాజిక తనిఖీపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కనకదుర్గ మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు ఫైనల్ పరీక్షల మార్కులను సిద్ధం చేసి ప్రోగ్రెస్ రిపోర్టులు తయారు చేయాలన్నారు. వర్క్ బుక్ తదితర పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 29వ తేదీలోగా పేరెంట్స్ కమిటీతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాలను ఉపాధ్యాయులు తప్పక పాటించాలని, వేసవి సెలవుల్లో ఫోన్ లకు అందుబాటులో ఉండాలని సూచిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ బివివి.సుబ్రమణ్యం,డీఆర్పీ సీహెచ్.వి.వి.సూర్యలక్ష్మి, ఉర్దూ ఏ ఎం ఓ సయేద్ మొయిన్, సీఆర్పీలు పి.గోవిందరాజు, టి.నాగరాజు, టి.సత్యనారాయణ,ఎం.దుర్గారావు, ఎన్. వెంకటేష్, డి.ఎస్.రామకృష్ణ, జీవీఎల్.దేవి తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి మండలంలో జిల్లా
## జాయింట్ కలెక్టర్ పర్యటన



**పెదపూడి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ బుధవారం పెదపూడి మండలంలో పర్యటించారు. కరకుదురు, దోమాడ గ్రామాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల ( ఆర్.బి.కె)ను సందర్శించి వాటి ద్వారా రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న ఆర్ బి కే ల ద్వారా ధాన్యం కొనుగోలు విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోవచ్చునన్నారు. అదేవిధంగా పెదపూడి లోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ సందర్శించారు. అక్కడి రిజిస్టర్లను తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న శాశ్వత బూహక్కు, భూ రక్ష పథకం కార్యకలాపాలలో భాగంగా దోమాడలో జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ పనులను జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పరిశీలించారు. నిర్దేశ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర భూ సర్వే పనులను పూర్తిచేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

## అభివృద్ధి,సంక్షేమానికి
# ప్రభుత్వం ప్రాధాన్యత



**రాజానగరం ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)** : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందనీ,నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజలకు మేలు చేస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీసి,ఆందరికి ఆందేలా చర్యలు తీసుకుంటామన్నారు.కొత్త తుంగపాడు గ్రామంలో 3.74 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసామన్నారు.అందులో భాగంగానే జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా 48 లక్షల రూపాయలతో ఓవర్హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని తద్వారా ప్రతి ఇంటికి కొళాయిల కనెక్షన్ ఇచ్చి తాగు నీటిని అందిస్తున్నామన్నారు గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను నాడు నేడు పథకంలో భాగంగా 17 లక్షల రూపాయలతో ఆధునికరణ పనులు చేపట్టమన్నారు. గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో వివిధ చోట్ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాసంశెట్టి.పెద్ద వెంకన్న మందారపు.వీర్రాజు,గంగిశెట్టి. సోమేశ్వరరావు,వేమగిరి కృష్ణ,గండి నానిబాబు, సర్పంచ్ కోలపాటి.వెంకన్న ఎంపిటిసి లక్ష్మీపతి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## గో సేవ చేస్తే విశేష పూజలు చేసినట్టే

శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. అలాగే ఈ సృష్టిలో అమ్మకు మించిన దైవం కూడా మరొకటి లేదన్నారు. ప్రేమ అనే పదం అమ్మ నుండి పుట్టిందని, అమ్మకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తే ముల్లోకాల్లోని దేవుళ్లను పూజించినట్టే అన్న విషయాన్ని ప్రతీ ఒక్కరు గుర్తించాలని ఆయన వివరించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలకు చాలామంది ఆకర్షితులు కావడంతో ఆయన కిమ్స్ కు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న భక్తులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## పెండింగ్ లో వున్న భూ సేకరణ పనుల పురోగతిని వేగవంతం చెయ్యాలి

రాజమహేంద్రవరంలో అనువుగా ఉన్న 4 ఎకరాలు భూమి సిద్ధంగా ఉందని, కొవ్వూరులో భూసేకరణ చేయాల్సిందని ఆర్డీఓ వివరించారు. లాలా చెరువు దివాన్ చెరువు పై వంతెనల నిర్మాణం కొరకు భూసేకరణకు సంబందించిన డి.పి.ఆర్ డాక్యుమెంట్ సమర్పించాలన్నారు. నిర్మాణంలో ఉన్న మోరంపూడి ఫ్లైఓవర్ డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత సృష్టి డెవలప్మెంట్ కంపెనీ ప్రతినిధులు సమావేశాలకు హాజరై ఎప్పటికప్పుడు వాస్తవ ప్రగతి నివేదిక సమర్పించాలన్నారు. రోడ్లు రహదారులు ఆధ్వర్యంలో ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా రాజానగరం నుండి సామర్లకోట వరకు నిర్మిస్తున్న 30 కిలోమీటర్ల రహదారి అభివృద్ధి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఎన్ టి హెచ్, ఆర్ అండ్ ఆర్, భూ సేకరణ, టెంపుల్ షిఫ్టింగ్ వంటి పెండింగ్ అంశాలు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిని, (ఆర్ అండ్ బి) ఏపీఆర్ డి సి ఈ ఈ ఏ శ్రీకాంత్, డి ఈ పి. భాస్కర రావు, ఏ డి సర్వే లక్ష్మణరావు, రాజానగరం రంగంపేట తాసిల్దారులు పవన్ కుమార్, వి అమ్మాజీతదితరులు పాల్గొన్నారు.


## "వెంకన్న" కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు



**అంబాజీపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** : అంబాజీపేట కొర్లపాటివారి పాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఆలయ ప్రాంగణంలో వేసే పెళ్లి పందిరికి గురువారం పందిరి రాట ముహూర్తం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు మాట్లాడుతూ ఈనెల 30న రాత్రి శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని, మే 01న స్వామి వారి తీర్థం జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకన్న పెద్దకార్యంలో పాల్గొని నివాళులు అర్పించిన నేతలు

**ఆలమూరు ఏప్రిల్ 27 ప్రభాత వార్త** : ఆలమూరు మండలం మూలస్థానం అగ్రహారం గ్రామంలో గురువారం మాజీ సర్పంచ్ సలాది వెంకట్రావు (వెంకన్న ) పెద్దకార్యం కార్యక్రమం జరిగింది. పలు ప్రాంతాల నుండి వచ్చిన పలువురు నాయకులు సలాది తనయుడు కొత్తపేట నియోజకవర్గ జనసేన యువ నాయకుడు సలాది జయప్రకాశ్ నారాయణ (జేపీ )ని పరామర్శించారు.జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాసు, బీజేపీ నేతలు సలాది రామకృష్ణ, గంధ్రోతు వీరగోవిందరావు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, ఆత్రేయపురం మండల అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు, ఆకుల శ్రీనివాస్ పలువురు నాయకులు పెద్దలు పాల్గొని పుష్పాలతో ఆయన చిత్రపటానికి నమస్కారించుకుని స్మరించుకుంటు నివాళులు అర్పించారు. సమాజంలో మార్పు కోసం పరితపించిన మంచి మనిషి ప్రజా నాయకుడని గ్రామభివృద్ధికి నిరంతరం ఎనలేని సేవల్ని అందించిన మహానుభావుడని గుర్తుచేసుకున్నారు.



### ఏక పక్ష నిర్ణయాలు పై

# కౌన్సిల్ మండి పాటు

### అధికారుల తీరు పై అధికార పక్షం ధ్వజం





**కోనసీమ బ్యూరో, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** : అసిస్టెంట్ ఇంజనీరు బాధ్యత లు టాప్ ఇన్స్పెక్టర్ చేస్తున్నాడు అంటూ అధికార పక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడంతో ప్రతిపక్షాలు గొంతూ కలపడంతో అమలాపురం కౌన్సిల్ సమావేశం రసభాస గా మారింది. అమలాపురం పురపాలక సంఘంలో గురువారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి అధ్యక్షత వహించారు. రసవత్తరంగా సాగింది. సమాశం ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉండ్రు బుల్లియ్య ఇటీవల మరణించగా వారి ఆత్మకు శాంతి కోరుతూ సంతాపం తెలియజేయాలని సభ్యులను కోరగా అందరూ వెంటనే లేచి నిలబడి రెండు నిముషాలు మౌనంపాటించారు. సమావేశం ప్రారంభం అవ్వగా గాంధీ నగర్ లో వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభించి మా 20 వ వార్డు ఏ వి ఆర్ నగర్ లో ఎందుకు ప్రారంభించలేదంటూ జనసేన కౌన్సిలర్ తిక్కా సత్య లక్ష్మీ ప్రశ్నించారు. దీనిపై వైసీపీ కౌన్సిలర్ దొమ్మేటి రాము మా అనుకూలం బట్టి చేస్తాం అనడంతో జనసేన కౌన్సిలర్లు దీటుగా నిలబడ్డారు. దాంతో వైసీపీ కౌన్సిలర్లు మరింత ఆగ్రహం వ్యక్తం చేసారు. దింతో ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను అంతే స్థాయిలో ఎదురు దాడికి దిగారు.ఉరుము ఉరుమి మంగళం మీద పడ్డట్టుగా ఈ సమస్య తిరిగి అధికారుల్ని ప్రశ్నించడంతో బదులు ఇవ్వలేక తడ బడ్డారు ప్లంబర్ చిన్ని ని విధుల నుండి ఎందుకు తొలగించారని ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను వివరణ కోరగా, ప్లంబర్ చిన్ని అనేక తప్పులు చేశాడని, ఏక పక్షంగా తొలగించారని, అతని తో ఎవరు తప్పులు చేయించారో వారిపై కూడా చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా ఉందని గొవ్వాల రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాప్ ఇన్స్పెక్టర్ విధుల ఏమిటని, ఏఈ ఉండగా టాప్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జ్ ఏమిటని అధికారుల పై మట్టపర్తి నాగేంద్ర ధ్వజమెత్తారు. అతను ఏమిటో అతనికి చెప్పాలన్నారు. జనసేన కౌన్సిలర్ లతో పాటు అధికార సభ్యులు మట్టపర్తి నాగేంద్ర, గొవ్వాల రాజేష్ డిమాండ్ చేశారు. కమీషనర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అమలాపురం రక్షిత మంచినీటి ప్రాజెక్టులు ప్రస్తావన రాగా కమిషనర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ మంత్రి విశ్వరూప్ అపర భగీరధుడు అని, అమలాపురం పట్టాణానికి ఆయన తీసుకువచ్చిన మంచినీరు ప్రాజెక్టులలో మూడు ఓ హెచ్ అర్ లు నిర్మాణం లో ఒకటి నిర్మాణం జరుగుతోందని, వచ్చే ఏడాది మరో రెండు పూర్తి చేస్తామన్నారు. మంత్రి విశ్వరూప్ అపర భగీరధుడు అంటూ కమిషనర్ కొనియాడారు. వెంటనే వైసిపి కౌన్సిలర్లు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ విధంగా సాగిన సమావేశంలో పట్టణం లో అభివృద్ధి పనులకు ఆమోదం లభించాయి. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు, అధికార వైసిపి కౌన్సిలర్లు, టిడిపి, జనసేన ప్రతిపక్ష కౌన్సిలర్లు, కమీషనర్ వి. అయ్యప్ప నాయుడు. డి ఇ , ఏఇ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రోగులకు మానసిక,మనోధైర్యం ఇచ్చే

# నర్సుల పాత్ర నిర్వచనీయం

రిజిస్టర్ డైరెక్టర్ నర్సింగ్ ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ కౌన్సిల్ డాక్టర్ బి వల్లి,అపోలో హాస్పిటల్స్ కలకత్తా డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ కెప్టెన్ మధుకర్ రే తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కాకినాడ అపోలో యూనిట్ సీఈఓ ఐ వి రమణ మాట్లాడుతూ ఈ నర్సింగ్ కాన్ఫరెన్స్ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా కాకినాడ అపోలో హాస్పిటల్ లో నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశ్యం నర్సులు అవగాహన తీసుకురావాలనీ ముఖ్యంగా ఇన్ఫెక్షన్ కంట్రోల్,ప్రివెన్షన్ పద్ధతుల గురించి తెలియ చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించించడం జరుగుతుందని తెలిపారు. అపోలో కాకినాడ డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ పి పి చటర్జీ మాట్లాడుతూ డాక్టర్స్ చేసే ట్రీట్మెంట్ లో నర్సులు ముఖ్య పాత్ర వహిస్తారని పేర్కొన్నారు. నర్సెస్ యొక్క అభినయ అంగీకారాలు ముఖ్యపాత్ర వహిస్తాయి. పేషెంట్స్ ను గమనిస్తూ నిరంతరం వారికి కావలసిన అన్ని వైద్య అవసరములు తీర్చవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎస్ చక్కరావు మాట్లాడుతూ నర్సింగ్ విభాగం వైద్యరంగంలోనే ముఖ్యమైన విభాగమని. నర్సులు తమ యొక్క ముఖ్య సమయం అంతా రోగులు ఆరోగ్యవంతులు అవ్వడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపి వంగా గీతా మాట్లాడుతూ నర్సులు ఎటువంటి విపత్తులు వచ్చినా సరే నిరంకుశంగా తమ యొక్క సేవలో అందించారని, రోగులకు మానసిక మనోధైర్యా నిస్తారని తద్వారా రోగులు తమ యొక్క అనారోగ్యం నుంచి తొందరగా కోలుకోవడానికి దోహదపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్రం నలుమూలల నుండి 500 మందికి పైగా నర్సులు పాల్గొన్నారని అపోలో యాజమాన్యం పేర్కొన్నారు.

### కొవ్వాడ గ్రామంలో మూడు కోట్లతో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటికి, రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్య ఇస్తుందన్నారు. ఆనంతరం జనసేన పార్టీ నుండి సుమారు 50 మంది వైసీపీ పార్టీ లోనికి చేరారు. వైసీపీ పార్టీ కండువాలు కప్పి వారిని ఎమ్మెల్యే కన్నబాబు పార్టీలోకి స్వాగతించారు. సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలోకి వచ్చామన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీగోపిశెట్టి పద్మజ బాబ్జి, సర్పంచ్ కోటిపల్లి ఉమా సతీష్, ఉప సర్పంచ్ తోటకూర శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సుధీర్, దామెర రంగా, సన్నీ, రవి,జాన్ ప్రభాకర్, గరగ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### - ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



**రావులపాలెం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)** : కాకినాడలో ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో బహుమతులు గెలుచుకున్న రావులపాలెం విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల కాకినాడలో జరిగిన పోటీల్లో అండర్ 12, అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో మంచి ప్రతిభను కనబరిచి రావులపాలెంకు చెందిన పలివెల ఈశాశ్రీ, భట్నావిల్లి సేతు సూర్య కార్తిక్, మెండ వివిక్త దేవి గోల్డ్ మెడల్స్ సాధించగా, కర్రి శాన్వి రెడ్డి, పట్టా జస్వంత్, బద్దా వీర వేణి, మెండ సూర్య ఫణిందర్, కర్రి జిత్విన్ రెడ్డి, బొక్కా లతిక్, టి.ఎల్. సందీప్ కిరణ్, నాగులకొండ శ్రీ సాయి రేవంత్ సిల్వర్ మెడల్స్, రొట్టె చందు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా రావులపాలెం మండలం గోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన క్రీడ అయిన విలువిద్య ఆధునిక కాలంలో ఒలింపిక్ క్రీడలు, ఆసియా క్రీడల్లో మంచిగుర్తింపు పొందిన క్రీడగా ఉందన్నారు. విద్యార్థులు ఈ క్రీడను అభ్యసించి జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించడం ద్వారా మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న కోచ్ లు టి.అబ్బులు, వెంకటలక్ష్మిలను, విద్యార్థుల తల్లిదండ్రులను జగ్గిరెడ్డి అభినందించారు.

### భగీరథ మహర్షి పట్టుదల

# అందరికీ స్ఫూర్తిదాయకం

ఆయన పట్టుదలకు మారు పేరన్నారు. పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమైన భగీరథుని ఆదర్శంగా తీసుకొని సమాజం కొరకు సేవ చేయాలన్నారు. కఠోరశ్రమతో దేనినైనా సాధించగలమని భగీరథ నిరూపించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. వేలాది సంవత్సరాలు అయినప్పటికీ ఆయనను మనం ఇప్పటికీ స్మరించుకుంటున్నామంటే ఆయన సంకల్పం ఎంతో గొప్పదో మనం అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్. మాధవరావు, ఏడీ సర్వే లక్ష్మణరావు, డీఎస్ఓ ప్రసాదరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి బీమారావు, కలక్టరేట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవ నియంత్రణ పద్ధతులతో రూగోజ్ తెల్లదోమకు అడ్డుకట్ట

చలపతిరావు సూచించారు. జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం, రాయభూపాలపట్నం గ్రామంలో రైతులు, ఆర్బీకే సిబ్బంది, గ్రామీణ ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు రూగోజ్ సర్పిలాకార తెల్లదోమ నివారణపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. చలపతిరావు మాట్లాడుతూ తెల్లదోమ 25 రోజుల్లో జీవితచక్రం పూర్తిచేసుకుంటుందని.. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో తోటలో ఒక్కచోటైనా 3%ꠂ%3 అడుగుల సైజులో పసుపు రంగు బరకాలను జిగురు లేదా ఆముదం రాసి పెట్టాలన్నారు. దీంతో తెల్లదోమ ఉద్ధృతిని అంచనా వేయొచ్చని.. ఒక తెల్లదోమ అంటుకుంటే తద్వారా 40 కొత్త దోమలను తగ్గించినట్లేనని పేర్కొన్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో 4 అడుగుల ఎత్తు వరకు ఉన్న తోటల్లో ఇసారియా ఫ్యుమసోరోసియా ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. ఈ ద్రావణం తయారీపై ఆర్బీకే సిబ్బందికి హెచ్ఆర్ఎస్ అంబాజీపేటలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎపర్టోక్రైసా, డైకోక్రైసా మిత్ర పరుగులను వదలాలని.. 300 పురుగులు ఒక్క చెట్టు మొవ్వులో వదలాలన్నారు. 60 చెట్లు ఉంటే ఆరు చెట్ల మొవ్వుల్లో ఈ బదనికలను వదలడం వల్ల తెల్లదోమ వృద్ధిని అరికట్టవచ్చని వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో దాదాపు 11 వేల హెక్టార్లలో కొబ్బరి, పామాయిల్ తోటలు సాగులో ఉన్నాయని.. వీటికి రూగోజ్ తెల్లదోమ సోకడం వల్ల ఆకులు నల్లగా, నిర్జీవంగా మారి దిగుబడులు కూడా తగ్గుతున్నాయన్నారు. శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు ఇచ్చే సూచనలు పాటించి తెల్లదోమ వృద్ధిని అరికట్టుకోవాలని రైతులకు సూచించారు.



## ప్రజల నెత్తిన పన్నుల భారం దుర్లభం - టిడిపి వస్తే ప్రజలు క్షేమం అయితాబత్తుల

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** : అమలాపురం పట్టణం11 వ వార్డు లో వార్డు అధ్యక్షులు, జంగా అబ్బాయి వెంకన్న, ఆధ్వర్యంలో ముఖ్య అథిదులు అమలాపురం నియొజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సమక్షంలో ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజల నెత్తిన వేసిన వివిధ పన్నుల వల్ల ఆర్థికంగా జీవనం భారమైందని , తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలందరూ క్షేమం గా ఉంటారన్నారు. పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రీ రామస్వామి వలవల శివరావు, భాస్కర్ల రామకృష్ణ, జయంతి సురేష్, , చిట్టి మేను దత్తు, గుబ్బ ల నాగబాబు, నార్గన శ్రీనివాస్ ఆవుపాటి గోపాల్, పట్నాల రమణ, బోనం సత్తిబాబు, అప్పారి సుశీల, జి మీనా కుమారి , బత్తుల ప్రసాద్, నెల్లి రెప్పెన్, వెలిగట్ల లక్ష్మణరావు, చింతలపూడి సత్తిబాబు, అను పోజు శ్రీను, కుంచె రమేష్ మట్టపర్తి సాయిబాబా, పార్టీ నాయ కులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పార్గొన్నారు.

## పల్లాలమ్మ గుడి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా అమ్మన్న

### ప్రమాణ స్వీకార మహోత్సవం

**కొత్తపేట ఏప్రిల్ 27 ప్రభాతవార్త** : కొత్తపేట నియోజకవర్గంలో ప్రముఖ దేవస్థానం అయిన వానపల్లి శ్రీ పల్లాలమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిశెట్టి అమ్మన్న, ధర్మకర్తలుగా సబ్బితి సత్యనారాయణ, కంచుస్థంభం లక్ష్మి, ఒగ్గు సత్యవతి, కట్ట పద్మ, వానపల్లి శ్రీనివాసరావు, ఇళ్ళ లక్ష్మి, వడ్లమూరి సత్తిరాజు నియమితులయ్యారు. గురువారం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి వానపల్లిలో జరిగిన కార్యక్రమంలో వీరితో ప్రమాణస్వీకారం చేయించి, ఆలయ అభివృద్ధికి అందరూ అహర్నిశలు కృషిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మెంబర్ గూడపాటి రమా దేవి ప్రవీణ్ కుమార్, ఆడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు,ఎంపీపీ మార్గాన గంగాధర్, ముత్యాల వీర భద్ర రావు,మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

ANNOUNCEMENT

★ I had lost my 10th Grade Pass Certificate(ICSE) while coming from Rajahmundry to Gollala Mamidada on 15th April 2023 at about 11 Am. UID Number: 6427841

(Ro.No. 4039)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## స్కూలు సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

**శంఖవరం ఏప్రిల్27,ప్రభాత వార్త :** పాఠశాలల పనితీరు, నిర్వహణలపై పాఠశాల కమిటీ సభ్యులకు స్కూలు సోషల్ ఆడిట్ ఏ విధంగా నిర్వహించాలనే అంశాలపై రిసోర్స్ పర్సన్, అన్నవరం జెడ్పీ హైస్కూలు హెచ్ఎమ్ ఎ సుబ్బిరెడ్డి నేతృత్వంలో శిక్షణ ఇచ్చారు. స్థానిక మండల విధ్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు స్కూలు సోషల్ ఆడిట్ పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎంఇఓ ఎస్ వి రమణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఎస్ వి రమణ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు కమిటీ సభ్యులందరికీ శిక్షణలోని అంశాలపై వివరించాలన్నారు. పాఠశాల నిర్వహణ విషయాలను పెర్ఫార్మన్స్ ఎవాల్యూయేషన్ యాప్లో ప్రతీ ప్రధానోపాధ్యాయుడు వివరాలను నమోదు చేయాలని ఎంఇఓ రమణ సూచించారు.



## డ్రైనేజ్ ఈ ఈ కార్యాలయం కోనసీమకు తరలింపు

### ఫలించిన జున్నూరి ప్రయత్నం

**అమలాపురం, ఏప్రిల్27,ప్రభాతవార్త :** కాకినాడ లో డ్రైనేజ్ ఈ ఈ కార్యాలయాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు తరలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జరిచేసింది. ఈ మేరకు ఉత్తర్వులను డిప్యూటీ సెక్రెటరీ భారతి వెంకట్ గొడే జారీ చేసారు. అగ్రికల్చర్ మిషన్ సభ్యులు జున్నురి బాబీ చేసిన ప్రయత్నం తో ఇది సాధ్యం అయ్యింది. ఈ విషయాన్ని ఆర్డర్ లో పేర్కొన్నారు.



## జనసేన నేత నాదెండ్ల పర్యటన

**అమలాపురం,ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా లో విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా అమలాపురంలో మాత్రువియోగం కలిగిన మున్సిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీనుని పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నాదెండ్ల ఘనంగా నివాళు లర్పించారు.ఆకుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. అలాగే పట్టణ జనసేన అధ్యక్షులు పిండి సాయిబాబు ఇటీవల కన్ను మూశారు.భర్త వియోగంతో బాధపడుతున్న కౌన్సిలర్ పిండి అమరావతి,కుమారుడు రాజాను కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట పూర్యపు జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ,పార్లమెంటు పార్టీ ఇన్ ఛార్జ్ డిఎంఆర్ శేఖర్, అమలాపురం అసెంబ్లీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు తదితరులు ఉన్నారు.

## యువత భగీరధుని ఆదర్శంగా తీసుకోవాలి

**శంఖవరం,ఏప్రిల్27,ప్రభాత వార్త :** నేటి యువత పట్టుదల విషయంలో భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని శంఖవరం ఎంపీపీ పర్వత రాజుబాబు అన్నారు. మండల కేంద్రమైన శంఖవరంలో సగర కాలనీలో గురువారం భగీరథ మహర్షి జయంతి



పురస్కరించుకొని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా రాజుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చిన లెక్కచేయకుండా అనుకున్న దానిని సాధించిన వారిని భగీరథనీతో పోలుస్తారన్నారు. పురాణాల ప్రకారం దివి నుండి భువికి గంగను ఎంతో కష్టపడి భగీరథుడు తీసుకొచ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి అడపా వీరబాబు, కర్నాటి అప్పారావు, నక్క కృష్ణమూర్తి, తంగెళ్ళ సోమరాజు, ములికి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలు జిబిఆర్ విజయకేతనం

**అనపర్తి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన మొదటి రెండవ సంవత్సరం ఫలితాలలో జిబిఆర్ జూనియర్ కాలేజ్, అనపర్తి విద్యార్థులు అన్ని గ్రూపులలో ఆధిక్యతను ప్రదర్శించారు. జూనియర్ ఇంటర్లో జూనియర్ ఎంపీసీ గ్రూప్లో పి. యోగిత 464, ఎస్. నాగశ్రీ 462, వి వి ఆర్ ఆర్ వి. దత్త 461, కె. కుసుమ శ్రీ 460, ఆర్.పి.వి.ఎన్.ఎస్. శశిర 460 మార్కులు సాధించగా, జూనియర్ బైపీసీ గ్రూపులో కె ఏ ఎస్. ప్రియ 430 , ఎన్. కృష్ణవేణి 430, ఎస్ టి సుస్మిత రెడ్డి 426, జునియర్ సిఇసి గ్రూపులో ఏవివీ సత్యనారాయణ 467, ఎంఎస్ శ్రీవిద్య 448 సాధించారు. ఇక సీనియర్ ఇంటర్ లో ఎంపీసీ గ్రూప్లో ఎన్ కె ఎస్ హర్షిత 986, ఆర్ శ్రీ లాస్య 984, కేఎల్ కుమారి 983, సిహెచ్ మౌనిక 982, ఐ ఎల్ ఎస్ ఎస్ చందన 981, పి శ్రావణి 981, ఎస్ లిఖిత 980 సాధించగా, బై పి సి గ్రూప్ లో కే తనుజ శ్రీ 982, ఎస్ వి పావని 980, ఆర్ రూపా అనంత సత్యవతి 978, దాస్ మనీషా 976..సీనియర్ సి ఈ సి గ్రూప్లో జి .జాహ్నవి లక్ష్మి 972,



వి.వి.ఆర్.ఎల్ శిరీష 966, ఎస్ ఐశ్వర్య 951. సీనియర్ హెచ్ఈసి గ్రూపులో బి శివ 907, మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), పాలకవర్గ సభ్యులు జి.రామారెడ్డి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి , ఇంటర్మీడియట్ అకాడమిక్ అడ్వైజర్ జగన్నాధ రెడ్డి , డైరెక్టర్లు బి రత్నారెడ్డి, డివిఆర్పి పాపిరెడ్డి, కే హరినాద్ రెడ్డి, డిగ్రీ ప్రిన్సిపల్ ఎన్ పీ అబ్బాయి రెడ్డిలు విద్యార్థులను అభినందించి ఉపాధ్యాయ బృందం కృషిని కొనియా డారు.

## తెల్ల దోమ నియంత్రణతో అధికలాభాలు




**గండేపల్లి ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):** పామాయిల్, కొబ్బరి తోటలలో తెల్లదోమ నివారణ ద్వారా అధికలాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యానవన శాఖాధికారి బివి రమణ రైతులకు సూచించారు. మల్లేపల్లి దుగ్గిరాల వెంకటరత్నం పామాయిల్ తోటలో గురువారం కొబ్బరి,పామాయిల్ తోటలలో రోగోస్ తెల్ల దోమ నియంత్రణపై మండల ఉద్యాన అధికారిని పి లావణ్య ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ తోటలలో తెల్ల దోమల నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ పురుగు మొక్కల యొక్క ఆకులపై, క్రింది భాగాలపై ఆశించి తమకు అవసరమైన దానికంటే అధిక రసాన్ని పీల్చడం వల్ల ఎక్కువ ఉన్న రస%శీ% మధు బిందువుల రూపంలో అదే మొక్క క్రింద ఆకుల మీద కలుపు మొక్కల పైన పడుతుంది. జిగటగా ఉండే ఈ మధు బిందువులపై సూర్యకిరణాలు ప్రసరించగానే మెరుస్తూకనిపిస్తాయి.వాతావరణం లో ఉండే కొన్ని రకాల శిలింద్రాలు వీటికి ఆకర్షించబడి,వాటి మీద వృద్ధి చెందుతూ,ఆకులపై నల్ల మసి పొరలు ఏర్పడి, ఆకుల మొక్కల ఎదుగుదలను నిరోధిస్తాయి. వీటి నివారణకు పసుపు రంగు గల జిగురు అట్టలను చెట్లకు కట్టడం ద్వారా ఈ తెల్ల దోమ జిగురు అట్టలకు అంటుకుని చనిపోతాయన్నారు. ఈ కార్యక్రమానికి అంబాజీపేట కొబ్బరి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎంవివి చలపతి, ఆయిల్ ఫామ్ కంపెనీ డీజీఎం ఏఎస్ ప్రకాష్, పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్, గ్రామ రైతులు,మండల వీఏఏ లు, వీ హెచ్ ఏ లు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొల్లపల్లిని కలిసిన కొత్త మున్సిపల్ కమిషనర్

**యానాం ఏప్రిల్ 27,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ను నూతన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు.అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం చేత ప్రజలు మలేరియా,డెంగ్యూ వంటి విష జ్వరాలతో అనారోగ్యానికి గురవుతున్నారని దానిపై తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.డిజిటల్ క్యాంపైనింగ్ ద్వారా పారిశుధ్యం,ప్లాస్టిక్ వినియోగం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గొయల్ ఎమ్మెల్యేకు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే అశోక్



నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కమిషనర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఏ ఈ రాము పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం

**⏭ బీసీ లందరూ తె.దే.పా నైతిక మద్దతు ఇవ్వాలి ⏭ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి**

**కాకినాడ రూరల్,ఏప్రిల్ 27(ప్రభాతవార్త):** వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆరోపించారు. గురువారం కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామంలో 126వ రోజు ఇంటింటికి మీ అనంతలక్ష్మితో పాటు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సీఎం జగన్ బీసీల వ్యతిరేకి, బీసీల ద్రోహి అని అన్నారు. రాష్ట్రంలో 26 మంది బీసీ నాయకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. 2,650 మందిపై అక్రమంగా కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. 34 శాతం పదవులు స్థానిక సంస్థల్లో శాతానికి చంద్రబాబు నాయుడు ఇస్తే జగన్ 24 శాతానికి కుదించారన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం



రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16వేల800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం బిసిలకు ఒక్క లోనూ ఇవ్వలేదన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధులు మాయం చేశారని, బీసీలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీకి నైతిక మద్దతు తెలిపి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి రామకృష్ణ, కొల్లుబోయిన సూరిబాబు, పిల్లి రామకృష్ణ కేశ బోయిన.ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బుర్రే ఆనంద్ రావు గౌడ్, పిల్లి అప్పారావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, నెల్లూరు వెంకటేష్, పాలిక ఉషారాణి సూర్యప్రకాష్ బొజ్జా భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మి, చల్మాజీ, పెంకే వీరబాబు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో నాన్నరాజు కళాశాల విద్యార్థుల ప్రతిభ

**రావులపాలెం, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో రావులపాలెం శ్రీ నాన్న రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 2023 మార్చి నెలలో జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు సంబంధించి బుధవారం విడుదలైన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ నడింపల్లి రవిచంద్ర తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఖండవల్లి వెంకట షణ్ముయ సాయి మానస 456/470, శిరిగినీడి నందిని 453/470 మార్కులు సాధించారన్నారు. అలాగే మరొక 15 మంది విద్యార్థులకు 400 పైన మార్కులు వచ్చాయన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో బి.రమ్య నాగశ్రీ మహాలక్ష్మి 976/1000, ఎస్.రామలక్ష్మి 972/1000, ఎం. నవ్యశ్రీ 972/1000 మార్కులు సాధించగా, సి.ఈ.సి గ్రూపులో ఎస్.రమ్య సాయి 910/1000, ఎం. రిషితా సత్య నాగ దేవిక 898/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ జి. సతీష్, కాసాని శ్రీనివాసరావు అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను, సిబ్బందిని ప్రశంసించారు.



## డ్రైన్లు,రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే గొల్లపల్లికి వినతి

**యానాం ఏప్రిల్ 27,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం కురసంపేటలో ఉన్న అబ్దుల్ కలాం నగర్,మట్టా గార్డెన్,బుల్లియ్య గార్డెన్ తదితర వీధుల్లో డ్రెయిన్లు,రోడ్లు విద్యుత్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ను గురువారం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే అశోక్ సానుకూలంగా స్పందించి,త్వరలో సమస్యలకి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో మట్టా సురేష్, మన్నే మురళి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో టాపర్‌గా నిలిచిన హమీద్ అబ్బాస్



**మామిడికుదురురాజోలు. ఏప్రిల్27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మామిడికుదురు గ్రామానికి చెందిన హమీద్ అబ్బాస్ రాజోలు శ్రీ చైతన్య కళాశాలలో చదివి ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎం.పి.సి.గ్రూపులో 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించాడు.మొదటి ఏడాది కూడా 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం.భవిష్యత్తులో ఎం.సెట్. లో మంచి ర్యాంక్ సాధించి బి.టెక్ చెయ్యాలని ఉన్నదని హమీద్ అబ్బాస్ తెలిపాడు.అత్యధిక మార్కులు సాధించిన అతడిని కళాశాల ప్రిన్సిపాల్, తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా భగీరథ జయంతి

**ప్రత్తిపాడు జనవరి 27 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సగర కులదైవమైన భగీరథ స్వామివారికి పూలమాలలు వేసి విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. భగీరథ జయంతి వేడుకల్లో భాగంగా గ్రామంలో సగర వీధిలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు, సగర యువత పాల్గొని గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ములికి చిన్న అప్పారావు గారు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జిడ్డు, చెమటకాయలకు పరిష్కారం

వేసవిలో విపరీతమైన చెమట, డీహైడ్రేషన్.. ఈ సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీటి కారణంగానే వేసవిలో చెమటకాయలు ఎక్కువగా బాధిస్తుంటాయి. వాటితో పాటు ట్యాన్, సన్‌బర్న్.. వంటి సమస్యలు కూడా తోడవడంతో సౌందర్యపరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ముఖం మెడ, వీపు వెనుకభాగం, చేతులు.. మొదలైన ప్రాంతాల్లో సమస్యలు తలెత్తితే ఇబ్బంది ఇంకాస్త ఎక్కువయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. అందుకే వాటి నుంచి విముక్తి పొందేందుకు చాలామంది మార్కెట్లో లభ్యమయ్యే రసాయనాలు కలిగిన రకరకాల ఉత్పత్తులను ఆశ్రయిస్తూ ఉంటారు. వాటికి బదులుగా కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు అనుసరించడం ద్వారా కూడా సులభంగా ఉపశమనం పొందచ్చు.



**ఓట్‌మీల్స్‌తో...** స్నానం చేసే నీటిలో ఓట్స్ కలుపుకోవడం ద్వారా వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యల నుంచి చాలావరకు ఉపశమనం లభిస్తుంది. ఓట్స్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం ద్వారా మూసుకుపోయిన స్వేదగ్రంథులు తెరచుకునేలా చేస్తాయి. తద్వారా చెమటకాయలు తగ్గడంతో పాటు వాటివల్ల కలిగే దురద, మంట.. వంటివి కూడా తగ్గుముఖం పడతాయి. ఈ ఫలితం పొందడానికి స్నానం చేయడానికి కాసేపటి ముందు గోరువెచ్చని నీటిలో రెండు లేదా మూడు కప్పుల ఓట్స్ వేసి కాసేపు నాననివ్వాలి. బాత్‌టబ్‌లో స్నానం చేసేటప్పుడు ఈ చిట్కాను అనుసరిస్తే మరింత మెరుగైన ఫలితం పొందచ్చు.

**ముల్తానీమట్టితో...** సూర్యరశ్మి కారణంగా సన్‌బర్న్, ట్యాన్.. వంటి సమస్యలు తలెత్తడం సహజం వాటి నుంచి విముక్తి పొందేందుకు ముల్తానీ మట్టి చక్కగా ఉపయోగపడుతుంది. దీనికోసం రెండు చెంచాల



ముల్తానీమట్టిలో సరిపడా రోజ్‌వాటర్ వేసి బాగా మిక్స్ చేయాలి. సమస్య ఉన్న ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని అప్లై చేసి పూర్తిగా ఆరేంత వరకు వేచి ఉండాలి. ఆ తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకోసారి చొప్పున వారం రోజుల పాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆసక్తి ఉన్నవారు ముల్తానీమట్టికి బదులుగా చందనం లేదా గంధం కూడా ఉపయోగించవచ్చు.

**ఐస్‌క్యూబ్స్‌తో...**

చెమటకాయలు, వాటి వల్ల వచ్చే దురద, మంట.. వీటి నుంచి విముక్తి పొందడానికి ఇంట్లో లభ్యమయ్యే ఐస్‌క్యూబ్స్‌ని ఉపయోగిస్తే చాలు. కాటన్ లేదా మెత్తని వస్త్రంలో కొన్ని ఐస్‌క్యూబ్స్ వేయాలి. దానిని మూటలా కట్టి దాంతో సమస్య ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దుకోవాలి. తరచూ ఇలా చేయడం ద్వారా ఉపశమనం లభిస్తుంది.

**కీరాదోసతో....** వేసవిలో మనకి ఇటు అందం పరంగా, అటు ఆరోగ్య పరంగా అధిక ప్రయోజనాలు అందించే



వాటిలో కీరాదోస ఒకటి. దానిని ముక్కలుగా కోసి సమ్యస ఉన్న ప్రాంతంలో వాటితో రుద్దడం.. లేదా కీరాదోసను మెత్తని గుజ్జులా చేసి సన్‌బర్న్, ట్యాన్, చెమటకాయలు.. మొదలైనవి ఉన్న ప్రాంతంలో దానిని అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా సమస్య తగ్గు ముఖం పట్టేలా చేయచ్చు. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా చర్మానికి సహజసిద్ధంగా చల్లదనం లభిస్తుంది. ❑

# 'బ్లూపాటరీ' కళకు పునరుజ్జీవం..

**గులాబీ నగరం జయపుర పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేవి బ్లూపాటరీనే. అయితే, వాటి గురించి మాట్లాడటం మొదలుపెడితే.. కచ్చితంగా లీలా బోర్డియా గురించి కూడా చెప్పుకోవాలి. ఎందుకంటే అవసాన దశలో ఉన్న ఈ కళకు పునరుజ్జీవం ఇచ్చింది ఆవిడే మరి. ఆ కథ ఏంటో తెలుసుకుందాం ..**

నలుగురికి ప్రయోజనం చేకూరే విషయం అయితే చాలు.. అందుకోసం నాలుగు రోజులు కష్టపడినా పరవాలేదు అనుకునే తత్వం లీలా బోర్డియాది. కోల్‌కతాకు చెందిన ఆమె తండ్రి కార్ల ఫ్యాక్టరీలో ఎగ్జిక్యూటివ్. తల్లి సామాజిక సేవకురాలు. మదర్ థెరిసాతో కలిసి మురికివాడల్లో తిరుగుతూ ఆవిడ పేదలకోసం పనిచేసిన సందర్భాలు లీలపై ఎంతగానో ప్రభావం చూపించాయి. అందుకే, ఎక్కడ ఏ సేవకార్యక్రమం నిర్వహిస్తోన్నా తనదే ముందడుగయ్యేది. రాజస్థాన్ విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశారు లీల. జయపురకి చెందిన ఇంజినీర్ కమల్ బోర్డియాను పెళ్లి చేసుకుని ఆ నగరంలోనే స్థిరపడ్డారు.

**వారికోసం ఏదైనా చేయాలని...** లీల మాంటిస్సోరి స్కూల్‌లో టీచర్‌గానూ కొన్నాళ్లు పనిచేశారు. నిత్యం ఏదో తెలుసుకోవాలి? ఏదో చేయాలన్న తపన కలిగిన ఆమె ఆ సమయంలో జయపుర చుట్టుపక్కల గ్రామాలను చూడటానికి వెళ్లారు. అక్కడ బ్లూపాటరీ (నీలిరంగు సెరామిక్ వస్తువుల) తయారీని చూసి ముచ్చటపడ్డారు. వారితో మాట్లాడితే.. ఆ కళ అవసాన దశకు చేరుకున్నదన్న సంగతి తెలిసి ఆవేదన చెందారు. ఉపాధి దొరక్క వలసెళ్లిపోతోన్న కళాకారులకు తానేదైనా చేయాలనుకున్నారు. ముందు వారికి దగ్గరయ్యేందుకు కొన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత ఆ ఉత్పత్తులను తానే అమ్మి పెట్టాలనుకొని కొన్ని ప్రయత్నాలు చేశారు. కొనడానికి ఎవరూ అంత తొందరగా ముందుకు రాలేదు. పట్టువదలకుండా ప్రయత్నిస్తే.. ఆర్నెల్ల తర్వాత కొంత విజయం సాధించగలిగారు. ఆ ఉత్పత్తులకు దేశవిదేశాల్లో మరింత ఆదరణ కల్పించేందుకు 1980లో 'నీర్జా ఇంటర్నేషనల్' పేరుతో సంస్థను స్థాపించారు. ఈ కళ కోసం లీల కష్టపడటం చూసిన వారంతా మునిగిపోయే పడవ మీద ప్రయాణిస్తున్నావని హెచ్చరించారు. అయినా సరే 'నేను చేస్తోన్న పని వల్ల ఎన్నో జీవితాలు బాగుపడతాయన్న ఆలోచన కష్టనష్టాల గురించి ఆలోచించనివ్వలేదు' అంటారామె. మార్పులెన్నో చేశారు. నిజానికి లీలకు అప్పటివరకూ ఈ కళ గురించి ఏమీ తెలియదు. వీటి తయారీలో ఎటువంటి అనుభవమూ లేదు. అయితేనేం! మనసుపెట్టి ఆలోచించి మార్పులెన్నో తెచ్చారు. పురాతన కళకు పునరుజ్జీవనం కల్పించాలని సంప్రదాయ నైపుణ్యానికి ఆధునిక శైలిని అద్ది కొత్త రకాల ఉత్పత్తులెన్నో తీసుకువచ్చారు. పెద్ద కుండీలూ, కుండలు వంటి సంప్రదాయ రకాలతో పాటు డోర్‌నాబ్‌లు, పూసలూ, క్యాండిల్ స్టాండ్‌లు, లాంతర్లు, కోస్టర్లు, పెర్‌ఫ్యూమ్ బాటిళ్లు.. ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల్ని డిజైన్ చేశారు. క్రమంగా వినియోగదారుల అవసరాలూ, అభిరుచులకు అనుగుణంగా చేసిన ఈ మార్పులు ఎంతో ఆదరణ పొందాయి 500 ప్రత్యేక డిజైన్లతో సుమారు వెయ్యిరకాల ఉత్పత్తులను వీరు తయారు చేస్తున్నారు. వేలమంది హస్తకళాకారులకు ఉపాధినందిస్తున్నారు. ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద బ్లూ పాటరీ ఉత్పత్తిదారీ సంస్థ నీర్జా ఇంటర్నేషనల్. ఈ సంస్థ అతిపెద్ద ప్లేట్ (30 అంగుళాలు) తయారు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ స్థానం సంపాదించుకుంది. బ్లూపాటరీ మీద కాఫీ టేబుల్ బుక్ రాసిన మొదటి సెరామిస్ట్‌గా లీల గుర్తింపు పొందారు. ఇంతేనా! ఈ సంస్థ మీద దేశ, విదేశీ సంస్థలెన్నో అధ్యయనాలు చేశాయి. జర్నల్స్ ప్రచురించాయి. సిబిఎస్‌సి బ్లూపాటరీ కళను పాఠ్యాంశంగానూ చేర్చింది. ఇలా గులాబీ నగరానికి నీలాల నగిషీలతో వెలుగులెన్నో తెచ్చారు లీలాబోర్డియా. అందుకే ఆమెను అక్కడివారంతా 'బ్లూపాటరీ క్వీన్'గా పిలుస్తారు. ❑







# చల్ల చల్లటి జిగర్ తండా

**జిగర్ తండా పేరు ఎప్పుడైనా విన్నారా! ఇది తమిళనాడు మధురైలో దొరికే చల్లచల్లటి పానీయం. వేసవిలో ఎండను తట్టుకోవాలంటే** ఇది తప్పకుండా తాగాల్సిందేనంటారు అక్కడి ప్రజలు. జిగర్ అంటే గుండె, తండా అంటే చల్లదనం. ఈ చల్లటి పానీయం ఎంతో రుచిగానూ ఉంటుంది తెలుసా! పైగా దీంట్లో ఉన్న పోషకాలు అనారోగ్య సమస్యలను దరిచేరనీయవు కూడా. జిగర్ తండాలో వాడే ఆల్మండ్ గమ్ శరీరాన్ని చల్లబరిచేందుకు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా తక్షణ శక్తినిస్తుంది. కడుపులో అజీర్తి వల్ల వచ్చే మంట కూడా తగ్గుతుంది. కాబట్టి ఎలాంటి భయాలూ లేకుండా పిల్లలకూ ఇవ్వొచ్చంటారు. వేసవిలో మధురైలో ప్రతి వీధిలో తోపుడు బండ్లపై జిగర్ తండా దొరుకుతుంది. అదక్కడ అంత ఫేమస్ మరి.

**కావాల్సిన పదార్థాలు...**

బాదం జిగురు (ఆల్మండ్ పిసిన్)- మూడు చెంచాలు, కండెన్స్‌డ్ మిల్ -మూడు చెంచాలు, సన్నారీ సిరప్-మూడు చెంచాలు, చల్లటి పాలు-అరలీటరు, బటర్‌స్కాచ్ ఐస్క్రీం-తగినంత.

**తయారీ..** ఒక గిన్నెలో ఆల్మండ్ గమ్ వేసి, అందులో ఒకటిన్నర కప్పు నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. దీన్నే హిందిలో గోండ్ అంటారు. అది ఉబ్బి దాని పరిమాణం రెండింతలవుతుంది. జెల్లీలా తయారువుతుంది. దానిపై గోధుమరంగులో పొట్టు ఏమైనా ఉంటే తొలగించి, నీటిని వడకట్టుకోవాలి. కొంచెం పెద్ద గిన్నె తీసుకుని అందులో కండెన్స్‌డ్ మిల్క్, నన్నారీ సిరప్, చల్లటి పాలు వేసికలపాలి. ఒక గ్లాసులో కాస్త ఆల్మండ్ గమ్ వేసి, దాంట్లో పాలమిశ్రమం పోసుకోవాలి. బాగా కలుసుకొని దానిపై రంఎదు స్కూపుల ఐస్క్రీం వేసుకోవాలి. పైన కూడా కొద్దిగా నన్నారి సిరప్‌ని చల్లుకొని డ్రైఫ్రూట్స్‌తో అలంకరించుకుంటే చల్లచల్లటి జిగర్ తండా ఇంకేముంది సర్వ్ చేసుకుని, తాగేయడమే. ❑



# ఉద్యోగ సంతృప్తికి సూత్రాలు

**నిన్నమొన్నటి దాకా ఆడవాళ్లు ఉద్యోగం చేయాలా వద్దా అని ఆలోచించేవాళ్లు. చేస్తే చేయొచ్చు, లేదంటే ఇంటి బాధ్యతలతో సరిపెట్టు కోవచ్చు. ఏదో ఒక మార్గాన్ని ఎంచుకునే అవకాశం ఉండేది. ఇప్పుడలా కాదు. దాదాపుగా తప్పనిసరే. ఈ క్రమం లో చేస్తున్న ఉద్యోగం సంతోషాన్ని, సంతృప్తిని ఇవ్వాలంటే కొన్ని సూత్రాలు అమలు చేయమంటున్నారు కెరియర్ గైడెన్స్ నిపులణులు.**



- మీరు చేపట్టిన వృత్తి మొక్కుబడిగా ఉంటే అది ఆనందాన్ని ఇవ్వకపోగా బరువులా తోస్తుంది. కనుక ఇష్టంగా చేయండి. అత్యున్నత స్థితికి వెళ్లడం లక్ష్యమవ్వాలి. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకుని, శ్రద్ధగా కృషి చేయండి మీ పట్టుదలే ఆశయ సిద్ధిని చేకూరుస్తుంది.
- అప్పగించిన పనుల్ని శ్రద్ధగా చేయండి. ఆ నేర్పూ నిజాయతీ మీకు గౌరవాన్ని తెచ్చిపెడతాయి. వెన్నుతట్టి ముందుకు నడిపించేవారిని ఎన్నడూ వదులుకోవద్దు. ప్రోత్సాహం, టానిక్‌లా పనిచేస్తుందని గుర్తుంచుకోండి. ఏ రంగంలోనైనా మంచి వ్యక్తులతోబాటు అవరోధాలు కలిగించేవారు, నిరుత్సాహ పరిచేవారు కూడా ఉంటారు. వారికి దూరంగా ఉండండి. అనుకున్నది సాధించడం మీదే దృష్టి కేంద్రీకరించండి.
- సీనియర్ల నుంచి మీరు చేయూత అందుకున్నట్లే జూనియర్లకు తగిన సాయం చేయండి. అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీ ఉన్నతికి కారణమవుతుంది. కంపెనీ సమావేశాల్లో ఇతరులు చెప్పింది వినడమే కాదు, మీ అభిప్రాయాలూ చెప్పండి. అవసరమైతే చర్చలూ జరపొచ్చు. మీ పనిని తోటివారు గమనించాలని ఎదురు చూడొద్దు. అది టియారా సిండ్రోమ్ అని పించుకుంటుంది. మీ పని మీరు నిజాయతీగా చేయండి చాలు. ఫలితం అదే వస్తుంది. ❑

## చెలిచిట్కా



దోసెలపిండి పులిసినప్పుడు అందులో కొద్దిగా కొబ్బరిపాలు కలిపి చూడండి. దోసెలు కమ్మగా, రుచిగా వస్తాయి.

# ఒత్తిడి తగ్గించే వంటగది



**మహిళలు, ఎక్కువ సమయం గడిపే చోటు వంటిల్లే. అది శుభ్రంగానే కాదు.. సౌకర్యకంగా, ఆహ్లాదం గానూ ఉండాలి. అప్పుడే దరిచేరదు.**

◆ వంటగదిలో ఎంత తక్కువ సామాను ఉంటే అంత మంచిది.

◆ సరకులన్నింటినీ పై ర్యాకుల్లో సర్దేసి.. కింద అరల్లో రోజువారీ అవసరాలకు వాడేవే ఉంచుకోండి. అప్పుడే వంటగదీ చూడ్డానికి శుభ్రంగా ఉంటుంది.

◆ పప్పులు, మసాలా దినుసులు, సాస్‌లూ, పాస్తాలూ, నూనెలూ, నట్స్ వంటి వంటింటి సరకులన్నీ గాజు సీసాల్లో నింపితే ఏవి ఉన్నాయో, ఏవి అయిపోవచ్చాయో తెలుస్తుంది. పైగా పర్యావరణహితం కూడాను.

◆ వివిధ రకాల ఆహార పదార్థాల ప్యాకెట్లను కత్తిరించి వాటిల్లో గాలి చొరకుండా క్లిప్‌లు వచ్చాయి. వాటిని తీసుకుని.. అలాంటివన్నీ ఓ పెద్ద డబ్బాలో పెడితే పాడవ్వవు. అల్మారాలు చిందర వందరగానూ కనిపించవు.

◆ గ్యాస్ వెనక గోడలపై.. యాంటీగ్రీజ్ షీట్లు దొరకుతున్నాయి. వాటిని అంటిస్తే నూనె మరకలు చేరవు. వంటగదిలో ఓ బ్లాక్‌బోర్డు లేదా వాల్ బుక్ ఏర్పాటు చేసుకుంటే వంట ప్రణాళిక రాసుకోవచ్చు. ❑

# కౌమారంలో తోడుండాలి

**పిల్లలు కౌమారంలోకి అడుగుపెట్టాక తెలిసీ తెలియక ఆకర్షణలకు లోనవుతుంటారు. ఒకవేళ వారు ఎంచుకున్న వారు హింసించే వారైతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆ విషయాన్ని ఎవరితో చెప్పుకోవాలో తెలియక సతమతమవుతుంటారు. అలాంటప్పుడు తల్లిగా మనం ఏం చేయాలంటే..**



**నిందించకండి..** సమస్యను వారంతట వారే చెప్పే స్వేచ్ఛ వాళ్లకుండాలి. తమ ఇబ్బందిని చెప్పినా నిందించొద్దు. విషయాన్ని పూర్తి వినాలి. తప్పు చేశామని కుంగిపోయేలా చేయక తోడు నిలవాలి.

**ధైర్యాన్నివ్వండి..** ఈ సమయంలో వారు మన నుంచి ఓదార్పు కోరుకుంటారు. అలాంటప్పుడే మన ప్రేమనీ, భరోసానుఅందించాలి. అప్పుడే వాళ్లు ఆ బంధం నుంచి బయటపడగలిగే ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకోగలరు. తాము ప్రేమిస్తున్న వ్యక్తి గురించి చెడుగా చెప్పకుండా పరిస్థితులు అర్థమయ్యేలా మాత్రమే చెప్పాలి. వాళ్లంతట వాళ్లే తెలుసుకున్నప్పుడు దాన్నుంచి బయటకు రాగలరు.

**ఒత్తిడి చేయొద్దు..** అమ్మాయి ప్రేమించిన వ్యక్తి మంచివాడు కాకపోతే విడిపొమ్మని నేరుగా చెప్పకండి. బెదిరింపులు అసలే వద్దు. వారంతట వారే ఆ నిర్ణయం తీసుకోడానికి సిద్ధమైతేనే వాళ్లు దృఢంగా తయారువుతారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

- శుభ్రం చేయడానికి వాడే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. పూల్ సరఫరా చేసే కంపెనీల సూచనలు పాటిస్తే మంచిది.
- పిల్లలు పూల్‌లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.
- స్విమ్మింగ్ సీజన్‌కు ముందు పూల్‌ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్‌లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.
- ఒకవేళ నీరు మురికిగా ఉంటే. ఆ నీటిని పారబోసి, పూల్‌ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి. ❑

# కైకేయి



**'గాలీవానావస్తే కథే లేదు'** అన్నట్లుగా దశరథ మహారాజు మూడవ భార్య కైక లేకపోతే రామాయణ మహాకావ్యం ఉండదు. ఆమె తండ్రి అశ్వపతి, సోదరుడు యధాజిత్. స్వతహాగా పుత్రకామేష్టి యాగ ఫలితంగా దశరథుడి పుత్రులుగా పుట్టిన రామలక్ష్మణ భారత శత్రుఘ్నులలో జ్యేష్ఠుడైన రాముడిని తన, తనయుడిగా ఆదరించి, లాలనతోప్రేమించి ముద్దు మురిపాలతో మురిసిన స్త్రీ మూర్తి కైకేయి. ఆమెకు స్వంతకుమారుడైన భారతుడి కన్నా శ్రీరామునుడంటే ప్రాణం. భర్త దశరథుడితో యుద్ధానికి వెళ్లి ఆయనను ఆపదలో రక్షించి, మెప్పు పొంది రెండు వరాలను స్వీకరించి, వెంటనే అవి ఆశతో కోరక సమయం వచ్చినపుడే, అడుగుతానని చెప్పిన మహాసాధ్వి ధీరవనిత కైకేయి. ఆమె వ్యక్తిత్వం అల్పమైనదిగా, చెప్పుడు మాటలకు లొంగేలా ఉండకపోయినా కేవలం రామాయణ గాథకు మూల కారణంగా రావణ వధించగా శ్రీరాముడి శౌర్యపరాక్రమాలు ధర్మనిరతిని లోకానికి చాటేలా ఆమె రామపట్టాభిషేక వేళలో వరాలను గుర్తుచేసిన దాసి మంథరమాట విని, పట్టాభిషేకం ఆపి వేసింది. వరాలలో మొదటగా రాముడు అడవులకు వెళ్ళాలని, రెండవది తన కుమారుడైన భరతుడికి రాజ్యం అప్పగించాలని భర్త దశరథుడిని కోరింది. ఆ సమయంలో భరతుడు అయోధ్యలోలేడు. కౌసల్యకు దాస్యం చేయాల్సి వస్తుందనే భయం, కైకకు లేదు. ఈ ఘట్టంలో మంథర మాట నిమిత్తం మాత్రమే. విషయం విని దశరథుడు మరణించగా తిరిగి వచ్చిన భరతుడు రాముడి వనవాసం తనకు పట్టాభిషేకం జరగాలనే తల్లికోరికలను తెలుసుకుని ఆమెను నిందించి చివరకు చంపడానికి కూడా వెనుదీయడు. ఇది పాదుకా పట్టాభిషేకం రామాయణంలో భరతుడి సోదర ప్రేమకు ప్రతికగా పరిణమించడానికి కారణం కైకేయి అలాగే పుత్ర కామేష్టి యాగంలో అగ్నిదేవుడిచ్చిన పాయసం దశరథుడు ముగ్గురుభార్యలలో పెద్ద భార్య కౌసల్యకు మూడవ భార్య కైకేయికి చెరిసగం ఇవ్వగా రెండవ భార్య అయిన సుమిత్రకు వారిరువురు రెండు భాగాలుపంచడం సవతుల మధ్య ఉండే సఖ్యతను తెలియచేస్తే అందులో ఒకరు కైకేయి. అక్క చెల్లెళ్లలా మసలుకోనడం ఈ ముగ్గురు సవతులకే సాధ్యంలా, రామాయణం ఉంటుంది. ఇక రామలక్ష్మణ సీతల వనవాసకాలంలో జరిగిన వివిధ అంశాలు, గుహడి అమాయకభక్తి భరతుడు లక్ష్మణుల త్యాగ నిరతి, ఆంజనేయుడు, సుగ్రీవుల పరిచయ స్నేహాలు, తదుపరి సూర్పణఖ దురాగతంతో రామణుడిచే, సీతాపరహరణం, సముద్రసేతు నిర్మాణంతో లంకలోని రావణ సంహారం, ఉడుత సాయం, విభీషణుడి రామభక్తి ఈ సంఘటనలతో సీతాదేవి అగ్నిప్రమేశంతో ఆమె పాతివ్రత్య మహత్యం శ్రీరాముడు ఏకపత్నీ వ్రతుడిగా తండ్రి మాట జవదాటని పుత్రుడిగా కైకేయి కోరికను శిరసావహించి, అత్యంత కఠినతరమైన కష్టాల జీవితం చివరకు అయోధ్య చేరి, ధర్మదీక్షతో పరిపాలనను ప్రజల అభీష్టాలను గౌరవించే రాజాధిరాజుగా లవకుశల తండ్రిగా, రామాయణగాథ ఆదర్శవంతంగా ముగియడంలో కైకేయి పాత్ర ప్రాధాన్యత చెప్పతరంకానిది. అత్యంత ప్రేమకు పాత్రంగా రామాయణం ఉండి, ఏటేటా సీతారామ కల్యాణం ప్రజావళి ఆనందంగా జరుపుకోవడంలో ఎంతో పుణ్యం ఉంటుంది. కైక, కమనీయ కావ్యం ఆమె కోరినవరాలలోనే రామాయణం రచన ఇమిడి ఉంది. సవతికొడుకు రాముడి ఘనతను చాటిన మహిళగా కైక అత్యుత్తమమైన మహారాణి రామాయణ రారాణి.

**-యం.వి. రమణకుమారి**

ఆధ్యాత్మికం

# భోళాశంకర్ ఇంటర్వెల్ సీక్వెన్స్, షూటింగ్.., డబ్బింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి , స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2023 క్రేజీయస్ట్ ప్రాజెక్టుల్లో ఒకటి.. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, షావర్ అలీ, వజ్ర, ఫైటర్స్ ఇతర ప్రముఖతారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్న భారీ ఇంటర్వెల్ సీక్వెన్స్ హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. కాగా మేకర్స్ పూజా కార్యక్రమలతో



డబ్బింగ్ పనులను గురువారం ప్రారంభించారు.. జూన్ చివరి నాటికి భోళాశంకర్ షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తోకలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్‌తోపాటు లావిష్‌గా షూట్ చేసిన పాటలు ఉంటాయి.. మెహర్ రమేష్ ఈచిత్రంలో చిరంజీవిని పూర్తి స్టైలిష్ మాస్ అవతార్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తమన్నా హీరో యిన్‌గా నటిస్తోంది.. కీర్తి సురేష్, చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్టర్ సుశాంత్ లవర్‌బాయ్ పాత్రలో నటిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం హాలిడే లాంగ్ వీకెండ్ కలిసొచ్చేలా భోళాశంకర్ ఆగస్టు 11న ప్రంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సంగతి తెలిసిందే..

## 'మేమ్ ఫేమస్' సెకండ్ సింగిల్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్ చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్ ఫేమస్... సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, పార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. కల్యాణ్ నాయక్ సంగీతం అందించారు.. ఫస్ట్‌సింగిల్ అయ్యయ్యో ప్లజెంట్ మెలొడీకి అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు సెకండ్ సింగిల్ మినిమమ్‌ను లాంచ్ చేశారు.. ఇది మొదటి దానికి పూర్తిగా భిన్నమైన ట్రాక్. ఈ మాస్ నెంబర్ యూత్ ట్రైయిల్ స్వాగ్‌ను చూపుతోంది. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారుఎ.. కంపోజర్ కళ్యాణ్ నాయక్, కోటిమామిడాల తో కలిసి సాహిత్యం అందించారు.. సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్య చౌదరి గ్రామీణ ప్రాంతాల్లో చిచోరా బ్యాచ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. ఇది యూత్‌తోపాటు మాస్‌ను అలరించేలా ఉంది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

**నాందితో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ ఉగ్రంతోవస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఉగ్రం విశేషాలను మిర్నా మీనన్ మీడియాతో మాట్లాడారు.**

**మీ ప్రయాణం గురించి చెప్పండి? ఉగ్రం ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
నేను డెవలపర్‌ని దుబాయిలో ఇంజనీర్‌గా పనిచేశాను. తర్వాత కేరళ వచ్చి పనిచేశాను. కానీ చిన్నప్పటి నుంచి సినిమా ఇష్టం.. యాక్టర్ అవ్వాలని ఉండేది.. ఒక రోజు దర్శకుడు అమీర్ నుంచి కాల్ వచ్చింది.. తమిళ్‌లో ఆర్యతోనటించే అవకాశం వచ్చింది.. అలా నా యాక్టింగ్ కెరీర్ మొదలైంది.. తర్వాత మోహన్‌లాల్ గారి బిగ్ బ్రదర్‌లో చేశాను. అదే సమయలోలాక్ డౌన్ వచ్చింది.. దీని తర్వాత క్రేజీ ఫెలో చేశాను.. దీని తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారి జైలర్ సినిమాలో అవకాశం వచ్చింది...అది ఫస్ట్ షెడ్యూల్‌లో ఉండగానే ఉగ్రం దర్శకుడు విజయ్‌సంప్రదించారు.. అలా ఈ ప్రాజెక్టులోకి వచ్చాను..

**ఉగ్రంలో మిమ్మల్ని అకర్షించిన అంశాలు ఏంటి?**
నాందిటీం మళ్లీ కలిసి చేస్తున్న సినిమా ఉగ్రం.. దర్శకుడు విజయ్ గారికి వర్క్ నాకు చాలా ఇష్టం.. అలాగే నరేష్‌గారికి నేను అభిమానిని,. ఉగ్రం కథ చెప్పినపుడే ఒకే చెప్పేశాను.. కథ చాలా



## ఇలాంటి పాత్ర చేయటం సవాలే..

ఆసక్తికరంగా ఉంటుంది.. ఇందులో నా పాత్ర ఛాలెంజింగ్‌గా ఉంటుంది.. కాలేజీ అమ్మాయిగా భార్యగా, ఒక బిడ్డకు తల్లిగా, ఇలా భిన్నమైన కోణాలు నా పాత్రలో కన్పిస్తాయి.. కెరీర్ బిగినింగ్‌లో ఇలాంటి పాత్ర చేయటం సవాలే.. ఆ సవాల్‌ని స్వీకరించి ఆ పాత్రను చేశాను.

**ఈ పాత్ర కోసం ఎలాంటి హోం వర్క్‌చేశారు?**
సెట్‌కి వచ్చే ముందు నేను హోం వర్క్‌చేస్తాను.. యాక్టింగ్‌ను ప్రొఫెషనల్‌గా నేర్చుకున్నాను... కాలేజీ అమ్మాయిగా చేసినపుడు భార్యగా కన్పించి నపుడు ఒక బిడ్డకు తల్లిగా చేసినపుడు ఆలోచనలో హావభావాల్లో స్పష్టమైన తేడాలు ఉంటాయి.. వాటి అన్నిటిపై ప్రత్యేక దృష్టిపెడతాను..

**కెరీర్ ఆరంభంలోనే బిగ్‌స్టార్స్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
ఈ విషయంలో నేను అదృష్టవంతురాలినని భావిస్తాను.. తెలుగులో కూడ మంచి ఆదరణ లభిస్తోంది..

**నరేష్‌గారితో పనిచేయటం ఎలా అన్పించింది?;**
నరేష్‌గారు చాలా కూల్‌గా ఉంటారు.. కామెడీ, సీరియస్ రెండు పాత్రలను అద్భుతంగా హ్యాండిల్ చేస్తారు.. కళ్లతో హావభావాలు పలికిస్తారు. గ్రేట్ కోస్టార్... నరేష్‌గారితో వర్క్ చేయటం మంచి అనుభూతి

**ఇందులో మీపాత్ర గ్లామర్‌గా ఉంటుందా?**
ఇందులో ఒక పాట బెంగళూరులోషూట్ చేశాం.. ఈపాట కూడ కథలో భాగంగానే ఉంటుంది. నేను ఇందులో బాధ్యతగల గృహిణిగా కన్పిస్తా... తన ఓ పోలీస్ అధికారికి భార్య.. ఆ పాత్రకు ఎంత గ్లామర్ కావాలో అంత ఉంటుంది.

**ఉగ్రంలో ఎక్కువగా రాత్రి వేళల్లో షూట్ చేశారు కదా..?**
75 రోజుల వర్కింగ్ కాల్షీట్‌లో 66 రోజులు నైట్ షూట్ చేశాం... కంటిన్యూగా 15 రోజులు నైట్‌షూట్‌లో 48 గంటలు బ్రేక్ లేకుండా చేశాం... ఇది డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్, భారీ వర్షం, హైవేపై దుమ్ములో షూట్ చేశాం..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వెట్రిమారన్‌గారి కథతో అమీర్‌గారి దర్శకత్వంలోఓసినిమా ఉంటుంది.. మలయాళంలో మరో సినిమా చేస్తున్నా.




## ఇండస్ట్రీలో 50గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

నరేష్ వీకే పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రా లోకేష్ కలిసి నటిస్తున్న చిత్రం మళ్లీ పెళ్లి, తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. విలక్షణమైన కథతోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్నిమెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ నిర్మిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. గురువారం ఈచిత్రంలోని ఉరిమే కాలమా పాటను విడుదల చేశారు.కథలో కీలకమైన ఈపాటను సురేష్ బొబ్బిలి హా ంటింగ్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు.. నిజమైన ప్రేమ,నిధి థీమ్‌గా సాగిన ఈ పాటకు అనంత శ్రీ అద్భుతమైన సాహిత్యం అందించారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటించారు. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం నటిస్తున్నారు.ఈ ఏడాది వేసవిలో ఈచిత్రం విడుదల కానుంది.



## అందానికి లక్షల్లో లైకులు

తాప్సీ పన్ను.. 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది.. అనంతరం స్టార్ హీరోలతో నటించింది.. అమ్మడికి చాలా సక్సెస్‌లు దక్కినా స్టార్‌డమ్ ఒకింత లభించలేదు. దీంతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది..అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ మరోవైపు టాలీవుడ్‌లో కూడ సినిమాలు చేసి అక్కడ మాత్రం మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది.. ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు మోస్ట్ వాంటెడ్ అన్నట్టుగా మారింది.. కాగా అమ్మడు ఇటీవల కొన్ని తాజా ఫొటోలను పోస్ట్‌చేసింది.. తాజాగా చీరకట్టులో నడుము భాగాన్ని చూపిస్తూ తాపీగా తాప్సీ ఇచ్చిన ఫోజుకు కుర్రకారు గుండెలు గుభేలు అయ్యాయని కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. తాప్సీ అందానికి ఎంతటి వారైనా సరే ఫిదా కావాల్సిందే అంటున్నారు. స్లీవ్‌లెస్ అందాలతోపాటు నడుము ముడతలు చూపించిన తాప్సీ అందానికి లక్షల్లో లైక్స్ వచ్చిపడుతున్నాయి. ఆమెను ఇలాంటి హాట్ ఫోజులో చీరకట్టులోఎన్నడూ చూడలేదని ఇలాంటి ఫొటోలు చాలా కొత్తగా ఉన్నాయంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు..ఆమెను ఇలా చీరకట్టులో చూసిన ప్రతిసారి ప్రతిఒక్కరూ చూపుతిప్పుకోలేక పోతున్నారు.



# శ్రీ విష్ణు హీరోగా... సామజవరగమన..

శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజవరగమన... ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోకలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. ఈసినిమాలో శ్రీ విష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సరదాగా సాగే ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. చిన్న విషయాలకు కూడ చిరాకుపడే యువకుడిగా శ్రీవిష్ణు కన్పించారు.. కాలేజీ రోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమిస్తాడు.. కానీ ఆమె అతనికి రాఖీ కడుతుంది.. అప్పటి నుంచి అమ్మాయిలు తనకు ప్రపోజ్ చేసినపుడల్లా రాఖీ కట్టించుకుంటాడు.. ప్రేమపై నెగెటివ్ అభిప్రాయాన్ని పెంచుకుంటాడు.. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్‌అద్భుతంగా ఉంది..అతని డైలాగులు, ప్రస్టేషన్, ఫ్రెష్ నెస్‌ని తీసుకొచ్చాయి.. కామెడీ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయటంలో తనకు తానే సాటి అని రామ్‌అబ్బరాజు మరోసారి నిరూపించు



కున్నారు.. టీజర్‌లో దాదాపు ప్రతి సీక్వెన్స్‌లోనూ హ్యూమర్ ఉంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు మాట్లాడారు.. ఇది కంప్లీట్ ఎంటర్‌టైనర్ అన్నారు.ఇంత ఎంటర్‌టైనర్‌ను తాను ఎపుడూ చేయలేదన్నారు. నిర్మాత రాజేష్‌గారు కోవిడ్ సమయంలో ఈ కథతో వచ్చినపుడు ఆయన మారేడుమిల్లి, భైరవకోన తరహాలో ఉంటుందని అనుకున్నానని, కానీ ఇది సూపర్‌ఫన్ సబ్జెక్టు కథ అన్నారు. కథ విన్నపుడే చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.. రెండు గంటలపాటు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ కథను రామ్‌చెప్పగానే బాగా నచ్చిందన్నారు.ఎంటర్‌టైన్‌మెంట్ నాజోనర్ అన్నారు. ఇలాంటి సినిమాచ చేసిచాలా రోజులైం దన్నారు.. కార్యక్రమంలో రాజేష్ దండా, రెబా మోనికా జాన్,రామ్ అబ్బరాజు, గోపీసుందర్ మాట్లాడారు. మే 18న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి క్రేజీకాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఏజెంట్.. ఈనెల 28న విడుదల కానుంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్,సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అఖిల్‌కు జోడీగా సాక్షి వైద్య హీరోయిన్‌గాఈ నటించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ సాక్షి వైద్య మీడియాతో మాట్లాడింది.**

**ఏజెంట్ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?;**
కోవిడ్ సమయంలోకాలేజ్ కూడ లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది.. నాకు ఖాళీ ఉండకుండా ఏదో ఒకటి చేయటం అలవాటు.. ఆ సమయంలో సోషల్‌మీడియాలో రీల్స్ చేశాను.. అందులో కొన్ని వైరల్ అయా ్యయి.. నా ఫ్రెండ్స్, ఆడిషన్స్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు.. ముంబైలో కొన్ని ఆడిషన్స్ ఇచ్చాను.. కొన్ని అవకాశాలు వచ్చాయి కానీ నాకు పెద్దగా నచ్చలేదు.. ఆ సమయంలో ఇక్కడ

## 'ఏజెంట్' యాక్షన్ థ్రిల్



ప్రొడక్షన్ మేనేజర్ కాల్‌చేసి సినిమా గురించి చెప్పారు.. మొదట నమ్మలేదు.. తర్వాత ముంబైలో ముఖేష్ అనే కాస్ట్యూమ్స్ డైరెక్టర్, చాలా పెద్ద ప్రొడక్షన్ హౌస్ , పెద్ద డైరెక్టర్, బిగ్ కోస్టార్ చలా మంచి అవకాశం అని చెప్పారు.. తర్వాత ఇక్కడికి వచ్చి ఆడిషన్స్ ఇచ్చాను.. సురేందర్‌రెడ్డిగారికి నచ్చింది.. అలా ఏజెంట్ ప్రాజెక్టులోకి వచ్చాను.

**మీ కుటుంబ నేపథ్యం ఏంటి?**
మాది ముంబైలోని థానే, స్కూల్ కాలేజ్ అక్కడే జరిగింది.. నేను ఫిజియోథెరపిస్ట్‌ని, ఇపుడు నటిగా మారాను (నవ్వుతూ)

**ఏజెంట్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఏజెంట్ కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్.. అయితే సినిమా , జీవితం ప్రేమలేకుండా పూర్తవ్వదు.. ఇందులో ఏజెంట్‌కి ప్రేయసిగా కన్పిస్తా.. ఏజెంట్ మొత్తం సీక్వెన స్ మాతోనే మొదలువుతుంది.

**అఖిల్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
అఖిల్ గ్రేట్ పర్సన్.. చాలా హంబుల్. చక్కగా మాట్లాడతారు. తన నుంచి చాలా నేర్చుకున్నాను.. ఇది మీ మొదటి సినిమా ..ఇప్పటికే చాలా ప్రశంసలు వచ్చాయి.. ఎలా అన్పిస్తోంది?;
చాలా ఆనందంగా ఉంది.. తెలుగు ప్రేక్షకులు మనసు చాలా గొప్పది.. చాలా అభిమానిస్తున్నారు.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.. తెలుగు నేర్చుకుంటున్నాను.

**ఏజెంట్‌లో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**
ఏజెంట్‌లో నాది కీలకమైన పాత్ర . నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.. నా మొదటిసినిమాకే ఇంత పెద్ద సినిమా దొరకటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు సురేందర్‌రెడ్డిగారుచాలా సపోర్ట్‌చేశారు.

**ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**
ఏజెంట్ మసీవ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఏజెంట్ యాక్షన్, థ్రిల్‌ప్రేక్షకులకు అడ్రినలిన్ రష్ ఇస్తుంది.. అందరూతప్పకుండా థియేటర్‌లో చూడాల్సిన సినిమా ఇది..

**అఖిల్‌తో డ్యాన్స్ చేయటం ఎలా అన్పించింది?**
చాలా ఎంజాయ్ చేశాను.. నేను భరతనాట్యం నేపథ్యం నుంచి రావటం వల్ల స్టెప్పులు త్వరగా నేర్చుకోగలిగాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వరుణ్‌తేజ్‌గారితో ఓ సినిమా చేస్తున్నా.

## ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు?: యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఏప్రిల్ 27:** దేశంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. దేశాన్ని ఓ సారి మతపరంగా విభజించిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని యోగి నిలదీశారు. గురువారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా బరిలోకి దిగిన యోగి, వచ్చీరావడంతోనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) వంటి సంస్థలకు మద్దతు ఇస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. 1947లో దేశం మత ప్రాతిపదికన విభజించబడినందున ముస్లింలకు రిజర్వేషన్లు సాధ్యంకాదని పేర్కొన్నారు. కర్ణాటకలో హిందుత్వ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఒక రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రిజర్వేషన్ పరిమితిని 50శాతం నుంచి 75శాతానికి పెంచడానికి, వారి జనాభా ఆధారంగా అన్ని కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ట్వీట్ చేసిన నేపథ్యంలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆరేళ్లలో యుపిలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కర్ఫ్యూ లేదని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. కర్ణాటకలో పిఎఫ్ఐ వంటి సంస్థల వెన్నెముక విరిచిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు యోగి పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పిఎఫ్ఐని నిషేధిస్తుందని, కానీ కాంగ్రెస్ దాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తుందని, మతం ఆధారంగా రిజర్వేషన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమ న్నారు.

## వీటోను స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ 5 దేశాలు వినియోగించుకుంటున్నాయి



### ఐరాసలో భారత్ ఆగ్రహం

**న్యూయార్క్, ఏప్రిల్ 27:** ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతామండలిలో వీటో అధికారాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారని, నైతిక బాధ్యతతో కాదని భారత్ స్పష్టం చేసింది. దేశాల సార్వభౌమ సమానత్వ భావనకు విరుద్ధంగా కేవలం ఐదు శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే వీటో అధికారం ఉండటంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వీటో ఇనిషియేటివ్' తీర్మానానికి యేడాదైన సందర్భంగా 'యూజ్ ఆఫ్ వీట్లో'పై ఐరాస సాధారణసభలో భారత్ తన గళాన్ని మరోసారి వినిపించింది. ఐరాసలో భారత కౌన్సిలర్ ప్రతీక్ మాథుర్ ఈ అంశంపై ప్రసంగించారు. 'రాజకీయ అంశాలపైనే వీటో కార్యకలాపాలు జరుగుతాయి. అంతేగాని నైతిక బాధ్యతతో కాదు. గత 75 యేళ్లుగా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వత సభ్యదేశాలు వాటిని వాడుకుంటున్నాయి. ఇదేతీరుకు అనుమతించినంత కాలం శాశ్వత సభ్యదేశాలు వీటోను అలా వినియోగించుకుంటాయి. నైతిక బాధ్యతను పక్కనపెట్టి అలాగే వ్యవహరిస్తాయి' అని ప్రతీక్‌మాథుర్ విమర్శించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత భద్రతామండలిలో ఓ తీర్మానం విషయంలో రష్యా తన వీటో అధికారాన్ని వినియోగించుకుంది. ఈ క్రమంలోనే గతేడాది ఏప్రిల్‌లో వీటో ఇనిషియేటివ్‌పై ఐరాస సాధారణసభ ఓ నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భంగా దీనిపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. విస్తృతస్థాయిలో సభ్యదేశాల అభిప్రాయాలు తీసుకోకుండా కీలక నిర్ణయం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది.

15 మంది సభ్యులుండే ఐరాస భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వముంది. ఆ 5 దేశాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్, ఫ్రాన్స్‌లకు మాత్రమే వీటో అధికారముంది. మిగతా 10 దేశాలను రెండేళ్ల కాలపరిమితితో ఎంపిక చేస్తారు. వీటికి వీటో అధికారముండదు. ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచాన్ని అన్నివిధాలా ప్రభావితం చేయగల దేశంగా తమకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది.

## గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి విడుదల



**పట్నా, ఏప్రిల్ 27:** ఓ ఐఎఎస్ అధికారి హత్య కేసులో దోషిగా తేలిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి గురువారం విడుదలయ్యాడు. ఖైదీలకు సంబంధించిన జైలు నిబంధనలను మార్చడంతో ఆనంద్‌మోహన్ విడుదలకు మార్గం ఏర్పడింది. ఆనంద్‌మోహన్‌ను విడుదల చేయడం కోసమే బీహార్‌లోని నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిబంధనలు మార్చిందని మాయావతిసహా పలువురు నేతలు విమర్శించారు. ఆనంద్‌మోహన్‌తోపాటు మరో 26మంది ఖైదీల విడుదలకు బీహార్ ప్రభుత్వం ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీ చేసింది. 1994లో గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేస్తున్న జి. కృష్ణయ్య అనే యువ ఐఎఎస్ అధికారి హత్య కేసులో ఆనంద్‌మోహన్‌ను దోషిగా తేల్చిన స్థానికకోర్టు.

## బెంగాల్‌పై కుట్ర జరుగుతోంది కేంద్రంపై మమత ఆరోపణ



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా పట్టణంలో ఓ వ్యక్తి తుపాకీతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి చొరబడి విద్యార్థులను చంపుతానని హల్‌చల్ చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్మాద చర్య కాకపోవచ్చని, బెంగాల్‌పై జరుగుతున్న కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో తెలియకపోయినా..ఢిల్లీ ప్రమేయం మాత్రం ఉన్నదని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏ సామాన్యుడు కూడా పాఠశాలలోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించేందుకు ప్రయత్నం చేయడని ఆమె అన్నారు. విద్యార్థులను బందీలుగా చేయాలనే ఆలోచన అతడికి ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మమత విమర్శలు పరోక్షంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఉద్దేశించేనన్నది స్పష్టమవుతోంది. దాంతో, ఆమె వ్యాఖ్యలపై బిజెపి బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ స్పందించారు.'ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాష్ట్రాన్ని లండన్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. అమెరికాలోనూ ఇలాంటి ఘటనల గురించి నేను చాలా విన్నాను. ప్రస్తుతం మన పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటివి శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు.

## బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు కోల్‌కతా హైకోర్టు ఆదేశం



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన హింసాకాండపై జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) విచారణకు కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ యేడాది శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హౌరా, హుగ్లీ, దల్‌ఖోలాలో జరిగిన హింసాత్మక ఘటనలపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్ఐఎచే దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. దర్యాప్తునకు అవసరమైన అన్ని పత్రాలను రెండు వారాల్లోగా ఎన్ఐఎకు అందజేయాలని బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హింసాకాండకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు, సిసిటివి ఫుటేజీలుసహా అన్ని రికార్డులను ఎన్ఐఎకు అందజేయాలని పేర్కొంది. ఎన్ఐఎ దర్యాప్తును కోరుతూ బిజెపి ఎమ్మెల్యే సుభేందు అధికారి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రెండు వర్గాల మధ్య రాళ్ల రువ్వుకున్న సంఘటనలుసహా పలు దుకాణాలు, వాహనాలను దహనం చేసిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే.

## ఆస్తుల వివరాలు ప్రకటించనందుకు! బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదన్న గౌహతి హైకోర్టు



**ఇటానగర్, ఏప్రిల్ 27:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ బిజెపి ఎమ్మెల్యే ఎన్నిక విషయమై గౌహితి హైకోర్టుకు చెందిన ఇటానగర్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాల సమాచారాన్ని ఇవ్వలేదన్న కారణంతో బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. దాసంగ్లుపుల్(45) 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హాయులియాంగ్ నుంచి గెలుపొందారు. ఆ ఎన్నికలో ఆమెపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి లుపాలుమ్‌క్రి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. దాసంగ్లుపుల్ తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భర్తకు సంబంధించిన ముంబయిలోని నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని రెండు ఆస్తుల వివరాలు పేర్కొనలేదని ఆరోపిస్తూపాలుమ్‌క్రి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, విచారణ జరిపిన హైకోర్టు..ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 33 ప్రకారం అభ్యర్థి తన నామినేషన్ పత్రంలో వివరాలు ప్రకటించనందున అది తిరస్కరణకు గురవుతుందని తీర్పులో పేర్కొంది. తాను ఈ విషయమై అభ్యంతరం తెలిపినా..ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారని కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో లుపాలుమ్‌క్రి పేర్కొన్నారు. తప్పుడు నామినేషన్ పత్రం ద్వారా ఎన్నికైతే..ఆ ఎన్నిక చెల్లదని హైకోర్టు బెంచ్ తన తీర్పులో స్పష్టం చేసింది.

## అణు దాడికి పాల్పడితే.. కిమ్ కథ ముగిసినట్టే: జో బైడెన్ వార్నింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికా, దక్షిణ కొరియా నిర్వహిస్తున్న వరుస సైనిక విన్యాసాలు, వీటకి ప్రతిగా ఉత్తర కొరియా చేపడుతున్న క్షిపణి పరీక్షలతో కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలు అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయంటూ ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మండిపడ్డారు. దీనికి ప్రతిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక జారీచేశారు. అణు దాడికే దిగితే, కిమ్ వంశ పాలకు అది ముగింపేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్‌తో జరిగిన సమావేశం అనంతరం బైడెన్ ఈ మేరకు వార్నింగ్ ఇచ్చారు. ఉత్తర కొరియా దూడుకుగా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్ష నేపథ్యంలో దక్షిణ కొరియాకు అమెరికా రక్షణ సహకారం మరింత పటిష్టమవుతుందని ఇద్దరు నేతలు వెల్లడించారు. అమెరికా, దాని మిత్ర దేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే, మా నుంచి వచ్చే ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. ఆ సమయంలో ఉత్తర కొరియాలోని పాలనకు అది ముగింపే అవుతుంది అని బైడెన్ హెచ్చరించారు. ఆ దాడే జరిగితే, అమెరికా అణ్వాయుధాలతో సమా కూటమి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి వేగంగా బదులిచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయని యూ సుక్ యోల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా నిలవనుందో చాటిచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో కిమ్ రాజ్యం యుద్ధం మాట ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి, అణుదాడికి సిద్ధంగా ఉండండి అంటూ తరచూ హెచ్చరికలు పంపుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడి అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రెండు దేశాలు కీలక ఒప్పందం చేసుకోనున్నాయి. దాని కింద అమెరికా అణు జలాంతర్గాములు దక్షిణ కొరియా నౌకాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాయి.

## హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్ నమోదు



**బెంగళూరుహుబ్బళి, ఏప్రిల్ 27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కచ్చితంగా కర్ణాటకలో గొడవలు జరుగుతాయని, లేనిపోని అల్లర్లు జరిగే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా మీద బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదు కావడం హాట్ టాపిక్ అయింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ జి.పరమేశ్వర్, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ కలిసి బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేంద్ర హోం మంత్రి, బిజెపి నంబర్ టూ లీడర్ అమిత్ షా మీద ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు అమిత్ షా మీద కేసు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసి బిజెపికి ఓటు వేయాలని వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మనవి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని బెళగావిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లేనిపోని గొడవలు జరుగుతాయని. పలు ప్రాంతాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని, అందుకే ఆ పార్టీలకు ఓట్లు వేయకూడదని బహిరంగ సభలో చెప్పారు. బహిరంగ సభలో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యర్థి పార్టీలకు అధికారంలోకి వస్తే రివర్స్ గేర్ పాలన మొదలవుతుందని, జెడిఎస్ పార్టీకి ఓటు వేస్తే కుటుంబ రాజకీయాలు అమలు అవుతాయని, మీరు అలా చేయకుండా బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా కన్నడిగులకు మనవి చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారని ఆరోపిస్తూ ఆయన మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారు.

## కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ?: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 27:** వచ్చే నెలలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. కమల దళం చేస్తోన్న కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అలాగే రెండు రోజుల తర్వాత మీ మధ్యకు వస్తాను. కర్ణాటక ప్రజల ఆశీస్సులు తీసుకుంటాను. ఇక్కడ మీకో విషయం స్పష్టం చేయదల్చుకున్నా, అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజారిటీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా? నష్టమా? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది అంటూ మోడీ విమర్శలు గుప్పించారు.

## ఎఐఎడిఎంకె, బిజెపి మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు

### పొత్తు కొనసాగుతుంది: ఎడప్పాడి కె. పళనిస్వామి

**చెన్నై, ఏప్రిల్ 27:** ఎఐఎడిఎంకె, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మధ్య ఎటువంటి సమస్యలు లేవని, తమ రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి గురువారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తాను సమావేశమైన ఒక రోజు తర్వాత పళనిస్వామి ఈ మేరకు స్పష్టం చేశారు. ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు చెందిన ఆడియో క్లిప్పింగ్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సదరు ఆడియో క్లిప్పింగ్‌లకు ఎటువంటి ఆమోదం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి రాజన్ కొట్టిపారేశారని, అయితే మంత్రి ఆ ఆడియో క్లిప్పింగ్‌ల్లో చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఆ క్లిప్పింగ్‌లపై మంత్రి చాలా ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు రేకెత్తున్నాయని పళనిస్వామి అన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని, ఆ ఆడియో క్లిప్పింగ్‌లపై నిజానిజాలు వెల్లడయ్యేందుకు కేంద్రం దాన్ని దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ నెల 26న తన సమావేశం మర్యాదపూర్వకంగా జరిగిందేనని పళనిస్వామి అన్నారు.

## ఉమేశ్‌పాల్ హత్యకు గుడ్డూదే ప్లాన్!

**లక్నో, ఏప్రిల్ 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్యకు పథక రచన చేసింది గుడ్డూ ముస్లిం అలియాస్ గుడ్డూ బంబాజే అని అధికారులు అనుమానిస్తున్నారు. అతీక్, అష్రాఫ్ మీడియా ముందు ఈ విషయం చెప్పబోతుండగా, హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. వాస్తవానికి వీరిద్దరూ జైల్లో ఉన్న సమయంలో నేర సామ్రాజ్యం పూర్తి గుడ్డూ చేతిలోకి వెళ్లిపోయింది. ఆ సమయంలో అతడు రహస్యంగా పలు వ్యాపారాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. గతంలో గుడ్డూను ప్రశ్నించిన యూపీ ఎస్టీఎఫ్ బృందంలో పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి రాజేశ్ పాండే మాట్లాడుతూ కీలక వివరాలు వెల్లడించారు. ఉమేశ్ హత్య తర్వాత తప్పించుకొనేందుకు గుడ్డూ సొంత సిండికేట్‌ను వాడుకొనే అవకాశం ఉందన్నారు. అతీక్ ముఠాను ఉపయోగించుకొనే అవకాశం లేదన్నారు. గుడ్డూకు సొంతంగా భారీ సిండికేట్ ఉందని తెలిపారు. అతడికి యూపీలో చాలా మంది మాఫియా నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే గుడ్డూ పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు పేర్లు మార్చుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. బబ్లూ, సురేందర్ కుమార్, సందీప్ కుమార్ వంటి పేర్లు పెట్టుకొంటున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం తప్పుడు ఐడీ ప్రూఫ్‌లను కూడా వాడుతున్నాడు. ఏప్రిల్ 2 నుంచి 13వ తేదీ వరకు అతడు ఒడిశాలోకి బార్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ అరెస్టు నుంచి తప్పించుకొన్నాడు.

అతడు వాడిన దుస్తులు, ఇతరాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. గుడ్డూ ఎవరూ గుర్తించకుండా గడ్డం కూడా పెంచినట్లు అతడి అనుచరుడు రజా ఖాన్ పోలీసులకు ఇంటరాగేషన్‌లో తెలిపాడు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 9,349, మృతులు 20

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,24,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9349 కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,24,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,35,977మంది కోలుకోగా 57,410మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,424 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,63,626కి చేరగా,80,09,885మంది వరకు కోలుకున్నారు.1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,90,779కి చేరింది.అందులో 68,05,223మంది కోలుకున్నారు. 71,783మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,583కి చేరింది.అందులో 40,43,505 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,275కి చేరింది.అందులో 35,65,747మంది కోలుకున్నారు. 38,065 మంది మరణించారు.

## సూడాన్ నుంచి భారతీయులందరినీ తరలిస్తాం: విదేశాంగశాఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి శరవేగంగా జరుగుతోంది. ఘర్షణలతో కల్లోలంగా మారిన సూడాన్‌లో చిక్కుకొన్న భారతీయులందరినీ స్వదేశానికి తరలిస్తామని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా హామీ ఇచ్చారు. సూడాన్ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి అక్కడి పరిస్థితులను నిరంతరం కంట్రోల్ రూమ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకుపైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. తరలింపులో భాగంగా మూడో నౌక 'తరకష్' సూడాన్ పోర్టుకు చేరుకుంది. మరోవైపు సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న 360 మంది భారతీయులు జెద్దా నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తరలింపు ప్రక్రియలో సహకరించిన సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు. ఇతర దేశాల పౌరులను తరలించాలని అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని భారత్ స్వీకరిస్తోంది అని వినయ్ మోహన్ తెలిపారు. సూడాన్‌లో పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌ను సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన, ఆర్మీతో ఘర్షణలకు దారితీసిన విషయం విదితమే.

## దంతెవాడ ఘటనలో మిన్నంటిన రోదనలు శవపేటిక మోసిన సిఎం



**దంతెవాడ, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మాటువేసి, మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సిఎం ఓ శవపేటికను మోశారు. విగతజీవులుగా మారిన జవాన్లను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబసభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒక్కపక్క, భారత మాతాకీ జై నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా, ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిసుటలను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పుర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఇడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు ధాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డిఆర్జీ జవాన్లు అక్కడిక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందిన విషయం విదితమే.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కెంటకీలోని జాన్‌బర్గ్ హైవేపై కారులో వెళ్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు ఈ ప్రమాదంలో మరణించగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. వీరు ముగ్గురూ హైదరాబాద్‌కు చెందినవారే. ఈ ప్రమాదంలో మహ్మద్ ఫైసల్, ఇషాముద్దీన్ అనే విద్యార్థులు మరణించగా..సయ్యద్‌ఫైసల్ అనే విద్యార్థి గాయపడ్డాడు. గాయపడిన విద్యార్థిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. అతడిని డిశ్చార్జ్ చేసినట్లు అక్కడ ఉన్న హైదరాబాదీ మిన్హాజ్ అఖ్తర్ తెలిపారు. విద్యార్థులు వెళ్తున్న కారు..ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లినవారే. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల అంత్యక్రియల్ని అక్కడే ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

### సిఐఎస్ఎఫ్ మోహరింపు ప్రతిపాదనకు నిరసనగా

## మే 1 నుంచి షిర్డీ ఆలయం నిరవధిక మూసివేత



**అహ్మద్‌నగర్, ఏప్రిల్ 27:** షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని మే 1 నుంచి నిరవధికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలతో ఆలయానికి భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పరిశ్రమలు, మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాల భద్రతకు ఉపయోగించే సిఐఎస్ఎఫ్‌ను ఆలయం దగ్గర మోహరించడం సరైంది కాదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నిరవధిక సమ్మెకు స్థానిక వ్యాపారులంతా మద్దతు తెలిపారని వారు వెల్లడించారు. అయితే, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని వారు తెలిపారు. కేంద్ర నిఘా వర్గాలకు ఆలయ భద్రత విషయంలో ప్రమాద సంకేతాలున్నందునే సిఐఎస్ఎఫ్‌ను మోహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షిర్డీ ఆలయానికి మహారాష్ట్ర పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. మరోవైపు మెటల్ డిటెక్టర్లు, సిసిటివిలులాంటివాటితో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.




# అర్జున్ తక్కువేం కాదు..

**న్యూఢిల్లీ:** ఈ ఐపిఎల్‌లో అందరూ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న ప్లేయర్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. చాలా కాలంగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో ఉన్న అతను ఇటీవలే ఐపిఎల్ అరంగేట్రం చేశాడు. తొలిరెండు మ్యాచుల్లో ఫర్వాలేదనిపించిన అతను మూడో మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చాడు. అయినా అతన్ని తర్వాతి మ్యాచ్ లో ఆడించడంపై కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ విమర్శలపై మాజీ దిగ్గజం, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్జున్ టెండూల్కర్ వంటి కుర్రాళ్లు ఒక్క చెత్త ప్రదర్శన చేశారని పక్కన పెట్టేయడం కరెక్ట్ కాదు. అతను చక్కగా బౌలింగ్ చేశాడు. ప్రస్తుతానికైతే అర్జున్ డెత్ బౌలర్ కాదు. ఈ విషయం రోహిత్‌కు కూడా తెలుసునని అనుకుంటున్నా. చివరి నాలుగైదు ఓవర్లలో అర్జున్ బౌలింగ్ చేయకపోవడమే మంచిది అని సూచించాడు. కానీ రోహిత్ ఈ విషయంలో బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడని, అర్జున్ చేత డెత్ ఓవర్ వేయించాడని డౌల్ చెప్పాడు. ఈ ప్రయోగం బెడిసి కొట్టిందన్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ బౌలింగ్‌ను కూడా మెచ్చుకున్న అతను అర్జున్ బౌలింగ్ చూస్తే ఒక విధంగా ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ బౌలింగ్‌లా ఉందన్నాడు. వీళ్లిద్దరూ కూడా పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేసే బౌలర్లే కావడం గమనార్హం. అదే సమయంలో డెత్ ఓవర్లు వేసే అనుభవం కూడా అర్జున్‌కు లేదన్నాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లా పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ వేసే రకం అర్జున్ అని అనుకుంటున్నా. కొంచెం స్వింగ్ లభిస్తున్నా వీళ్లు రెండు, మూడు ఓవర్లు వెంట వెంటనే వేసేస్తారు. ఆ తర్వాత దాని గురించి మనం మర్చిపోతాం. అర్జున్ కూడా అంతే. ప్రస్తుతానికైతే డెత్ ఓవర్లు వేసే అనుభవం అతనికి ఏ మాత్రం లేదు అని డౌల్ అభిప్రాయపడ్డాడు.



# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికవడంపై రహానే హర్షం

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఐపిఎల్‌లో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఆటగాడు ఎవరు? అంటే చటుక్కున గుర్తొచ్చే పేరు అంజిక్య రహానే. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్‌గా పేరొందిన అతను ఈ ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున చెలరేగుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో బ్యాటింగ్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అసలు రహానే ఇలా ఆడగలడా? అనుకున్న వారందరికీ దిమ్మతిరిగే షాకిచ్చాడు. కేవలం ఐపిఎల్‌లోనే కాదు. దేశవాళీల్లో కూడా రహానే మంచి ఫామ్ కనబరిచాడు. డొమెస్టిక్ సర్క్యూట్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాయంతో 634 పరుగులు చేశాడు. అతని సగటు కూడా 57.63గా ఉండటం గమనార్హం. దీనికతోడు ప్రస్తుతం ఐపిఎల్‌లో అతని ఫామ్ చూసిన సెలెక్టర్లు మరో ఆలోచన లేకుండా శ్రేయాస్ అయ్యర్ స్థానంలో రహానేను సెలెక్ట్ చేశారు. ధోనీ కెప్టెన్సీలో రహానే అద్భుతంగా ఆడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 52.25 సగటుతో 209 పరుగులు చేశాడు. వీటిలో 2 కీలకమైన హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా రహానే స్ట్రైక్‌రేట్ 199.04గా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో రహానేకు చోటు దక్కింది. దీనిపై స్పందించిన రహానే సంతోషం వ్యక్తం చేశాడు. కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేకపోవడంతో టీమిండియాలో కూడా అతను చోటు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తన పరిస్థితి గురించి పోస్ట్ పెట్టిన రహానే చాలా ఏళ్లపాటు స్పాట్‌లైట్‌లో ఉన్న అటగాడిగా నాపై ఉండే అంచనాలో ఎంత భారంగా ఉంటాయో తెలుసు. అయితే ఈ ఒత్తిడిని పట్టించుకోకుండా ఏం చెయ్యగలనో, వేటిని కంట్రోల్ చేయగలనో వాటిపై ఫోకస్ పెట్టడం నేర్చుకున్నా. తమ ఫీల్డ్‌లో రాణించాలని అనుకుంటున్న వాళ్లందరికీ నేను ఇచ్చే సలహా కూడా అదే అని చెప్పుకొచ్చాడు. కాబట్టి అందరూ తమతమ నైపుణ్యాలను బలంగా నమ్మాలని, అప్పుడే ఫలితాలుకూడా ఆశించినట్లే వస్తాయని చెప్పాడు. అయితే ఇలా అనుకున్న ఫలితం వచ్చే వరకు కష్టపడటం ఆపకూడదన్నాడు. ఆ ఫలితం వచ్చే వరకు అటువైపు మన ప్రయాణాన్ని ఆపకూడదు. మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని రహానే పేర్కొన్నాడు. ఈ పోస్టు చూసిన వాళ్లంతా రహానేకు కంగ్రాట్స్ చెప్తున్నారు.

# ఓ చిన్నారి ప్రదర్శించిన ప్లకార్డ్

## సోషల్ మీడియాలో వైరల్!




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా అంటేనే క్రేజీ. ఎప్పుడు ఏదీ వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ఓ చిన్నారి మాత్రం ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో సరదాగా కామెంట్ల వర్షం కురిసింది. ఇంతకీ ఏంటా సంఘటన అంటారా? బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సిబి, కెకెఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ పోరులో విరాట్ నాయకత్వంలోని బెంగళూరు 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ సంగతి పక్కన పెడితే ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు మాత్రం సోషల్ మీడియాలో నవ్వులు పూయించింది. ఆర్‌సిబి ఐపిఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది. తొలి సీజన్2008లో ప్రారంభం కాగా ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్లలో ఒక్కసారి కూడానూ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. దీంతో నెటిజన్లు సరదా కామెంట్ల వర్షం కురిపించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్‌తో పాటు పంజాబ్ కింగ్స్ అభిమాని కలిసి చాయ్ బండి పెట్టుకోవాలి అన్నట్లుగా ఓ యూజర్ సరదా వీడియోను పోస్టు చేశాడు. డియర్ ఆర్‌సిబి, కనీసం ఈ చిన్నారి కోసమైనా ఐపిఎల్ టైటిల్‌ను గెలవండి అని మరొక యూజర్ కామెంట్ చేశాడు. బడికి దుమ్మా కొట్టడానికి ఇది భలే మంచి కారణం, నీ మంచి జీవితాన్ని నాశనం చేసుకోకు. ఇప్పటికి ఆ చిన్నారికి ఐపిఎల్ అంటే ఏంటో తెలియనుకుంటా, స్కూల్‌కు వెళ్లకుండా ఉండేందుకు సూపర్ అయిడియా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సిక్సర్ల దూబె శివమెత్తుతాడా?



**ముంబయి:** ఆరడుగుల ఆజానుబాహుడు. సినిమాల్లోకి వెళ్లాల్సిన కుర్రాడు క్రికెట్ వైపు వచ్చాడా అన్నట్లుగా ఉంటాడు. మొన్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఔరా అనిపించాడు. ఇప్పటికే అర్థమైందిగా అతడే చెన్నైసూపర్‌కింగ్స్ టాలెంటెడ్ బ్యాటర్ శివమ్ దూబె. ఇవాళ రాజస్థాన్‌తో చెన్నై మరో మ్యాచ్ ఆడనుంది. నేటి మ్యాచ్‌లోనూ శివమ్ దూబె శివమెత్తి ఆడతాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడు శివమ్. తల్లిదండ్రులు రాజేశ్ దూబె, మాధురి దూబె. శివమ్ దూబె 1993లో జన్మించాడు. డెయిరీ వ్యాపారం చేసే రాజేశ్ దూబె నష్టాలు రావడంతో జీన్స్ వాషింగ్ బిజినెస్ ప్రారంభించారు. కొంతకాలానికి కుమారుడి క్రికెట్ కెరీర్ కోసం ఆ వ్యాపారాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేశాడు. నాలుగేళ్ల వయసులోనే దూబెను చంద్రకాంత్ పండిత్ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. క్రికెటర్‌గా మారాలని 13 యేళ్ల వయసులోనే భావించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు, ఫిటెనెస్ కారణంగా దూబె వెనకడుగు వేశాడు. చిన్నప్పుడు బాగా లావుగా ఉండేవాడని అతడి కోచ్ చెప్పాడు.

ఫిట్‌నెస్ సమస్య నుంచి బయటపడి మరీ తన 19వ ఏట ముంబయి అండర్ 23 జట్టుకు ఎంపికయ్యాడు. ఆ సమయంలో బంధువులు రమేష్, రాజీవ్ మద్దతుగా నిలిచారు. ఐపిఎల్ తనకి అవకాశాలను చేరువ చేసింది. 2018లో ఆర్‌సిబి రూ.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. దీంతో అప్పటి వరకు ఉన్న ఆర్థిక కష్టాలు తీరిపోయాయి. తర్వాత సీజన్లలో పెద్దగా ప్రభావం చూపకపోయినా ఐపిఎల్ మెగా వేలంలో సిఎస్‌కె రూ.4 కోట్లకు దూబెను సొంతం చేసుకుంది. అంజుమ్‌ఖాన్‌తో శివమ్ దూబెకి వివాహమైంది. గతేడాది అంజుమ్ పండంటి బాబుకు జన్మనిచ్చారు. టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి శివమ్ అడుగు పెట్టాడు. అతడు లిస్ట్ ఎ క్రికెట్‌లో 47 సిక్స్‌లు, 46 ఫోర్‌లు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 39 సిక్స్‌లు, 99 ఫోర్లు కొట్టాడు. దీంతో డొమెస్టిక్ క్రికెట్‌లో సిక్సర్ల దూబెగా పేరొందిన శివమ్ యువీ స్థానాన్ని రీప్లేస్ చేస్తాడని అంతా భావించారు. ఆల్‌రౌండర్ కావడంతో ఆ నమ్మకాలు బాగా పెరిగాయి. అయితే 2019లో అరంగేట్రం చేసిన దూబె కేవలం ఒక్క వన్డే ఆడి 9 పరుగులు చేశాడు. 13 అంతర్జాతీయ టి20లు ఆడి 105 పరుగులను మాత్రమే చేశాడు.

మళ్లీ మూడేళ్ల నుంచి అంతర్జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో శివమ్ ఇప్పటి వరకు 4 ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు. ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ప్రాతినిథ్యం వహించగా ఇప్పుడు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడుగుతున్నాడు.ఐపిఎల్‌లో అతడు మంచి గణాంకాలనే నమోదు చేశాడు. భారీ సిక్సర్లు బాదే దూబె సిఎస్‌కె తరఫున తన అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదుచేశాడు. గతేడాది ఆర్‌సిబితో జరిగినమ్యాచ్‌లో ఏకంగా 8సిక్స్‌లు, 5ఫోర్లతో 46 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. తొలుత 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన దూబె తర్వాత 45 పరుగులను కేవలం 16బంతుల్లోనే రాబట్టాడంటే ఆ దూకుడుని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 42 మ్యాచుల్లో 872 పరుగులుసాధించాడు. ఇందులో అయిదు అర్థశతకాలు ఉన్నాయి. దూబె తన ఐపిఎల్ కెరీర్‌లో 53 సిక్స్‌లు, 54 ఫోర్లు బాదడం విశేషం.

# ఐర్లాండ్‌పై శ్రీలంక పరుగుల సునామీ



**కొలంబో:** ఐర్లాండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక బ్యాటింగ్ సునామీ సృష్టించింది. గాలేలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులకు ఆలౌట్ అయింది. అందుకు బదులుగా శ్రీలంక విశ్వరూపం ప్రదర్శించింది. తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 704 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. లంకేయులు కేవలం 151 ఓవర్లలోనే ఈ స్కోరు కొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఇద్దరు డబుల్ సెంచరీ బాదగా, మరో ఇద్దరు సెంచరీలు నమోదు చేశారు. ఓపెనర్ నిషాన్ మధుష్క 205, వన్ డౌన్ బ్యాట్స్ మన్ కుశాల్ మెండిస్ 245 పరుగులు చేశారు. మరో ఓపెనర్, కెప్టెన్ దిముత్ కరుణరత్నే 115 పరుగులు చేయగా, సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 100 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. పెద్దగా టెస్టు మ్యాచ్ అనుభవంలేని ఐర్లాండ్ ఆటగాళ్లు ఓ వైపు లంక ఆటగాళ్ల విజృంభణ, మరోవైపు విపరీతమైన వేడిమి వాతావరణంలో ఉక్కిరిబిక్కిరయ్యారు. పసలేని ఐర్లాండ్ బౌలింగ్‌ను లంక బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ ఒక్కడే 18 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. నిషాన్ మధుష్క 22 ఫోర్లు, 1 సిక్స్, కరుణరత్నే 15 ఫోర్లు, ఏంజెలో మాథ్యూస్ 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో హడలెత్తించారు. కాగా, ఓ టెస్టులో టాప్ 4 బ్యాట్స్‌మెన్ సెంచరీలు బాదడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. 2007లో ఈ రికార్డును టీమిండియా నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో ఆడుతూ దినేశ్ కార్తీక్, వసీమ్ జాఫర్, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్ సెంచరీలు సాధించారు. ఆ తర్వాత 2019లో ఇదే ఘనతను పాకిస్థాన్ సాధించింది. శ్రీలంకపై ఆడుతూ పాక్ బ్యాటర్లు షాన్ మసూద్, అబిద్ అలీ, అజహర్ అలీ, బాబర్ అజాబ్ సెంచరీలు నమోదు చేశారు. ఇప్పుడు ఈ జాబితాలో శ్రీలంక కూడా చేరింది. ఇక, 212 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ 38 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఇంకా 174 పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో 8 వికెట్లున్నాయి. రేపు ఆటకు చివరి రోజు కాగా, లంక స్పిన్నర్లను తట్టుకుని ఐర్లాండ్ బ్యాటర్లు నిలిచేది సందేహమే. కాగా, ఈ రెండు టెస్టుల సిరీస్‌లో తొలి టెస్టును శ్రీలంక నెగ్గింది.

# మూడు కంపెనీలకు వినోద్ అదానీ రాజీనామా!



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎవ్వరూ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వేగంగా వ్యాపార విస్తరణ డీల్స్ చేసుకుంటూ పోయిన అదానీ దూకుడు తగ్గించారు. కొన్ని పవర్ డీల్స్ బిడ్డింగ్ నుంచి తప్పుకున్నారు. అలాగే తనను నమ్మిన ఇన్వెస్టర్లలో భయాలను తొలగించేందుకు అనేక కోట్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించడం ప్రారంభించారు. అదానీ గ్రూప్ కంపెనీలకు ఉన్న రెండు బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పును ఇప్పటికే చెల్లించారు. అలాగే విదేశీ పెట్టుబడులను భారీగా సమకూర్చుకున్నారు. ఇన్వెస్టర్లకు ఎలాంటి ధోకా లేదని హామీనిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన సోదరుడు వినోద్ అదానీ కీలక పాత్ర ఉందని, దాని వల్లే అవినీతి జరిగిందంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ షోర్ సూట్ కేస్ కంపెనీలను వినియోగించి డబ్బు రీరూట్ చేశారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన ఆస్ట్రేలియా బొగ్గు గనుల కంపెనీ లైన కార్మైఖేల్ రైల్ అండ్ పోర్ట్ సింగపూర్, కార్మైఖేల్ రైల్ సింగపూర్, అబాట్ పాయింట్ టెర్మినల్‌కు రాజీనామా చేశారు. అయితే సింగపూర్‌కు చెందిన అబాట్ పాయింట్ పోర్ట్ హోల్డింగ్స్ బోర్డులో కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలోనే వినోద్ అదానీని పక్కకు తప్పించారని చాలామంది భావిస్తున్నారు. అదానీ గ్రూప్‌ను పర్యవేక్షించడంలో రెగ్యులేటర్ల వైఫల్యంపై విచారణకు కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిన కొద్ది రోజుల ముందు రాజీనామాలు జరగడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. అయితే వినోద్ అదానీ అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయంపై అదానీ గ్రూప్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# పన్ను చెల్లింపుదారులకు సుప్రీంలో ఊరట..




**ముంబై, ఏప్రిల్ 27:** ఆదాయపు పన్ను అధికారులు సాధారణంగా పన్ను ఎగవేతలను అడ్డుకునేందుకు వారికి ఉన్న కొన్ని సమాచారాలతో రైడ్ చేస్తుంటారు. దీనిలో ట్యాక్స్ పేయర్‌కు చెందిన ప్రాంతాలను రైడ్ చేసినప్పుడు ఏవైనా ట్యాక్స్ చెల్లించని ఆదాయాలను గుర్తిస్తే జరిమానా విధిస్తుంటారు అధికారులు. అయితే కొన్ని సార్లు అధికారుల అత్యుత్సాహం, దూకుడు చర్యల వల్ల కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 153ఎ కింద సోదాలు నిర్వహించినప్పుడు నిర్దిష్టమైన సాక్ష్యాలు లభ్యం కానప్పుడు వ్యక్తులు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని పెంచడం కుదరదని సుప్రీం కోర్టు తాజాగా వెల్లడించింది. ఒకవేళ పన్ను అధికారులు తర్వాత సాక్ష్యాలను గుర్తించినట్లయితే కేసును తిరిగి తెరవవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఒక విధంగా ఇది పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరటని చెప్పుకోవచ్చు. అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు వంటివి దీని వల్ల తగ్గుతాయని చాలా మంది భావిస్తున్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్-153ఎ ప్రకారం, అసెస్‌మెంట్ పూర్తయిన కేసులను ఆదాయ పన్ను విభాగం తిరిగి తెరవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రైడ్ చేసినప్పుడు ఏవైనా కచ్చితమైన, బలమైన సాక్ష్యాలు లభించినప్పుడు మాత్రమే రీ-అసెస్‌మెంట్ కోసం పన్ను చెల్లింపుదారునికి ఆదేశాలు ఇవ్వవచ్చని కోర్టు వెల్లడించింది. ఇదే సమయంలో అత్యున్నత ధర్మాసనం గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అయితే ఆదాయపు పన్ను చట్టంలోని 147, 148 సెక్షన్ల ప్రకారం పన్ను ఎగవేసినట్లు గుర్తిస్తే కేసులను తిరిగి తెరవవచ్చు.

# రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై హిందుజా గ్రూప్ బిడ్!

**ముంబై, ఏప్రిల్ 27:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై రెండో రౌండ్ వేలంలో హిందుజా గ్రూప్ సంస్థ అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు జరిగిన వేలంలో హిందుజా గ్రూప్ రూ.9,650 కోట్లను ఆఫర్ చేసింది. ఇప్పటికీ రూ.13వేల కోట్ల లిక్విడేషన్ విలువ కంటే ఇది చాలా తక్కువ. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తొలి రౌండ్ వేలంలో రూ.8,640 కోట్లతో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిన విషయం విదితమే. అయితే రెండో రౌండ్ వేలంలో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఓక్‌ట్రీ సంస్థలు పాల్గొనలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై హిందుజా గ్రూప్ ఇంకా స్పందించాల్సి ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్(సిఒసి) మొదటి రౌండ్‌కు కనీస బిడ్ మొత్తాన్ని రూ.9,500 కోట్లు, రెండో రౌండ్‌కు రూ.10వేల కోట్లు, తదుపరి రౌండ్‌లకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించింది. అన్ని బిడ్‌లకు కనీసం రూ.8వేల కోట్ల ముందస్తు నగదు చెల్లింపు ఉండాలని కూడా సిఒసి షరతు విధించింది. రిలయన్స్ కేపిటల్ ఆస్తుల విక్రయం ద్వారా గరిష్ట మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆర్థిక సంస్థలు పొడిగించిన గడువు మేరకు సుప్రీంకోర్టు అనుమతి తర్వాత రెండో రౌండ్ వేలం జరిగింది.

# హెచ్‌యుఎల్ నికర లాభం రూ.2,601 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను గురువారం విడుదల చేసింది. మార్చితో ముగిసినత్రైమాసికంలో రూ.2,601 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.2,307 కోట్లుగా ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 12.74 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం 10.83శాతంవృద్ధి చెందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,468 కోట్ల ఆదాయం ప్రకటించగా, ఈ యేడాదిలో అమ్మకాల ద్వారా కంపెనీకి రూ.14,926 కోట్లు వచ్చిందని కంపెనీ తెలిపింది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇక మొత్తం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 15.49 శాతం వృద్ధితో రూ.59,443 కోట్లకు చేరిందని హెచ్‌యుఎల్ తెలిపింది.




# ఎయిరిండియాలో వెయ్యికి పైగా పైలట్ల నియామకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా భారీగా పైలట్లను నియమించుకోనుంది. కెప్టెన్లు, ట్రైనర్లు కలుపుకొని మొత్తం వెయ్యి మందికిపైగా పైలట్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఎయిరిండియా తన విమానాల సంఖ్యను, నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలన్న నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ గతేడాది కొనుగోలు చేసిన విషయం విదితమే. సంస్థను లాభాల్లోకి తీసుకురావడంతో పాటు నెట్‌వర్క్‌ను విస్తరించాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టింది. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరికొన్నేళ్లలో ఈ విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పైలట్ల నియామకానికి ఎయిరిండియా సిద్ధమైంది. భవిష్యత్తులో 500 విమానాలు అందుబాటులోకి రానున్నాయని, ఎ320, బి 777, బి787, బి737 విమానాల కోసం కెప్టెన్లు, ఫస్ట్ ఆఫీసర్లు నియమించుకోనున్నామని ఎయిరిండియా తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు పైలట్లకు సంబంధించి వేతన విధానాన్ని, సర్వీసు కండీషన్లను మారుస్తూ ఇటీవల ఎయిరిండియా తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తోంది. పైలట్లతో పాటు కేబిన్ సిబ్బందికి సంబంధించి వేతన విధానంలో ఏప్రిల్ 17న ఎయిరిండియా మార్పులు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసిపిఎ), ఇండియన్ పైలట్స్ గిల్డ్ (ఐపిజి) సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు, ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ఉదయం మార్కెట్లు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, బజాజ్ జంట షేర్లు, ఐటిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 348.80 పాయింట్లు పెరిగి 60,649.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 101.45 పాయింట్ల మేర పెరిగి 17,915 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రేమండ్‌కు చెందిన కన్జ్యూమర్ కేర్ వ్యాపారాన్ని గోద్రెజ్ కన్జ్యూమర్ కొనుగోలు చేసింది. రూ.2,825 కోట్లకు ఈ డీల్ కుదిరింది. పార్క్ అవెన్యూ, కామసూత్ర పేరిట డియోడ్రెంట్లను, సెక్సువల్ వెల్‌నెస్ ఉత్పత్తులను దేశీయంగా విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## అభివృద్ధికి మాకు సమయం కావాలి: టాటాసన్స్ చైర్మన్

**ముంబై, ఏప్రిల్ 27:** భారతదేశ విమానయాన చరిత్రలో ఎయిరిండియా పాత్ర చాలా కీలకమైనది. మొదటగా దీనిని టాటాలు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత భారత ప్రభుత్వం చేతికి వచ్చింది. వరుస నష్టాలతో దానిని నడపలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో రతన్ టాటా తన మహారాజను తిరిగి కొనుగోలు చేశారు. టాటాల చేతికి ఎయిరిండియా పగ్గాలు వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కస్టమర్లు మెచ్చే ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు టాటా గ్రూప్ కార్యాచరణ చేపట్టింది. దీనికి తోడు వందల సంఖ్యలో కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్



చంద్రశేఖరన్ ఎయిరిండియాపై మాట్లాడుతూ, ప్రపంచాన్ని తలపించే ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి మాకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కంపెనీలో మానవ వనరుల పరివర్తన, సాంకేతిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌లైన్‌లో పని చేయాలనుకుంటున్న వారు లేదా తమ విమాన ప్రయాణ అనుభవాన్ని పంచుకోవాలనుకునే వ్యక్తుల నుంచి ఇ-మెయిల్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు వస్తున్నాయని ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో వెల్లడించారు. ఒక బిలియన్ ప్రజలు ఎయిరిండియా విజయవంతం కావాలని కోరుకుంటున్నారని కూడా చంద్రశేఖరన్ వెల్లడించారు. ప్రపంచంలోని ఏ గమ్యస్థానానికి అయినా విమానాలను నడపగల సామర్థ్యం ఎయిరిండియాకు ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం సంస్థ మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, లాంజ్‌ల కొరతను చూస్తోందని, దీని పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ కొంత సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. త్వరలోనే ప్రజలు కోరుకుంటున్న కొత్త ఎయిరిండియా ఆవిష్కృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.